FOR ADS......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :170 | ఎడిటర్ : పెనగొండ సతీష్ | పేజీలు : 08, | వెల. 5రూ/ | సోమవారం- 09 - ఫిబ్రవరి - 2026

## ఏపీలో ఊపందుకున్న సాగునీటి ప్రాజెక్టులు - 18 నెలల్లోనే రూ.23,793 కోట్ల ఖర్చు



రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు మళ్లీ మంచిరోజులు

ఎన్డీయే ప్రభుత్వంలో తొలి 18 నెలల్లో సాగునీటి రంగంపై రూ.23,793 కోట్లు ఖర్చు

రూ.18 వేల కోట్ల పాత బిల్లులు క్రమేణా చెల్లింపులు

అమరావత : రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు మళ్లీ మంచిరోజులు వచ్చాయి. ఎన్డీయే ప్రభుత్వంలో తొలి 18 నెలల్లోనే సాగునీటి రంగంపై ఏకంగా రూ.23,793 కోట్లు ఖర్చు చేశారు. ఏపీలో వివిధ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. అయితే ప్రాధాన్య క్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు ఇచ్చే ప్రాజెక్టులను మొదట పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో నిధుల కేటాయింపు, ఖర్చు, పర్యవేక్షణ, అవసరమైన సమస్యలను మిగతా..2లో

## బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత.. కనుమరుగవుతున్న మహిళా నేతలు!



దశాబ్దాల పాటు ఇద్దరు మహిళలు పాలించిన బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత

రానున్న ఎన్నికల్లో మహిళా అభ్యర్థుల సంఖ్య దారుణంగా పడిపోతున్న వైనం

మతవాద శక్తుల నుంచి బెదిరింపులే ఇందుకు కారణమన్న వాదనలు

షేక్ హసీనా ప్రవాసంలో ఉండగా, ఖలీదా జియా ఇటీవలే మరణం

ఢిల్లీ : ఒకప్పుడు దక్షిణాసియాలో మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన బంగ్లాదేశ్ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. దశాబ్దాల పాటు ఇద్దరు మహిళా దిగ్గజాల చుట్టూ తిరిగిన దేశ రాజకీయాల్లో ఇప్పుడు తీవ్రమైన శూన్యత నెలకొంది. 2024లో జరిగిన హింసాత్మక ఆందోళనల తర్వాత జరగనున్న తొలి ఎన్నికల్లో మహిళా ప్రాతినిధ్యం అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పటి మహిళా ప్రధానులు షేక్ హసీనా (ప్రస్తుతం ప్రవాసంలో ఉన్నారు), ఖలీదా జియా (ఇటీవల మరణించారు) లేని లోటు రాజకీయపరంగా తీర్చలేనిది. మిగతా..2లో

## కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచింది



2

- కాళేశ్వరం ప్రాజెక్టుల పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచిందని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు.

గజ్వేల్ రూరల్ : కాళేశ్వరం ప్రాజెక్టుల పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచిందని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల ఇన్చార్జి కూన శ్రీశైలం గౌడ్, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంక్షా రెడ్డితో కలిసి ఆదివారం గజ్వేల్ పునరావాస కాలనీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా మంత్రి ప్రచారం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్లు తెలిపారు. అయితే ప్రాజెక్టుల నిర్మాణంతో సర్వం కోల్పోయిన ముంపు బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటామని, ఈ అంశం ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో ఉన్నట్లు చెప్పారు.

# భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలి

- భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
- సభా ప్రాంగణం వద్ద భూపాలపల్లి బరిలో దిగిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.



భూపాలపల్లి, ఫిబ్రవరి 08: జీవిత కాలం పని చేసినా ఒక్కొక్కసారి పార్టీ టికెట్ రాదని.. అలా వస్తే అదే పెద్ద గుర్తింపు అని భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ బీ ఫారం వస్తే గెలుస్తామన్న వాతావరణం భూపాలపల్లిలో ఉందని వారికి తెలిపారు. ఆదివారం నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం చెల్పూర్‌లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద భూపాలపల్లి బరిలో దిగిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో సీఎం మాట్లాడుతూ.. టికెట్ రాని వాళ్లకు ఆవేదన ఉంటుందన్నారు. వారితో సమన్వయం చేసుకొని పోవాలంటూ అభ్యర్థులకు సూచించారు. టికెట్ కోసం పోటీపడిన వాళ్లను నిర్లక్ష్యం చేయెద్దంటూ హితవు పలికారు. టికెట్ రాని వాళ్లను పార్టీ వదిలేయదని.. వాళ్లకు కాంగ్రెస్ న్యాయం చేస్తుందని వివరించారు. మిగతా..2లో

## చరిత్రలో రేవంత్ అంత చెత్త సీఎం ఎవరూ లేరన్న కేటీఆర్

- సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు
- బూతులు మాట్లాడటం తప్ప అభివృద్ధిపై దృష్టి లేదని ఆరోపణ
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపు



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి అంత చెత్త, నీచమైన ముఖ్యమంత్రి చరిత్రలోనే ఎవరూ లేరని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాండూరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, రేవంత్ రెడ్డి పాలనపై ఘాటుగా విమర్శలు గుప్పించారు. "ఏ ముఖ్యమంత్రి అయినా పర్యటనకు వెళ్తే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడతారు. కానీ, బూతులు మాట్లాడే ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు" అని కేటీఆర్ అన్నారు. గత రెండేళ్లుగా కేసీఆర్‌ను తిట్టడం తప్ప రేవంత్ చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. ప్రతిరోజూ వందల కోట్లు ఎలా సంపాదించాలన్న ఆలోచనే రేవంత్ రెడ్డికి ఉందని ఆరోపించారు. తాండూరు నర్సింగ్ కాలేజీని ఎత్తుకుపోయిన దొంగ రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, లేదంటే రాబోయే మూడేళ్ల వరకు ఆ పార్టీ నేతలు ప్రజలకు అందుబాటులో ఉండరని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## కులం అనేది పుట్టుకతో వచ్చే విషయం, ఎంపిక చేసుకునేది కాదు



2

- కులాలను కలపడమే జనసేన సిద్ధాంతమని నాగబాబు స్పష్టీకరణ
- అనకాపల్లి, వైజాగ్ సౌత్ సీట్ల కేటాయింపే ఇందుకు నిదర్శనమన్న ఎమ్మెల్సీ
- కాపులకు వైసీపీ చేసిన అన్యాయంపై ఆ పార్టీ నేతలు ఎందుకు మాట్లాడరని ప్రశ్న
- పాత చింతకాయ పచ్చడి రాజకీయాలు చేస్తే 11 సీట్లు కూడా రావని హెచ్చరిక

ఢిల్లీ : జనసేన పార్టీ ఎమ్మెల్సీ నాగబాబు, వైసీపీ నేతలపై, ముఖ్యంగా ఆ పార్టీలోని కాపు నాయకులపై

## సంఘ్ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు పదవీ విరమణ చేస్తా

- పదవీ విరమణపై ఆర్ ఎస్ ఎస్ చీఫ్ కీలక వ్యాఖ్యలు
- తన పనిని కొనసాగించమంటూ సంఘ్ కోరిందన్న భాగవత్



2

ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ తన రిటైర్మెంట్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. వయసుతో సంబంధం లేకుండా తన పనిని కొనసాగించాలని, సంఘ్ తనను కోరిందని ఆయన పేర్కొన్నారు. అయితే, సంస్థ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు తాను ఆ పదవి నుంచి వైదొలుగుతానని ఆయన స్పష్టం చేశారు. సంఘ్ అధిపతిగా ఉండే వ్యక్తి కులంతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ హిందువే అయి ఉంటారని, ఈ అత్యున్నత పదవికి అందుబాటులో ఉన్న ఉత్తమ అభ్యర్థిని ఎంపిక చేస్తారని ఆయన పేర్కొన్నారు. ాూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముంబయిలో 'సంఘ్ ప్రస్థానానికి వందేళ్లు-నూతన దిగంతాలు అనే 2 రోజుల కార్యక్రమంలో భాగవత్ ప్రసంగించారు. "నాకు 75 ఏళ్లు నిండాయి. ఈ విషయాన్ని ఆర్ఎస్ఎస్‌కు తెలియజేశాను. కానీ సంస్థ నన్ను పనిని కొనసాగించమని కోరింది. సంఘ్ ఎప్పుడు పదవి నుంచి వైదొలగమని అడిగితే అప్పుడు నేను వైదొలుగుతాను. కానీ పని నుంచి విరమణ మాత్రం ఎప్పటికీ ఉండదు. ఆర్ఎస్ఎస్ చీఫ్ పదవికి ఎన్నికలు ఉండవు. రీజినల్, డివిజనల్ అధిపతులు సర్‌సంఘ్ చాలక్‌ను నియమిస్తారు. సాధారణంగా 75 ఏళ్లు నిండిన తర్వాత ఎలాంటి పదవిలో లేకుండా పని చేయాలని

## బంగ్లాదేశ్ ఎన్నికలు ఓ నాటకం కొత్త ప్రభుత్వానికి సంక్షోభం తప్పదు

- ఈటీవీ భారత్ కు షేక్ హసీనా స్పెషల్ ఇంటర్వ్యూ
- బంగ్లాదేశ్ ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు



2

ఢిల్లీ : ఈ నెల 12వ తేదీన బంగ్లాదేశ్‌లో సాధారణ ఎన్నికలు జరగబోతున్నాయి. 2024లో మాజీ ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం కూలినపోయిన తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలకు అంతర్జాతీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. యూనస్ ప్రభుత్వం అవామీ లీగ్ పార్టీపై ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించిన నేపథ్యంలో బంగ్దాదేశ్‌లో బీఎన్‌పీ, జమాతే ఇస్లామీ పార్టీల మధ్య పోటీ నెలకొంది. ఈ క్రమంలో రాబోయే ఎన్నికలపై హసీనా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఎన్నికలను ఓ నాటకంగా ఆమె అభివర్ణించారు. దేశంలోని అతిపెద్ద రాజకీయ పార్టీ అయిన అవామీ లీగ్‌ను పోటీ చేయకుండా నిషేధించి నిర్వహించే ఎన్నికలకు ప్రజాస్వామ్య విలువ ఉండదన్నారు. ఈ ఎన్నికల ద్వారా ఏర్పడే ఏ ప్రభుత్వానికైనా ప్రజల పూర్తి మద్దతు ఉండదని, ఫలితంగా అది అధికారిక సంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. బంగ్లాదేశ్ ఎన్నికల వేళ షేక్ హసీనా 'ఈటీవీ భారత్'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. షేక్ హసీనా: బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం ఏ పరిణామాలు ఉన్నాయో అంతర్జాతీయ సమాజం కూడా అలాగే గుర్తిస్తుంది. గుర్తిస్తూనే ఉంటుంది. ఈ ఎన్నికలు ఒక అక్రమ వ్యవస్థకు చట్టబద్ధత కల్పించడం కోసం ఆడుతున్న నాటకం. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య ఆకాంక్షల వాస్తవ వ్యక్తీకరణలు కావు. అవామీ లీగ్‌పై నిషేధాన్ని సమర్థించే గొంతులన్నీ అక్రమ పాలన ద్వారా లబ్ధి పొందే వారే. సామాన్య బంగ్లాదేశీయులు తమ ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులను కోల్పోయారు. ఇదంతా కేవలం యూనస్ యంత్రాంగం

## నామ్ నరేందర్... కామ్ సరెండర్"... ప్రధాని మోదీపై షర్మిల విమర్శనాస్త్రాలు



2

- అమెరికాతో ప్రధాని మోదీ ఒప్పందంపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు
- ఇది గ్రేట్ డీల్ కాదు, దేశానికి బ్లాక్ డీల్ అని వ్యాఖ్య
- అమెరికా బ్లాక్ మెయిల్‌కు తలొగ్గి దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపణ
- సున్నా సుంకాలతో స్వదేశీ పరిశ్రమలకు, రైతులకు తీవ్ర నష్టమని ఆందోళన
- ఒప్పందం పూర్తి వివరాలను వెంటనే బయటపెట్టాలని డిమాండ్

# ఎఫ్ఎస్ఎల్‌లో అగ్నిప్రమాదంపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరపాలి



- ఓటుకు నోటు కేసు చివరి దశకు వచ్చిన తరుణంలో తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో అగ్నిప్రమాదం జరగడంపై కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు.
- అగ్నిప్రమాదంపై స్పందించాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

హనుమకొండ, ఫిబ్రవరి 08: హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదం ఘటనపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డితో బీజేపీకి లాలూచీ లేకపోతే దర్యాప్తు చేయించాలని ప్రభుత్వానికి కేటీఆర్ సూటిగా సవాల్ విసిరారు. ఆదివారం హనుమకొండలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎఫ్ఎస్ఎల్‌లో అగ్నిప్రమాదం సీఎం రేవంత్ పనేనని ఆరోపించారు. చలికాలంలో ఎక్కడైనా అగ్నిప్రమాదాలు జరుగుతాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. మిగతా..2లో

## లడ్డు వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా మాట్లాడాలి

- లడ్డూపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదన్న మంత్రి నాదెండ్ల
- అయోధ్య లడ్డూలకు ప్రత్యేక నెయ్యి వాడటమే కల్తీకి నిదర్శనం
- మఠాధిపతులు, ధార్మిక పెద్దలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలి



అమరావతి : తిరుమల లడ్డు నెయ్యి కల్తీ వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. భక్తుల మనోభావాలను గౌరవించడమే నిజమైన ధర్మరక్షణ అని, ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీకో సంబంధించిన అంశం కాదని, కోట్లాది మంది విశ్వాసాలతో ముడిపడిన అత్యంత సున్నితమైన విషయమని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం గుంటూరు జిల్లా తెనాలిలో మీడియాతో మాట్లాడిన ఆయన, మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

### ఎఫ్ఎస్ఎల్‌లో అగ్నిప్రమాదంపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరపాలి

పక్కా ప్రణాళికతో ఆధారాలు మాయం చేసేందుకు కుట్ర జరిగిందన్నారు. ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ తూతూమంత్రంగా వివరణ ఇచ్చారంటూ మండిపడ్డారు. ఓటుకు నోటు కేసు నుంచి తప్పించుకునేందుకే ఇలా చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు కేటీఆర్. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో అంతా బిజీగా ఉన్న సమయంలో కుట్ర చేశారని విమర్శించారు. ముడంతస్తుల భవనంలో మంటలార్పేందుకు 3 గంటల సమయం పడుతుందా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఈ అగ్నిప్రమాదం జరిగినప్పుడు కార్యాలయంలో విధుల్లో ఎవరూ లేకపోవడమేంటని ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు. సీఎం కింద ఉన్న శాఖలో ఇలా జరగడమంటే.. ఏమనుకోవాలన్నారు. విచారణ చివరి దశకు రావడంతో సాక్ష్యాలు మాయం చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఒక క్రిమినల్ ముఖ్యమంత్రి అయితే ఏం జరుగుతుందో తెలంగాణ ప్రజలకు తెలిసిందన్నారు. 2015లో కెమెరాల ముందు నగదుతో దొరికింది రేవంత్ రెడ్డి కాదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. జై తెలంగాణ అని నినాదం చేయని వ్యక్తి.. న్యూఢిల్లీలో నగదు బ్యాగ్‌లు ఇచ్చి ముఖ్యమంత్రి అయ్యాడంటూ వ్యంగ్యంగా అన్నారు. పోలీసులను ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిగా వాడుకుంటున్నారని సీఎం రేవంత్ వైఖరిపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఓ పారిశ్రామికవేత్తను బెదిరింపులకు గురి చేశారని ఆరోపించారు. ఓటుకు నోటు కేసు చివరి దశకు వచ్చిన తరుణంలో ఈ అగ్నిప్రమాదం జరగడంపై ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఈ ఫోరెన్సిక్ ల్యాబ్ ప్రమాదంపై స్పందించాలంటూ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కీలకమైన అనేక కేసుల ఆధారాలు ఈ మంటల్లో కాలిపోయాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ కేసు నుంచి బయటపడేందుకే ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం చేయించారని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య బడే భాయ్ చోటే భాయ్ సంబంధం లేకుంటే న్యాయవిచారణ జరపాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని కీలక నేతల సూచనతోనే సుఫారి తీసుకొని రేవంత్ రెడ్డి ఈ విధంగా చేయించారా? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు.

### గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్... విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు

చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. శనివారం ఉదయం అల్పాహారం తిన్న తర్వాత 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి, జ్వరం, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించాయని అధికారులు సీఎంకు వివరించారు. వెంటనే వారిని మారేడుమిల్లి, రంపచోడవరంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని వారు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే హాస్టల్‌ను తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను అంచనా వేశామని అధికారులు తెలిపారు. హాస్టల్‌లో ఉన్న మిగతా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, లక్షణాలు ఉన్నవారికి చికిత్స అందించారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు, ఆహారం, నీటి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం పంపినట్లు వివరించారు. ఈ ఘటనపై విచారణకు ఒక జాయింట్ ఇన్స్‌పెక్షన్ కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఘటనపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు, అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

### లడ్డు వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా మాట్లాడాలి

ఈ వ్యవహారాన్ని రాజకీయ కక్షసాధింపుగా మార్చేందుకు వైసీపీ చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. తిరుమల లడ్డులో కల్తీ జరిగిందన్న అంశంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరిగిన విచారణలో, సీబీఐ సమర్పించిన నివేదిక వాస్తవాలను వెలుగులోకి తెచ్చిందని మంత్రి గుర్తుచేశారు. “60 లక్షల లీటర్ల నెయ్యిలో ఒక్క చుక్క కూడా అసలైన నెయ్యి లేదని నివేదిక స్పష్టం చేసిన తర్వాత కూడా వైసీపీ నాయకులు ఎదురుదాడి చేయడం దుర్మార్గం. వారికి ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు లేదు“ అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. “అయోధ్యకు పంపిన లడ్డూల కోసం ‘ప్రత్యేక నెయ్యి’ వాడామని వైసీపీ నేతలు చెప్పడమే, తిరుమలలో వాడే నెయ్యి నాణ్యమైనది కాదని వారికి ముందే తెలుసనడానికి నిదర్శనం“ అని మనోహర్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్, పలమనేరు నుంచి ప్రత్యేకంగా నెయ్యి తెప్పించి అయోధ్యకు లడ్డూలు పంపామని చెప్పడం ద్వారా, ఐదేళ్లుగా మిగిలిన లడ్డూల తయారీలో ప్రజలను ఎలా మోసం చేశారో వారే అంగీకరించినట్టయిందని ఆయన విమర్శించారు. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై వ్యక్తిగత దాడులుగా మలచాలని చూస్తున్నారని, సమాజం ఈ కుట్రను గమనించాలని కోరారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచన ఎల్లప్పుడూ హిందూ ధర్మాన్ని కాపాడటమే తప్ప, ఇతర మతాలను కించపరచడం కాదని ఆయన స్పష్టం చేశారు. తప్పు జరిగిందని అంగీకరించి క్షమాపణ చెప్పాల్సింది పోయి, ప్రెస్ మీట్లు పెట్టి ఎదురుదాడి చేయడం వారి పైశాచిక ఆనందానికి నిదర్శనమని అన్నారు. ఈ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా పరిగణించి, మఠాధిపతులు, పీఠాధిపతులు, ధార్మిక పెద్దలతో ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి వాస్తవాలను వెలికి తీయాల్సిన అవసరం ఉందని మంత్రి మనోహర్ అభిప్రాయపడ్డారు.

### సంఘ్ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు పదవీ విరమణ చేస్తా

మోహన్ భాగవత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్

హక్కుల కోసం అక్కడి హిందువులు పోరాడితే మద్దతు ఇస్తాం: ఆర్ఎస్ఎస్

బంగ్లాదేశ్‌లో హిందువులు సహా మైనార్టీలపై దాడులు జరుగుతున్న వేళ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో దాదాపు కోటిన్నర మంది హిందువులు ఉన్నారని, వారంతా అక్కడే ఉండి పోరాటం చేయాలనుకుంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులందరూ వారికి సాయం చేస్తారని అన్నారు. దేశ జనాభాలో మార్పులపై గత ప్రభుత్వాలు అంతగా పనిచేయాలేదు: ఆర్ఎస్ఎస్ గత ప్రభుత్వాలు దేశ జనాభాలో వచ్చిన మార్పులపై ఆశించినంతగా పనిచేయలేదని విమర్శించారు. జననాల రేటు, అక్రమ వలసలు ఆ మార్పు వెనుక ప్రధాన కారణమని =ూూ చీఫ్ అన్నారు. ఇప్పటి ప్రభుత్వం ఆ దిశగా పనిచేస్తోందని కితాబునిచ్చారు. “చొరబాట్ల విషయంలో ప్రభుత్వం చాలా చేయాలి. గుర్తించి, వెనక్కి పంపటం చేయాలి. ఇంతవరకు చేసేవారు కాదు. ఇప్పుడు మొదలైంది. క్రమంగా పెరుగుతుంది. జనగణన, ఎస్ఐఆర్‌లో దొరికిపోతారు. భారత పౌరులు కానివారిని ఆ ప్రక్రియలో తొలగిస్తారు. కానీ చొరబాటుదారులను మనం గుర్తించవచ్చు. వారి భాషను చూసి గుర్తించవచ్చు. అతడు విదేశీయుడిని మాకు అనిపిస్తోంది, దర్యాప్తు చేయాలని పోలీసులకు చెప్పండి. విదేశీయులకు ఉద్యోగాలివ్వం. ముస్లిం అయినా మనదేశం వారికే ఇస్తాం.“

### భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలి

ఓటర్లను ఒకటికి నాలుగు సార్లు కలవాలని అభ్యర్థులకు స్పష్టం చేశారు. సమస్యలను పరిష్కరిస్తారనే నమ్మకం కలిగించిన వాళ్లకే ప్రజలు ఓట్లు వేస్తారని తెలిపారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఓటు అడగాల్సి ఉందన్నారు. కార్యకర్తల కోసం నాయకులు కష్టపడాల్సి ఉందని చెప్పారు. పార్టీని గెలిపించుకొని పనులు చేయించుకోవాలని అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలంటూ అభ్యర్థులను ఆదేశించారు. పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేసే బాధ్యత తనదని అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సభలో పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులతోపాటు స్థానిక ఎంపీ పాల్గొన్నారు.

#### అబద్ధాలు పుట్టిందే బీఆర్ఎస్ పార్టీతో.. : ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి జిల్లా పోతుందంటూ మున్సిపల్ ఎన్నికల వేళ.. బీఆర్ఎస్ అభ్యర్థులు అబద్ధాలు చెబుతున్నారంటూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మండిపడ్డారు. అబద్ధాలు పుట్టిందే బీఆర్ఎస్ పార్టీతో అని ఆయన ఎద్దేవా చేశారు. పాత రేషన్ కార్డులో పేర్లు ఎక్కించలేని పరిస్థితి గత ప్రభుత్వంలో ఉందని గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల్లో సుమారు 200మంది డిస్మిసయ్యారని వారికి తిరిగి ఉద్యోగాలు వచ్చేలా చేయాలని స్పష్టం చేశారు.

### కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచింది

ప్రాజెక్టుల పేరిట కేసీఆర్, హరీష్, కేటీఆర్ లు దండుకున్నరని ఆరోపించారు. అయినప్పటికీ తన వంతు ప్రయత్నంగా సమస్యలన్నింటికీ కృషి చేయడంతో పాటు వారిని అన్ని రకాలుగా ఆదుకునే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేసీఆర్, హరీష్ రావుల తప్పుడు నిర్ణయాలతో మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. త్వరలోనే నిర్వాసితులను సీఎం దగ్గరికి తీసుకెళ్లి మిగిలిన రూ. 450 కోట్ల నష్ట పరిహారాలను, ప్యాకేజీలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. మల్లన్న సాగర్ పేరుతో బీఆర్ఎస్, కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని అందినంత దోచుకున్నట్లు స్పష్టం చేశారు.

బీఆర్ఎస్, కిషన్ రెడ్డికి కొత్త పేర్లు.. నిండు సభలో రేవంత్ రెడ్డి నామకరణం

మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరిగింది

అసెంబ్లీకి, ప్రజల మధ్యకు రాని కేసీఆర్ అభివృద్ధి పేరిట రూ.వేల కోట్లు దండుకోగా, కమీషన్ల కోసం కాంట్రాక్టర్లకు మాత్రం కట్టబెట్టినట్లు విమర్శించారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు పెడుతుండగా, ఆరు గ్యారెంటీల్లో భాగంగా వివిధ పథకాలను పేదలకు వర్తింపజేస్తున్నట్లు స్పష్టం చేశారు. నియోజకవర్గ కార్యకర్తల కృషితో సర్పంచులను గెలిపించుకున్నట్లుగానే, గజ్వేల్ మున్సిపల్ ను దక్కించుకుందామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేస్తామని, రూ.21వేల కోట్లను మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తుండగా, ఉచిత బస్సు కోసం రూ.9 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. గజ్వేల్ అభివృద్ధికి అడిగిన అన్ని నిధులు ఇస్తుండగా, ఇటీవల రూ 18 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే మహిళల కోసం రూ.50 వేల కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తుండగా, గ్రామాల్లోని పేదలకు ఇండ్ల నిర్మాణానికి నిధులు, అంతేకాకుండా సన్న బియ్యం ఇవ్వడంతో పాటు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ ఎంపీపీ మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నామ్ నరేందర్... కామ్ సరెండర్“... ప్రధాని మోదీపై షర్మిల విమర్శనాస్త్రాలు

**మొదటి పేజి తరువాయి**

అమరావతి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది ‘గ్రేట్ డీల్‘ కాదని, భారతదేశానికి ఇదొక ‘బ్లాక్ డీల్‘ అని అభివర్ణించారు. ప్రధాని మోదీ తీరు ‘నామ్ నరేందర్.. కామ్ సరెండర్‘ (పేరు: నరేందర్... వృత్తి: లొంగిపోవడం) అన్నట్లుగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. అగ్రరాజ్యం బ్లాక్ మెయిల్‌కు తలొగ్గి, ప్రధాని మోదీ దేశ ప్రజల ప్రయోజనాలను పూర్తిగా తాకట్టు పెట్టారని, ఆయన అమెరికా చేతిలో కీలుబొమ్మగా మారారని షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఒప్పందం దేశ భవిష్యత్తుకే అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా ఉత్పత్తులపై సున్నా సుంకాలు విధించడం ద్వారా భారత మార్కెట్లను వారికి అప్పగించడం, మన స్వదేశీ పరిశ్రమలకు, రైతాంగానికి మరణశాసనం రాయడమేనని షర్మిల దుయ్యబట్టారు. “మన దేశ ఎగుమతులపై అమెరికా 18 శాతం సుంకాలు తగ్గిస్తే, వారి దిగుమతులపై మోదీ గారు సుంకాలు సున్నా చేయడం ఏంటి? మొన్నటిదాకా మన ఉత్పత్తులపై అమెరికా వేసిన పన్నులు 5 శాతం లోపే. ఇప్పుడు దాన్ని 50 శాతానికి పెంచి, అందులో 18 శాతం కుదిస్తే మనకు ప్రయోజనం ఎలా కలుగుతుంది? దీనివల్ల భారత్‌కు దక్కే ప్రయోజనం కంటే, సున్నా సుంకాలతో అమెరికాకు 100 శాతం లాభం చేకూరుతుంది“ అని షర్మిల విమర్శించారు. ఇది భారత రైతుల మెడకు ఉరిపెట్టి, అమెరికా వ్యవసాయానికి మోదీ ఇచ్చిన గ్రేట్ డీల్ అని ఆమె మండిపడ్డారు. అధ్యక్షుడు ట్రంప్ కోసం ప్రధాని మోదీ “మేక్ ఇన్ ఇండియా“ నినాదానికి తిలోదకాలు ఇచ్చారని షర్మిల ఆరోపించారు. “రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ తీసుకుంటే మళ్లీ సుంకాలు 50 శాతం పెంచుతామని ట్రంప్ బహిరంగంగా బెదిరిస్తుంటే ఇది బ్లాక్ మెయిల్ కాదా? ఆ భయంతోనే మోదీ సాగిలపడ్డారు,“ అని ఆమె వ్యాఖ్యానించారు. వాణిజ్య ఒప్పందాలు ఇరు దేశాల మధ్య సమతూకంగా ఉండాలి కానీ, ఒక దేశానికి నష్టం, మరో దేశానికి లాభం చేసేవాటిని ఒప్పందాలు అనరని అన్నారు. 75 ఏళ్ల భారత వాణిజ్య ఒప్పందాల చరిత్రను



మోదీ తుంగలో తొక్కారని, 50 కోట్ల వ్యవసాయ ఆధారిత కుటుంబాల కన్నా అమెరికా ప్రయోజనాలే ఆయనకు ముఖ్యమయ్యాయని విమర్శించారు. ఏటా 100 బిలియన్ డాలర్ల దేశ సంపదను అమెరికాకు అప్పనంగా కట్టబెట్టే కుట్రలో ఈ ఒప్పందం భాగమని ఆరోపించారు. భారత ప్రధాని విదేశం ఎదుట లొంగిపోవడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ప్రధాని మోదీ వెంటనే ఈ ‘సరెండర్ అగ్రిమెంట్‘ పూర్తి వివరాలను బయటపెట్టాలని, కేవలం రెండు మూడు వస్తువుల గురించి కాకుండా అమెరికా నుంచి దిగుమతి కాబోయే అన్ని ఉత్పత్తులు, వాటిపై విధించే పన్నుల వివరాలను జాతికి తెలియజేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## బంగ్లాదేశ్ ఎన్నికలు ఓ నాటకం– కొత్త ప్రభుత్వానికి సంక్షోభం తప్పదు

**మొదటి పేజి తరువాయి**

అధికార దాహం వల్లే జరిగింది. ఒక్క బంగ్లాదేశీ ఓటు కూడా పొందని యూనస్ ప్రభుత్వం దేశ చరిత్రలో తొమ్మిదిసార్లు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అవామీ లీగ్‌నిషేధించే అధికారం తనకు తాను ఇచ్చుకుంది. తద్వారా లక్షలాది మంది ప్రజలను ఓటు హక్కుకు దూరం చేస్తూ వారి గొంతు నొక్కేసింది. మరోపక్క, నిజాయితీ గల స్వతంత్ర అభ్యర్థులను పోటీ చేయకుండా అడ్డుకుంటున్నారు. రాజకీయ వేధింపులకు భయపడి పలు పార్టీలు ఎన్నికల నుంచి తప్పుకునేలా చేస్తున్నారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, బీఎన్‌పీ లేదా జమాతే అనుబంధ వర్గాలకు చెందని వారు ఎవరైనా నామినేషన్ ఫారమ్‌లు కొనాలని చూస్తే, పోలీసులు వారిని అరెస్టు చేస్తున్నారు. బంగ్లాదేశీయులు తాము ఇష్టపడే పార్టీకి ఓటు వేసే అవకాశం లేనప్పుడు, ఓటింగ్‌కు పూర్తిగా దూరంగా ఉంటారని చరిత్ర చెబుతోంది. ఈ నామమాత్రపు ఎన్నికల ప్రక్రియ ద్వారా ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, అది మొదటి రోజే ‘అధికారిక సంక్షోభాన్ని‘ ఎదుర్కోవాల్సి ఉంటుంది. అటువంటి ప్రభుత్వానికి కఠినమైన నిర్ణయాలు తీసుకునే శక్తి గానీ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించే సత్తా గానీ ఉండదు. దేశంలో స్థిరత్వాన్ని కాపాడలేరు. చట్టబద్ధంగా పాలించే నైతిక హక్కును కూడా వారు కోల్పోతారు. ప్రజలను కావాలనే పక్కన పెట్టే ప్రజల ప్రతినిధి ఎలా అవుతుంది? ఇంత బహిరంగంగా అరాచకాలు జరుగుతున్నా, ఐక్యరాజ్యసమితి ఎన్నికల పరిశీలకులను పంపడానికి నిరాకరించడం విచారకరం. ఎన్నికలంటే ప్రజలకు నచ్చిన అభ్యర్థిని ఎంచుకునే స్వేచ్ఛ ఉండాలని, ప్రధాన పార్టీలను నిషేధించడం ప్రజాస్వామ్యానికే విరుద్ధమని అంతర్జాతీయ సమాజం గట్టిగా చెప్పాలి. ప్రజాస్వామ్య దేశాలన్నీ తమ దేశాల్లో ఎన్నికలను ఎంత పారదర్శకంగా నిర్వహిస్తాయో, ఇక్కడి ఎన్నికలను కూడా అదే కోణంలో చూడాలని నేను కోరుతున్నాను. షేక్ హసీనా: ఉరిశిక్ష విధించడం న్యాయం కాదు. మరణశిక్ష తీర్పును నేను పూర్తిగా తిరస్కరిస్తున్నాను. నన్ను రాజకీయంగా అంతం చేసేందుకు చేసిన కుట్ర. ఈ విచారణలో చూపిన సాక్ష్యాలన్నీ అర్థం లేనివి. యూనస్ ప్రభుత్వాన్ని సంతృప్తి పరచడం కోసం అధికారులు ఒత్తిడిలో సేకరించిన అజ్ఞాత సాక్ష్యాలను దీనికి ఆధారంగా చేసుకున్నారు. వాస్తవానికి ఆ రికార్డింగ్‌లు ఏవీ ధృవీకరించబడలేదు. నేను అక్కడ లేని సమయంలోనే ఎన్నడూ లేనంత వేగంతో ఈ విచారణ ప్రక్రియను పూర్తి చేశారు. నా రాజకీయ ప్రత్యర్థులు తమకు అనుకూలమైన వారితో కోర్టును నింపేశారు. నాకు నచ్చిన న్యాయవాదిని ఎంచుకునే హక్కును నిరాకరించారు. అవామీ లీగ్‌పై సానుభూతి ఉన్న న్యాయవాదులను జాబితా నుంచి తొలగించి, వారి స్థానంలో చట్టపరమైన పరిజ్ఞానం లేని, ప్రభుత్వం నియమించిన వ్యక్తులను ఉంచారు. విచారణ ప్రారంభం కాకముందే ప్రభుత్వ అధికారులు బహిరంగంగా నేను నేరస్తురాలినని ప్రకటించారు. దీని వల్ల నేరం నిరూపితమయ్యే వరకు నిరపరాధిగా భావించాలనే కనీస సూత్రాన్ని విస్మరించారు. అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ స్వయంగా ఎటువంటి ప్రజాస్వామ్య మద్దతు లేని, ప్రజల ద్వారా ఎన్నికవ్వని ఒక ప్రభుత్వం కింద పనిచేస్తోంది. ఇది కేవలం అవామీ లీగ్ సభ్యులనే లక్ష్యంగా చేసుకుని విచారణలు చేస్తోంది. అదే సమయంలో, ప్రస్తుత మద్దతుగా ఉన్న వారు చేస్తున్న అకృత్యాలను మాత్రం పూర్తిగా విస్మరిస్తోంది. నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. నేను ఎవరినీ చంపలేదు, అలాగే ఎవరినైనా చంపమని సైన్యానికి గానీ, ఇతర భద్రతా దళాలకు గానీ ఎప్పుడూ ఆదేశాలు ఇవ్వలేదు. దేశంలో హింస చెలరేగి, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసమవుతున్నప్పుడు, ఒక బాధ్యతాయుతమైన దేశాధినేతగా శాంతిభద్రతలను పునరుద్ధరించడానికి, ప్రాణనష్టాన్ని వీలైనంత వరకు తగ్గించడానికే నేను ప్రయత్నించాను. అప్పుడు పరిస్థితులు చాలా వేగంగా మారిపోయాయి. ఉద్రిక్తంగా మారాయి, దానివల్ల అక్కడక్కడ శాంతిభద్రతల విచ్ఛిన్నం జరిగింది. అంతమాత్రాన, ఒక ఎన్నికైన ప్రభుత్వం తన సొంత ప్రజలపైనే దాడి చేసిందని చిత్రీకరించడం అవాస్తవం. నిజానికి, నేను అధికారంలో ఉన్నప్పుడు చేసిన చివరి పనుల్లో ఒకటి ఆ మరణాలకు గల కారణాలపై విచారణ జరిపించడానికి ఒక కమిటీని వేశాను. క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించమని ఐక్యరాజ్యసమితిని ఆహ్వానించాను. ఈ కమిటీ విచారణ పూర్తైతే ఘోరమైన ప్రాణనష్టానికి అసలు బాధ్యులెవరో తెలుసుకోవడానికి మాకు సహాయపడేది. కానీ, దురదృష్టవశాత్తు యూనస్ అధికారం చేపట్టగానే ఆ విచారణను రద్దు చేశారు. బహుశా ఆ నివేదిక తననే దోషిగా తేలుస్తుందని ఆయనకు తెలుసు.

## కులం అనేది పుట్టుకతో వచ్చే విషయం, ఎంపిక చేసుకునేది కాదు

**మొదటి పేజి తరువాయి**

తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కులాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూసే వైసీపీ నేతలకు కాలం చెల్లిందని, ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో ఇప్పుడున్న 11 సీట్లు కూడా దక్కవని ఆయన హెచ్చరించారు. జనసేన సిద్ధాంతాలను వివరిస్తూనే, వైసీపీ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ ఆయన పలు సూటి ప్రశ్నలు సంధించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, “మన దేశంలో కులం అనేది ఒక సామాజిక వాస్తవికత. ఎవరు ఏ కులంలో పుడతారో, దాన్ని ఎప్పటికీ మార్చుకోలేం. కుల రహిత సమాజం అనేది ఒక ఉన్నతమైన ఆశయమే అయినా, రాజకీయాల్లో వాస్తవ పరిస్థితులను అంగీకరించాలి. అందుకే పవన్ కల్యాణ్ గారు ‘కులాలను కలిపే ఆలోచనా విధానాన్ని‘ జనసేన మూల సిద్ధాంతాల్లో ఒకటిగా చేర్చారు. సమాజంలో అధిక సంఖ్యలో ఉన్న కులాలు, అల్పసంఖ్యాక కులాలను ప్రోత్సహించి పెద్దన్న పాత్ర పోషించాలి,“ అని అన్నారు. ఇందుకు ఉదాహరణగా, 40 శాతం కాపు జనాభా ఉన్న అనకాపల్లి స్థానాన్ని బీసీ వర్గానికి చెందిన కొణతాల రామకృష్ణకు కేటాయించామని, అక్కడ కాపులు, గౌరలు కలిసి పనిచేసి ఆ సీటును



గెలిపించుకున్నారని గుర్తుచేశారు. అలాగే, విశాఖ సౌత్‌లో బీసీ యాదవ వర్గానికి చెందిన వంశీకృష్ణ యాదవ్‌కు టికెట్ ఇవ్వగా, రాష్ట్రంలోనే అత్యధిక ఓట్ల శాతంతో గెలిచారని, ఇది తమ సిద్ధాంత నిబద్ధతకు నిదర్శనమని నాగబాబు స్పష్టం చేశారు. వైసీపీ నేతలపై విమర్శలు గుప్పిస్తూ, “నిజం మాట్లాడితే తల వెయ్యి ముక్కలయ్యే శాపం వైసీపీ నేతలకు ఉంది. వారు నోరు విప్పితే అబద్ధాలు, బూతులు తప్ప మరేమీ రావు. తాగుబోతులు, తిరుగుబోతులు అంటూ కాపు కులాన్ని కించపరిచే అంబటి రాంబాబు వంటి వారిని, వంగవీటి రంగా గారి ఫొటో పక్కన పెట్టి కాపు కుల ఐకాన్‌గా చూపాలని చూశారు. మీ ఈ ఆలోచనే మిమ్మల్ని ముంచింది“ అని దుయ్యబట్టారు. ఈ క్రమంలో వైసీపీ కాపు నేతలను ఉద్దేశించి నాగబాబు పలు ప్రశ్నలు లేవనెత్తారు. “గ్రేటర్ రాయలసీమలోని 6 జిల్లాల్లో 20 శాతం బలిజ, కాపులు ఉన్నా ఒక్క ఎంపీ సీటు, 74 అసెంబ్లీ సీట్లలో పర్చూరు తప్ప ఒక్క సీటూ ఎందుకు ఇవ్వలేదు? దీనిపై అంబటి, పేర్ని నాని వంటి వారు జగన్‌ను ఎప్పుడైనా ప్రశ్నించారా? తరతరాలుగా బలిజలు గెలుస్తున్న రాజంపేట ఎంపీ సీటును మిథున్ రెడ్డికి కట్టబెట్టినప్పుడు మీరెక్కడ ఉన్నారు?“ అని నిలదీశారు. వంగవీటి రంగా గారిపై వైసీపీది కపట ప్రేమ అని, ఆయన కుమారుడు రాధాను పార్టీ నుంచి పంపించి, రంగా గారిని దూషించిన గౌతం రెడ్డికి పదవి కట్టబెట్టారని ఆరోపించారు. ‘కాపు నేస్తం‘ పథకానికి వైఎస్సార్ పేరు పెట్టినప్పుడు, కాపు కులంలో పుట్టిన మహానుభావుల పేర్లు పెట్టాలని మీ నాయకుడిని ఎప్పుడైనా అడిగారా? అని ప్రశ్నించారు. “ఇది జెన్‌జి తరం. మీరు ఇంకా రాజనాల కాలం నాటి కుల రాజకీయాలు చేస్తే, ఈ 11 సీట్లు కూడా మిగలవు. ఆలోచించుకోండి“ అని నాగబాబు హితవు పలికారు.

## ఏపీలో ఊపందుకున్న సాగునీటి ప్రాజెక్టులు - 18 నెలల్లోనే రూ.23,793 కోట్ల ఖర్చు

**మొదటి పేజి తరువాయి**

పరిష్కరించి నిర్దిష్ట గడువులోగా సంబంధిత పనులు పూర్తి చేసేవిధంగా ముందుకువెళ్తున్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒక్క జలవనరుల శాఖలోనే ఏకంగా రూ.18 వేల కోట్ల బిల్లులు పెండింగులో పెట్టి వెళ్లింది. ఓ వైపు ఈ బిల్లులు చెల్లిస్తూనే మరోవైపు అనేక సాగునీటి ప్రాజెక్టులను గాడిలో పెడుతూ పనుల్లో వేగం సైతం పెంచారు. 2014-19 మధ్య రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు స్వర్ణయుగంగా పేర్కొంటారు. ఎందుకుంటే ఆ ఐదు సంవత్సరాల్లోనే రూ.11 వేల కోట్ల వరకు నీరు ప్రగతి పనులకు, మరో రూ.50 వేల కోట్లకు పైగా జలవనరుల శాఖకు ప్రభుత్వం ఖర్చు చేసింది. ప్రస్తుతం మళ్లీ ఆ దిశగా పనులు ఊపందుకున్నాయి. కుప్పానికి తొలిసారి నీరు : హంద్రీ–నీవా కాలువ రాయలసీమలోని ఉమ్మడి జిల్లాల్లో పరుగులు తీస్తుంది. కృష్ణా వరద జలాలను 738 కిలోమీటర్ల వరకు తీసుకెళ ..ంది. కేవలం 2,200 క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న ఈ కాలువను వెడల్పు చేయడంతో పాటు లైనింగు పనులు సైతం చేసి దాని ప్రవాహ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెంచారు. ఈ పనుల కోసం రూ.3,500 కోట్లను ఖర్చు చేశారు. ఈ కాలువ ద్వారా రాయలసీమలోని జిల్లాలకు ఈ సంవత్సరం 43 టీఎంసీలకు పైగా జలాలను విడుదల చేశారు. అందుభాగంగా కుప్పానికి మొదటిసారి నీటిని అందించారు. పునరావాసానికి రూ. వెయ్యి కోట్లు : అదేవిధంగా వెలిగొండ ప్రాజెక్టు మొదటిదశ పూర్తి చేయాలంటే ఇంకా నిర్మాణ పనులకోసం రూ.2,000 కోట్లకు పైగా ఖర్చు చేయాల్సిఉంది. అలాగే పునరావాసానికి దాదాపు రూ. వెయ్యి కోట్లు కావాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక టన్నెళ్ల తవ్వకాల్లోని పెండింగు పనులతో పాటు లైనింగు పనుల వేగాన్ని సైతం పెంచారు. హెడ్ రెగ్యులేటర్ పనులను చేస్తున్నారు. 18 నెలల్లో 3,708 మీటర్ల మేర టన్నెల్ లైనింగు పూర్తయింది. ఫీడర్ కాలువ మరమ్మతులు లైనింగు కోసం ఏకంగా రూ.456 కోట్లు విడుదల చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో వెలిగొండపై ఇప్పటివరకు రూ.571 కోట్లను ఖర్చు చేశారు. పోలవరం ఎడమ కాలువ పనులు సైతం వేగవంతమయ్యాయి. ఈ ప్రాజెక్టులో గత వైఎస్సార్సీపీ హయాంలో ఒక్క శాతం పనులు కూడా చేయలేదు. ఓ వైపు ప్రధాన డ్యాం నిర్మిస్తున్నా ఎడమ కాలువ పనులు చేయకపోతే ఎలాంటి ఉపయోగం ఉండదు. ఎన్డీయే ప్రభుత్వంలో రూ.1,226 కోట్లతో కాలువలో వివిధ ప్యాకేజీలకు టెండర్లు పిలిపించి పనుల వేగాన్ని పెంచారు. ఇప్పటివరకు రూ.900 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి. ‘జిందాల్‘ సహకారంతో అక్కడ స్టాప్ లాగ్ : అలాగే 2024 ఆగస్టు నెలలో తుంగభద్ర ప్రాజెక్టులో 19వ గేటు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. ప్రాజెక్టుల మరమ్మతుల నిపుణుడు కన్నయ్యనాయుడిని పిలిపించి రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడింది. చివరికి ‘జిందాల్‘ సహకారంతో అక్కడ స్టాప్ లాగ్ గేటును యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. దీంతో నీళ్లు వృథా కాకుండా అడ్డుకోగలిగారు. అక్కడ 33 గేట్ల కాలపరిమితి ముగిసిపోవడంతో కొత్తగా గేట్లు ఏర్పాటు చేసేందుకు రూ.55 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం



విడుదల చేసింది. పనులు సైతం ప్రారంభమయ్యాయి. గత వైఎస్సార్సీపీ హయాంలో కాలువ, నది వరద కట్టలకు ఎలాంటి మరమ్మతులు లేవు. ప్రాజెక్టుల నిర్వహణకూ నిధులు కూడా ఇవ్వలేదు. ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం ధవళేశ్వరం బ్యారేజి, తుంగభద్ర డ్యాం, శ్రీశైలం రిజర్వాయర్, మైలవరం, గుండ్లకమ్మ, సోమశిల, గోరకల్లు, కండలేరు, అవుకు వంటి ప్రాజెక్టుల మరమ్మతులకు తొలి విడతగా రూ.610 కోట్లతో పనులు చేపట్టింది. అదేవిధంగా కాలువల పూడిక తీత, కాలువల లాకులు, నిర్వహణ, ఇతర నిర్మాణాల నిర్వహణ, మరమ్మతులకు సంబంధించి గడిచిన 2 సంవత్సరాల్లో 11,359 పనులకు రూ.878 కోట్లు కేటాయించింది. ఇప్పటికే రూ.400 కోట్లను సైతం వరకు ఖర్చు చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పనులకు జాతీయ హరిత ట్రిబ్యునల్ నుంచి ఎలాంటి అనుమతులు లేవు. తాజాగా సుప్రీంకోర్టు తీర్పుతో ఈ ఇబ్బందులు తొలిగాయి.

## క్యాన్సర్ నిరోధక గుణాలపై శాస్త్రవేత్తల ఆశలు- సిమిలిపాల్ అడవుల్లో అరుదైన లైకెన్ సంపద వెలుగులోకి

శిలీంధ్రం, శైవలాల కలయికతో ఏర్పడే లైకెన్లపై విస్తృత పరిశోధన– థైమోక్వినోన్, జియోరిన్, అజెలాయిక్ ఆమ్లం వంటి విలువైన రసాయనాల గుర్తింపు– క్రిమి నాశక, ఆక్సీకరణ నిరోధక, క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నట్లు శాస్త్రవేత్తల వెల్లడింపు జిల్లాలో ఉన్న సిమిలిపాల్ జాతీయ ఉద్యానవనం మరోసారి తన ప్రకృతి వైవిధ్యంతో శాస్త్రవేత్తలను ఆకట్టుకుంది. బరిపడాలోని మహారాజా శ్రీరామ్ చంద్ర భంజా దేవ్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకుల బృందం నిర్వహించిన విస్తృత పరిశీలనలో ఏకంగా 148 లైకెన్ జాతులను గుర్తించింది. ఇది రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక సంఖ్యగా నిలిచింది.

ప్రొఫెసర్ బిస్వజిత్ రాథ్ నేతృత్వంలో పరిశోధన

ఆ జాతుల్లో కొన్ని అత్యంత అరుదైనవిగా తేలాయి. ముఖ్యంగా ఫిసియెల్లా మెలనోక్రోమా అనే జాతిని దేశంలో తొలిసారిగా గుర్తించారు. అలాగే క్లాడోనియా ఫ్రూటికులోసా అనే జాతి ఒడిశాలో మొదటిసారి నమోదు కావడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రొఫెసర్ బిస్వజిత్ రాథ్ నాయకత్వంలో శాస్త్రవేత్తలు ఉద్యానవనంలోని అంతర్గత ప్రాంతం, పరిసర రక్షిత ప్రాంతం, మార్పు మండలాల్లో నమూనాలు సేకరించి అధ్యయనం చేశారు. రాళ్లు, చెట్ల తొక్కలు, నేల వంటి ప్రదేశాల నుంచి లైకెన్లను సేకరించి విశ్లేషించారు.

లైకెన్లు అంటే ఏమిటి?

లైకెన్లు అనేవి శిలీంధ్రం (ఫంగస్), శైవలాలు లేదా నీలి బ్యాక్టీరియా కలిసిన సహజ జీవ సమూహాలు. ఇవి తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో కూడా జీవించగలవు. ఎండలు, భారీ వర్షాలు, చలి, వ్యాధులను తట్టుకునే శక్తి వీటికి ఉంటుంది. తమను రక్షించుకోవడానికి ఇవి ప్రత్యేక రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి. ఈ రసాయనాలే ఔషధ పరిశోధనలకు కీలకంగా మారుతున్నాయి.

ఔషధ గుణాలున్న జీవసంపద

పరిశోధనలో సేకరించిన లైకెన్లలో థైమోక్వినోన్, జియోరిన్, అజెలాయిక్ ఆమ్లం వంటి విలువైన జీవక్రియ పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. వ్యాధికారక సూక్ష్మజీవులను నిరోధించే క్రిమి నాశక గుణాలు, శరీర కణాలను రక్షించే ఆక్సీకరణ నిరోధక లక్షణాలు, క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకునే వ్యాధి నిరోధక ప్రభావం కలిగి ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు.

షధాల తయారీలో ఉపయోగపడే అవకాశం

ప్రొఫెసర్ బిస్వజిత్ రాథ్ మాట్లాడుతూ, “సిమిలిపాల్ ప్రాంతంలో లభించిన లైకెన్లలో ఉన్న థైమోక్వినోన్ వంటి పదార్థాలు మనుషుల్లో వ్యాధికారక జీవులను నిర్మూలించగలవు. క్యాన్సర్ నిరోధక లక్షణాలు కూడా ఉన్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. భవిష్యత్ ఔషధాల తయారీలో ఇవి ఉపయోగపడే అవకాశం ఉంది“ అని తెలిపారు.

అరుదైన జాతుల ప్రాధాన్యం ఇదే

పార్మోట్రెమా, క్లాడోనియా, హెటెరోడెర్మియా, డిరినారియా, ట్రైపెటేలియం, డయోరిగ్మా, గ్రాఫిస్ వంటి గుంపులకు చెందిన అనేక లైకెన్లు అధికంగా కనిపించాయి. కొన్ని జాతులు ఈ ప్రాంతానికి ప్రత్యేకమైనవిగా గుర్తించారు. దేశంలో తొలిసారిగా నమోదైన ఫిసియెల్లా మెలనోక్రోమా శాస్త్రవర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సేకరించిన అన్ని నమూనాలను విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక లైకెన్ భద్రపరచే కేంద్రంలో నిల్వ చేసి భవిష్యత్ పరిశోధనలకు ఉపయోగిస్తున్నారు.

సిమిలిపాల్ ప్రత్యేకత ఏంటి?

సిమిలిపాల్ జాతీయ ఉద్యానవనం జీవ వైవిధ్యానికి ప్రసిద్ధి. దట్టమైన అడవులు, పులులు, ఏనుగులు, స్వచ్ఛమైన గాలి, అధిక వర్షపాతం, కాలుష్యం లేని వాతావరణం ఈ ప్రాంతాన్ని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. ఇలాంటి సహజ పరిస్థితులే లైకెన్ల పెరుగుదలకు అనుకూలంగా మారి ఇంత పెద్ద సంఖ్యలో జాతులు కనిపించేందుకు కారణమయ్యాయి.

భవిష్యత్ అవకాశాలు ఎలా ఉన్నాయి?

లైకెన్లలో ఉన్న జీవక్రియ పదార్థాలు వైద్యరంగంలో కొత్త మార్గాలు చూపనున్నాయి. ముఖ్యంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో కొత్త మందుల అభివృద్ధికి ఈ పరిశోధన దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సంపాదకీయం

## హింస, క్రూరత్వం, కుట్రలు.. వైసీపీ అజెండా!

ప్రభుత్వాలు మారినప్పుడు కక్షసాధింపు చర్యలు సహజమని భావించే కాలంలో, చట్టాన్ని గౌరవిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్లడాన్ని కొందరు అలుసుగా తీసుకుంటున్నారు. చట్టబద్ధమైన పాలన దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వ పాలననూ చేతగానితనం అనుకోవడం వైసీపీ అవివేకానికి తార్కాణం. గతంలో విపక్ష నేతలపై దాడులు జరిగినప్పుడు భావప్రకటన స్వేచ్ఛ అని సమర్థించుకున్నవారు, ఇప్పుడు అదే స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తూ హద్దులు దాటుతున్నారు. చట్టమన్నా, న్యాయస్థానాలన్నా వైసీపీ నేతలకు గౌరవం ఎప్పుడూ లేదు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు విచ్చలవిడితనానికి అలవాటుపడ్డారు. సాక్షాత్తూ చంద్రబాబుపై దాడి చేసి, డీజీపీతో భావవ్యక్తీకరణ అని చెప్పించారు. అంత ఘోరమైన పరిపాలన చేసి, దారుణంగా ఓడిపోయినా వారు ప్రశాంతంగా ఉన్నారు. తాము ఎన్నో చిత్రహింసలు పెట్టినా అధికార పార్టీ ఏమీ చేయడం లేదని అలుసుగా తీసుకుంటున్నారు. చట్టాన్ని అనుసరిస్తూ సాగుతున్న ప్రభుత్వ తీరును చేతగానితనంగా తీసుకున్నారు. అడ్డగోలుగా తిట్లు ప్రారంభించారు. ఇలాంటి వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. వైసీపీ 15 ఏళ్ల ప్రస్థానంలో... అయిదేళ్లు మాత్రమే ఆ పార్టీ అధికారంలో ఉంది. మిగిలిన కాలంలో ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారు. అయితే దానిపై వారు ఎంత మాత్రం ఆలోచన చేయడం లేదు. బూతు మాటలు, కవ్వింపు చర్యలతో వైసీపీ 2.0 కోసం కలలు కంటున్నారు జగన్మోహన్ రెడ్డి. తాను సుపరిపాలన అందించానని, తన హయాంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వలంటీర్లను రాజకీయ అవసరాలకు వాడుకుని రోడ్డున పడేసిన జగన్, ఇప్పుడు తన సొంత పార్టీ నేతలను కూడా అదే బాటలో నడిపిస్తున్నారు. బూతులు మాట్లాడితేనే పదవులు, గుర్తింపు దక్కుతాయనే భ్రమలో ఉన్న నేతలు... ఆ భాష వల్లే ప్రజల్లో చీదరింపునకు గురవుతున్నారు. వ్యక్తిగత ప్రతిష్ఠను పణంగా పెట్టి, పార్టీ కోసం తిట్లు తింటున్నా, కనీసం నైతిక మద్దతు ఇచ్చే నాథుడు లేకపోవడం వైసీపీ నేతల దుస్థితికి అద్దంపడుతోంది. పల్నాడులో బోండా ఉమామహేశ్వరరావు కారుపై జరిగిన దాడి ఇప్పటికీ సోషల్ మీడియాలో కనిపిస్తూనే ఉంటుంది. అప్పట్లో ఇనుప రాడ్లతో దాడి చేశారు. దానిని ప్రోత్సహించింది అప్పటి వైసీపీ పాలకులు కాదా? అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఇంటిపై జోగి రమేశ్ దండయాత్ర చేశారు. కర్రలతో దాడికి దిగారు. అయినా అందులో తప్పేముంది అని ప్రశ్నించి జగన్ సమర్థించుకున్నారు. అనంతబాబు డోర్ డెలివరీ అరాచకాలు, గోరంట్ల మాధవ్ విశ్వరూపాలు వంటి వాటిని ఆస్వాదించిన జగన్, ఇప్పుడు అరవ శ్రీధర్ విషయంలో, విలువలు అంటూ ఉపన్యాసాలు చేస్తున్నారు. తాను చేస్తే నీతి.. ఎదుటివాడు చేస్తే బూతు అన్నట్టు హంగామా చేస్తున్నారు. నాడు చంద్రబాబు అరెస్టు సక్రమం అన్నారు. ఇప్పుడు మాత్రం అరెస్టులు అక్రమం అంటున్నారు. అయితే జనాలు అన్నీ గమనిస్తున్నారన్న విషయాన్ని మరిచిపోతున్నారు. రాజకీయ విమర్శలు సిద్ధాంతపరంగా ఉండాలి కానీ, వ్యక్తిగత దూషణలుగా మారకూడదు. వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా వాడుతున్న భాష రాష్ట్ర రాజకీయ సంస్కృతిని దిగజారుస్తోంది. దీన్ని ఆదిలోనే అరికట్టకపోతే, భవిష్యత్ తరాలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయి. గతంలో డీజీపీ వంటి వారిని కూడా రాజకీయ అవసరాలకు వాడుకున్న తీరు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలిసిందే. ఇప్పుడు ఆ వ్యవస్థలను మళ్లీ గాడిలో పెట్టే ప్రయత్నం జరుగుతోంది. చట్టం తన పని తాను చేయనివ్వడం అంటే అధికారులకు స్వేచ్ఛనివ్వడం. దీన్ని ప్రభుత్వం బలహీనతగా భావించడం వైసీపీ నేతల అవివేకం. ప్రజాస్వామ్యంలో ఓర్పుకు కూడా ఒక హద్దు ఉంటుంది. అడ్డగోలుగా తిడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిని ఉపేక్షించడం అంటే, పరోక్షంగా వారిని ప్రోత్సహించడమే అవుతుంది. ఇటువంటి వారిపై కఠినంగా వ్యవహరించాలి.

# విపత్తుల్లో డేటాను కాపాడేదెవరు?



మనందరి ఆధార్ వివరాలు, యూపీఐ లావాదేవీలు, భూములు, ఆస్తిపాస్తులు, ఆర్థిక సమాచారం, జనాభా లెక్కలు... ఇదంతా మహాసముద్రమంత డేటా! ప్రభుత్వం దగ్గర అది భద్రంగానే ఉన్నా, ఏదైనా అనుకోని ముప్పు వస్తే? దేశంలో ప్రకృతి విపత్తులు సంభవిస్తే, యుద్ధాలు వస్తే, ఇంటర్‌నెట్, టెలికం వ్యవస్థలు ఆగిపోతే, సర్వర్లు మొరాయిస్తే ఎలా? ప్రభుత్వ, ప్రజల కార్యకలాపాలన్నీ ఆగిపోవూ! దేశం స్తంభించదూ! సంక్షోభంలోకి కూరుకుపోదూ! ఇలాంటి ఊహించని ఉత్పాతాలను ఎదుర్కొనేందుకు డేటా ఎంబసీలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇటీవల యూఏఈ అధ్యక్షుడి ఇండియా పర్యటనలో ఇందుకు తొలి అడుగు పడింది. డేటా ఎంబసీ అనేది సాధారణ దౌత్య కార్యాలయం కాదు. ఒక దేశం తమ కీలకమైన డిజిటల్ డేటాను విదేశంలోని ఒక కేంద్రంలో భద్రపరచుకుంటుంది. దీనివల్ల సైబర్ దాడులు, ప్రకృతి విపత్తులు, యుద్ధాలు వంటి భౌగోళిక రాజకీయ సంక్షోభాలు ఎదురైనప్పుడు సైతం ఎలాంటి అవాంతరాలు లేకుండా కార్యకలాపాలను కొనసాగించుకోవచ్చు. మనకు విశ్వసనీయమైన ఆతిథ్య దేశంలో కీలకమైన డేటాబేస్‌ను సురక్షితంగా దాచి ఉంచడం ద్వారా ఇది సుసాధ్యమవుతుంది. డేటా ఎంబసీ విదేశీ గడ్డపై ఆ దేశం నిర్వహణలోనే ఉంటుంది. అక్కడి చట్టాల పరిధిలోనే పనిచేస్తుంది. కాకపోతే, ఎంబసీలోని సర్వర్లలో భద్రపరచిన డేటాపై నియంత్రణ, ఆ సమాచారం యాక్సెస్ సొంత దేశానికి, ఆ దేశ ప్రతినిధులకే ఉంటుంది. స్థానిక చట్టాల నుంచి రక్షణ లభిస్తుంది. సెర్చి వారంట్లు, జప్తులు చెల్లవు. సమాచారాన్ని ఆ దేశం కోరడం, దానిపై ఉత్తర్వులు ఇవ్వడం కుదరదు. ఇదొక క్లౌడ్ ఎంక్లేవ్‌లా పనిచేస్తుంది.

### వ్యూహాత్మక ప్రాధాన్యం

దౌత్య సంబంధాలపై వియన్నా ఒడంబడిక ప్రకారం ఒక దేశం... తమ గడ్డపై ఏర్పాటైన విదేశీ దౌత్య కార్యాలయానికి ఎలాంటి భద్రత, న్యాయరక్షణ, అతిక్రమణలకు అవకాశం లేని ఇమ్యూనిటీని కల్పిస్తుందో డేటా ఎంబసీకి కూడా అవన్నీ వర్తిస్తాయి. డేటా ఎంబసీలో దేశపు అత్యంత విలువైన డిజిటల్ సంపదను, అంటే పౌరుల గుర్తింపు డేటాబేస్‌లను, ఆర్థిక రిజిస్ట్రీలు, ప్రభుత్వ కీలక రికార్డులను భద్రపరుస్తారు. ఇండియాకు సంబంధించిన డేటా డిజిటల్ రూపంలో బ్యాకప్‌గా యూఏఈ డేటా ఎంబసీలో జాగ్రత్త చేస్తారు. ఇందులో కీలకమైన ఆర్థిక సమాచారంతోపాటు, ప్రజలకు సంబంధించిన రికార్డులు కూడా ఉండే అవకాశం ఉంది. ఇండియాకు సంబంధించిన కీలక సమాచారాన్ని తమ దేశంలో భద్రపరిచే ఎంబసీకి యూఏఈ అత్యున్నత స్థాయి భద్రతను సమకూర్చాల్సి ఉంటుంది. ప్రతిగా, యూఏఈ మన దేశంలో డేటా సెంటర్ హబ్‌ను ఏర్పాటు చేసుకుంటుంది. ప్రపంచంలోనే తొలి డేటా ఎంబసీని 2017లో ఎస్తోనియా ఏర్పాటు చేసింది. లక్సంబెర్గ్‌తో ఒప్పందం ద్వారా దాన్ని నెలకొల్పింది. 2021లో మొనాకో కూడా ఈ-ఎంబసీని లక్సంబెర్గ్‌లో ఏర్పాటు చేసింది. ఇప్పుడు యూఏఈ, ఇండియా పరస్పరం తమ డేటా కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించాయి. అంగీకారం కుదిరింది. ఈ ప్రతిపాదన కార్యాచరణకు నోచుకుంటే ఇండియాకు సంబంధించి ఇదే తొలి ఈ-ఎంబసీ అవుతుంది. ఈ మేరకు డిజిటల్ ఎంబసీల ఏర్పాటులో సాధ్యాసాధ్యాలు, అవకాశాలను పరిశీలిస్తున్నట్లు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొంది. డేటా ఎంబసీలో జాతీయ ప్రాధాన్యం ఉన్న వ్యూహపరమైన విలువ కలిగిన సమాచారాన్ని భద్రపరిచే అవకాశం ఉన్నట్లు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వివరించారు. ఇది సరికొత్త విషయమనీ, దీనికి సంబంధించిన చట్టబద్ధమైన విధివిధానాలు రూపొందిస్తున్నామన్నారు. నిజానికి 2023-24 బడ్జెట్‌లోనే ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ డేటా ఎంబసీల ప్రతిపాదనలను పరిశీలిస్తున్నట్లు ప్రకటించారు. డిజిటల్ ఇండియా మిషన్‌లో భాగంగా ఈ ప్రతిపాదనకు వ్యూహాత్మక ప్రాధాన్యం ఉంది. మన దేశం ఇప్పటికే కాగితం రహిత పాలనా వ్యవస్థ వైపు వేగంగా ముందడుగు వేస్తున్న నేపథ్యంలో ప్రకృతి విపత్తులు, భారీ స్థాయి సైబర్ దాడులు వంటివి తీవ్రముప్పు కలిగించే అవకాశం ఎక్కువ. మనదేశం యూఏఈలో డిజిటల్ ఎంబసీని నెలకొల్పడం ద్వారా భౌగోళికంగా దూరంగా, డిజిటల్‌గా చేరువలో హాట్‌సైట్ బ్యాకప్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నట్లవుతుంది. ఏవైనా విపత్తులు సంభవించినప్పుడు డేటా రికవరీలో ప్రధాన డేటా కేంద్రం విఫలమైతే, కొద్ది నిమిషాల వ్యవధిలోనే బాధ్యతలు స్వీకరించేందుకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండే కేంద్రమే హాట్‌సైట్ బ్యాకప్ సెంటర్. ఇది వైపరీత్యం సంభవించిన వెంటనే కొన్ని నిమిషాలు, గంటల వ్యవధిలోనే సేవలను పునరుద్ధరిస్తుంది. రియల్‌టైం డేటా మార్పులను ఎప్పటికప్పుడు నవీకరిస్తుంటుంది. దీనివల్ల కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయమూ తలెత్తదు. విపత్తు నిర్వహణ వ్యూహంలో ఇదొక భాగం. ప్రధాన కేంద్రానికి అవసరమైన అన్నిరకాల హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ నెట్‌వర్క్ సౌకర్యాలు సదాసిద్ధంగా ఉంటాయి. ప్రభుత్వ కార్యకలాపాలు, ప్రజాసేవలు, బ్యాంకింగ్, ఆరోగ్య, ఈ-కామర్స్ వంటి సేవలు నిరంతరాయంగా అందించడంలో కీలకంగా పనిచేస్తుంది.

### డిజిటల్ కారిడార్

మన దేశంలో డిజిటల్ ఎంబసీలను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ఇండియా వివిధ దేశాలను కోరుతూ వస్తోంది. అందులో యూఏఈ ముందుగా ఏర్పాటు చేసే అవకాశం ఉంది. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో దాన్ని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఇండియా, యూఏఈ డిజిటల్ ఎంబసీ ప్రాజెక్టును ఐమెక్(ఇండియా మిడిల్‌ఈస్ట్ యూరోప్ ఎకనామిక్ కారిడార్)కు అనుసంధానించే అవకాశాలు ఉన్నాయి. ఈ డిజిటల్ కారిడార్ అవాంతర్లాలేని, సీమాంతర డేటా సరఫరాకు తోడ్పడుతుంది. ఈ- ఎంబసీలు సార్వభౌమత్వ నియంత్రణ పరిధిలోనే డేటా ప్రయాణానికి వీలుకల్పిస్తాయి. ఇలాంటి ద్వైపాక్షిక ఒప్పందం విశ్వాస ఆధారిత డిజిటల్ సంకీర్ణాలకు నాంది పలుకుతుంది. బిగ్ టెక్ వేదికలపై పూర్తిగా ఆధారపడాల్సిన అవసరం లేకుండా, ప్రభుత్వాల నడుమ డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు వీలు కుదురుతుంది.

# ధురంధర్.. సరికొత్త కల్ట్ మూవీ

చాలా సినిమాలు బాక్సాఫీస్ దగ్గర పెద్ద వసూళ్లు రాబట్టవచ్చు, కానీ కొన్ని సినిమాలు మాత్రమే ప్రేక్షకుల మనసులో ఒక బలమైన ముద్ర వేస్తాయి. ఫిల్మ్ మేకింగ్ లోని ఆర్ట్ & క్రాఫ్ట్ ప్రమాణాలను పెంచే ప్రయత్నం చేస్తాయి.. వాటి మీద రకరకాల అభిప్రాయాలకి, వాదనలకు ఒక స్కోప్ కల్పిస్తాయి. వాటినే కల్ట్ ఫిలిమ్స్ అంటారు. అలాంటి కల్ట్ సినిమా.

### తెలుగు సాహిత్యంలో ప్రత్యేక 'చందు'స్సు..

ఒక సినిమా నచ్చడం నచ్చకపోవడం సబ్జెక్టివ్ విషయం. పర్సనల్ టేస్ట్ బట్టి, వ్యక్తిగత, సామాజిక, రాజకీయ అవ గాహన బట్టి ఉంటుంది. ఒకరికి నచ్చింది ఇంకొకరికి నచ్చాలని రూలేం లేదు. సాధారణంగా మేధావులు దేశం మీదో, సమాజం మీదో ఒక ప్రొగ్రెసివ్ థాట్‌తో ఉంటారు. అందరికీ నచ్చిన సినిమాలో కూడా సమాజానికి చెడు చేసే ఎలిమెంట్స్ ఉన్నప్పుడు అది ఎంత పెద్ద సక్సెస్ అయినా విమర్శిస్తారు.. జనానికి ఏమాత్రం నచ్చని సినిమాని కాస్త ప్రొగ్రెసివ్‌గా ఉంటే నెత్తిన పెట్టుకుంటారు.. కానీ అన్నిసార్లు ఇదే రూల్ అప్లై అవుతుందనుకోవడం పొరపాటు. ధురంధర్ సక్సెస్‌కి కారణం ప్రాపగాండానో, అతి దేశభక్తో, ఒక వర్గం పట్ల ద్వేషమో కారణం అనడం జనాన్ని మిస్ లీడింగ్ చేయడమే..

### 2026: భవిష్యత్ భారతానికి నిర్దేశం..

### కోట్లమందిని కదిలించిన చిత్రం..

ధురంధర్ మొత్తం నిడివి 3.45 గంటల పైనే. సినిమాలో వాళ్లు చెబుతున్న ఛాయలున్న సీన్లు, సంభాషణలు (అవి అభ్యంతరకరమా అనేది కూడా సబ్జెక్టివే) అయిదారు చోట్ల కనిపిస్తాయి. వాటన్నిటినీ ఎడిట్ చేసి ఒక సీక్వెన్స్‌లో పెడితే మొత్తం కలిపి కనీసం 3 నిమిషాల నిడివి కూడా ఉండదు. ఓ మూడు నిమిషాల నిడివి కోసం, 200 ఖర్చు పెట్టుకుని, థియేటరుకెళ్లే శ్రమని భరించి మిగతా 3.40 నిడివిని భరించేంత దేశ ప్రేమికులు, ద్వేష ప్రేమికులు ఇన్ని కోట్లమంది ఉన్నారా? అనేది నెగెటివ్ కామెంట్స్ చేసేవాళ్లు ఆలోచించుకోవాలి.

భారత్‌పై టారీఫ్ సడలింపు వెనుక ట్రంప్ లెక్కలు.. ఇది ఊరటేనా?

ఈ సినిమా చూసేది విద్వేష మూఢులేనా?

ధురంధర్ ₹1,300 కోట్లకు పైగా థియేట్రికల్ వసూళ్లు (ఓవర్సీస్ కలుపుకుని) సాధించి కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌గా నిలవడమే కాకుండా, ఒక 'కల్ట్ ఫినామెనా'గా అవతరించింది. ఇండియాలో టికెట్ ధర ₹100₹350, ఓవ ర్సీస్‌లో ₹850₹1,500 ఉంటాయి. సగటున టికెట్ రేటు 300 అనుకుంటే థియేటర్‌కు వచ్చిన వారు సుమారు 4.33 కోట్లు మేర ఉంటారు.. అదే టికెట్ రేటు 200 అనుకుంటే 6.5 కోట్ల మంది ఈ సినిమా చూశారు. అన్ని కోట్లమంది ప్రేక్షకుల్లో ఒక పార్టీకో, ఒక రాజకీయ ఐడియాలజీకో, ఒక వర్గానికో, అనుకూలంగానైనా వ్యతిరేకంగానైనా ఎంతమంది ఉంటారు? అంతకంటే ఎక్కువ న్యూట్రల్ ప్రేక్షకులు, సినిమాను సినిమాగా ఇష్టపడే వాళ్లు కూడా ఉంటారు కదా! కోట్లాది ప్రేక్షకుల సెన్సిబిలిటీస్‌ని కించపరుస్తూ వాళ్లని అతి దేశభక్తులుగానో, విద్వేష మూఢులుగానో బ్రాండింగ్ చేయడం... అన్నిటికంటే పెద్ద పక్షపాత వ్యాఖ్యానం, సృజనాత్మక ద్రోహం.




సినిమా ఆలోచనను తయారు చేసిన మనిషి.. జగత్ మురారి

### ఫిల్మ్ మేకింగ్‌కి సరికొత్త నిర్వచనం..

ఫిల్మ్ మేకింగుకి సంబంధించిన అన్ని డిపార్ట్మెంటుల్లోనూ ధురంధర్ కొత్త ప్రమాణాలు సెట్ చేయడమే ఈ విజయానికి ప్రధాన కారణం. ఇందులోని ప్రతీ పాత్రకి ఒక ఉంది. మిగతా స్పై థ్రిల్లర్లతో పోలిస్తే ఏ రకంగా చూసినా విభిన్నమైన సినిమా. హీరో అచ్చమైన మంచివాడేం కాదు. 'గ్రే' ఏరియాలో ఉంటాడు. పరిస్థితులు అతన్ని నడిపిస్తున్నాయా? అతను పరిస్థితులను వాడుకుంటున్నాడా? అనే సందిగ్ధత చివరి దాకా వెంటాడుతుంది. ఇలాంటి కారెక్టరైజేషన్‌తో, ఈ జానర్‌లో ఎన్ని స్పై సినిమాలు వచ్చాయో చెప్పండి..

### శిఖర స్థాయిలో ప్రొడక్షన్ డిజైనింగ్..

ఆదిత్య క్రియేట్ చేసింది ఒక అల్ట్రా రియలిస్టిక్ ట్రూ ఇండియన్ స్పై థ్రిల్లర్. అత్యంత సహజంగా తెరకెక్కించారు. కరాచీలోని లియారీ టౌన్ కోసం బ్యాంకాక్‌లో వేసిన సెట్ అయితే ఇండియన్ ప్రొడక్షన్ డిజైనింగ్‌ని శిఖరాగ్ర స్థాయికి తీసుకెళ్లింది. మామూలుగా హై బడ్జెట్ స్పై థ్రిల్లర్లలో కనబడే హంగులు, ఆర్భాటాలు, అతిశయోక్తుల యాక్షన్ సీక్వెన్సులు ఇందులో ఒక్కటి కూడా లేదు.

### ప్రేక్షకులను కదలనివ్వని సినిమా..

ధురంధర్ ఎందుకు కల్ట్ అంటే, ఇది ప్రేక్షకుడి మెప్పుకోసం కమర్షియల్ ఎలిమెంట్స్ ఇరికించాలని పాకులాడదు, ప్రేక్షకుడిని తనలో భాగస్వామిని చేసుకుంది. అంత సుదీర్ఘ నిడివి ఉన్నా కూడా థియేటర్లో ప్రేక్షకులు కదలలేదంటే, దాని ఆర్ట్ & క్రాఫ్ట్ బలం ఏంటో అర్థం చేసుకోవాలి. కొన్ని రియలిస్టిక్ సంఘటనల చుట్టూ అల్లిన కల్పిత కథ మధ్యలో ప్రేక్షకుడిని కూర్చోబెట్టి ఒక 'ఇమ్మర్సివ్ ఎఫెక్ట్' ఇవ్వగలగడమే ఇంతటి ఘన విజయానికి కారణం. ఆరున్నర కోట్ల ప్రేక్షకులందరినీ ఒక పార్టీ విధేయులుగానో, ప్రాపగాండా వాహకులుగానో, విద్వేషోన్ముఖులుగానో చిత్రించడం ప్రేక్షకుల సెన్సిబిలిటీనీ అవమానించడమే.

### సినిమాలు చూడని మేధావుల విమర్శ..

ఒక సినిమా మీకు నచ్చలేదని చెప్పే హక్కు మీకు ఎప్పుడూ ఉంటుంది. కానీ ఇంతమందిని తక్కువ చేసి మీరేదో మేధావుల్లా ఫీల్ అయిపోయాయే హక్కు మాత్రం మీకు ఉందా? లేదా అనేది మీకు మీరు వేసుకోవాల్సిన సబ్జెక్టివ్ క్వశ్చనే. నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన మొదటి వారంలోనే ఈ సినిమా 26 మిలియన్ గంటల వాచింగ్ హవర్స్ సాధించి ఇంకో కొత్త బెంచ్ మార్క్ క్రియేట్ చేసింది. నెట్‌ఫ్లిక్స్ ఆఫీషియల్ లెక్కల ప్రకారం ఇది సుమారుగా 7 నుండి 7.5 మిలియన్ల ఫుల్ సినిమాకు వాచ్ హవర్స్‌కు సమానం..

# నేటి వెలుగులు.. కేసీఆర్ నాటిన బీజాలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమే లక్ష్యంగా కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ సమయంలోనే టీఆర్ఎస్ ముందడుగు వేసింది. పాలన ప్రజల గుమ్మం దాటాలి, ప్రజాస్వామ్యం గ్రామం.. వార్డు స్థాయిలోనే శ్వాసించాలి అనే ఆలోచనతోనే స్థానిక సంస్థల్లో వెలుగులు నింపే ప్రణాళికలకు ఆనాడే బీజం నాటింది. ఇది కేవలం రాజకీయ వ్యూహం కాదు.. భవిష్యత్తు తెలంగాణ పరిపాలనకు పునాది వేసిన ఒక చారిత్రక ఆలోచన. ఉద్యమ కాలంలో వేసిన పునాదులు, ప్రత్యేక రాష్ట్ర పాలనలో పథకాల రూపంలో ప్రజల జీవితాల్లో స్పష్టమైన వెలుగులు నింపాయి. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ అవతరించిన వేళ, ఈ నేలపై రాజకీయాల కన్నా ముందు నిలిచిన ప్రశ్న ఒక్కటే.. ఈ కొత్త రాష్ట్రాన్ని ఎలా పాలించాలి? ప్రజల జీవితాల్లోకి పాలన ఎలా చేరాలి? ఈ ప్రశ్నకు సమాధానంగా రూపుదిద్దుకున్న నిర్ణయాలే, నేడు తెలంగాణను ప్రత్యేకంగా నిలబెట్టాయి. ఈ ప్రయాణంలో బీఆర్ఎస్ చేపట్టిన కార్యక్రమాలు, కేసీఆర్ తీసుకున్న కీలక నిర్ణయాలు, పరిపాలనను ప్రజల చెంతకు చేర్చిన దిశలో మైలురాళ్లుగా నిలిచాయి. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపగల వ్యవస్థ కావాలన్న దృక్పథం బీఆర్ఎస్ పాలనకు మార్గదర్శకం. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో పెద్ద పథకాలతో పాటు, గ్రామం, వార్డు స్థాయిలో చిన్న నిర్ణయాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చింది. సాగునీటి ప్రాజెక్టులు, రైతు సంక్షేమ పథకాలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలు రాష్ట్ర రూపురేఖలను మార్చాయి. కేసీఆర్ తీసుకున్న అత్యంత కీలక నిర్ణయం స్థానిక సంస్థలను బలోపేతం చేయడం. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు అధికారాలు, బాధ్యతలు ఇవ్వడం కేవలం రాజకీయ చర్య కాదు.. ఇది సుపరిపాలన దృష్టితో చేసిన సంస్కరణ. ప్రజల



సమస్యను ప్రజల మధ్యే పరిష్కరించాలన్న భావనకు ఇది ప్రత్యక్ష రూపం. ఒక రోడ్డు, ఒక కాలువ, ఒక వీధి దీపం వంటి అంశాల కోసం కార్యాలయాల చుట్టూ పరుగులు తీయాల్సిన పరిస్థితి నుంచి ప్రజలను విముక్తం చేశారు. గ్రామం అంటే కేవలం ఓటు బ్యాంకు కాదు, స్వయం నిర్ణయ కేంద్రం అన్న భావనను కేసీఆర్ ప్రభుత్వం బలంగా ప్రతిష్ఠించింది. పట్టణాలు కేవలం జనాభా కేంద్రమే కాదు, ప్రణాళికాబద్ధ అభివృద్ధికి వేదికలుగా మారాయి. ఈ మార్పు వల్ల స్థానిక స్థాయిలో నాయకత్వం ఎదిగింది. ప్రజాస్వామ్యం రోజువారీ అనుభవంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలను సకాలంలో నిర్వహించడం, వాటికి ఆర్థిక వనరులు కేటాయించడం, ప్రజాప్రతినిధులను పాలనలో భాగస్వాములుగా మార్చడం.. ఇవన్నీ బీఆర్ఎస్ హయాంలో తీసుకున్న చర్యలు. ఫలితంగా స్థానిక పాలన ఒక సుశిక్షణ పొందిన వ్యవస్థగా ఎదిగింది. నాడు కేసీఆర్ నాటిన బీజాలు నేడు వ్యవస్థలుగా మారాయి. కేసీఆర్ నాయకత్వంలో తీసుకున్న నిర్ణయాలు ప్రజల దైనందిన జీవితాల్లో కనిపించే మార్పులకు కూడా కారణమయ్యాయి. పాలన ప్రజలకు దగ్గరగా వచ్చినప్పుడు ప్రజాస్వామ్యం బలపడుతుంది. ప్రజాస్వామ్యం బలపడినప్పుడు ప్రగతి ముందుకు సాగుతుంది. కేసీఆర్ పాలనలో తెలంగాణ ఈ సత్యానికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది.

ఆకాంక్ష
సోమవారం- 09 - ఫిబ్రవరి - 2026

# జియోలో కేవలం రూ.1748 రీఛార్జ్‌తో 336 రోజుల వ్యాలిడిటీ.. బెనిఫిట్స్ ఇవే!




జియో నుంచి అద్భుతమైన రీఛార్జ్ ప్లాన్స్ ఉన్నాయి. ఈ ప్లాన్ అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత వాయిస్ కాలింగ్‌ను అందిస్తుంది. దీనితో పాటు మొత్తం 3600 మీాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ప్లాన్‌లో ఎలాంటి.. మీరు ఎక్కువ రోజుల పాటు వ్యాలిడిటీ ఉండే రీఛార్జ్ ప్లాన్‌ల కోసం చూస్తున్నట్లయితే ఎన్నో ప్లాన్స్ అందుబాటులో ఉన్నాయి. రిలయన్స్ జియో ప్రస్తుతం అలాంటి కొన్ని దీర్ఘకాలిక ప్రీపెయిడ్ ప్లాన్‌లను అందుబాటులో ఉంచింది. జియో నుండి ఈ దీర్ఘకాలిక ప్లాన్‌లు వివిధ రకాల వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని రూపొందించింది. కాలింగ్-ఓన్లీ యూజర్లు, అధిక డేటా అవసరాలు ఉన్నవారు, 5+ యూజర్లు, ఌ సేవలపై ఆసక్తి ఉన్న యూజర్లకు వారికి వేర్వేరు ఎంపికలు ఉన్నాయి. తరచుగా రీఛార్జ్ చేసుకోవడం వల్ల కలిగే అసౌకర్యాన్ని ఇష్టపడని, ఎక్కువ కాలం నంబర్‌ను యాక్టివ్‌గా ఉంచాలనుకునే వారికి ఈ రకమైన ప్లాన్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ప్లాన్ అతిపెద్ద లక్షణం ఏమిటంటే ఒకసారి రీఛార్జ్ చేయడం ద్వారా మీరు చాలా నెలల పాటు కొన్ని సేవలను పొందవచ్చు. జియో అటువంటి ప్లాన్‌లలో చెల్లుబాటుతో పాటు కాలింగ్, ఇతర డిజిటల్ లక్షణాలపై కూడా దృష్టి పెడుతుంది. జియో రూ.1748 ప్రీపెయిడ్ ప్లాన్ ప్రత్యేకంగా వాయిస్-ఓన్లీ వినియోగదారుల కోసం రూపొందించారు. ఈ ప్లాన్ 336 రోజులు అంటే దాదాపు 11 నెలల చెల్లుబాటును అందిస్తుంది. మొబైల్ డేటాను ఉపయోగించని, వారి నంబర్‌ను కాల్ చేయడానికి మాత్రమే ఉంచుకోవాలనుకునే వారికి ఈ ప్లాన్ అనుకూలంగా ఉంటుంది ఈ ప్లాన్ అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత వాయిస్ కాలింగ్‌ను అందిస్తుంది. దీనితో పాటు మొత్తం 3600 ాఏమీలు కూడా అందుబాటులో ఉన్నాయి. ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ప్లాన్‌లో ఎలాంటి మొబైల్ డేటా ఉండదు. అంటే ఇంటర్నెట్ వినియోగం కోసం ప్రత్యేక డేటా ప్లాన్ తీసుకోవాలి. ఎంటర్‌టైన్‌మెంట్, డిజిటల్ సేవల విషయానికొస్తే.. ఈ ప్లాన్ జీఆశీఎకి యాక్సెస్‌ను అందిస్తుంది. అలాగే 50+దీ జీఆశీూ×జశ్రీశీబఎని క్లౌడ్ స్టోరేజ్‌గా అందిస్తుంది. ఈ దీర్ఘకాలిక చెల్లుబాటు ప్లాన్ సీనియర్ సిటిజన్లకు లేదా సెకండరీ నంబర్‌ను ఉపయోగించే వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని నిరూపించవచ్చు.

# శ్రీవారి భక్తులకు శుభవార్త.. ఇక వాట్సాప్‌లో దర్శనం టిక్కెట్లు..! ఇలా ఈజీగా పొందండి!



తిరుమల, శ్రీశైలం వంటి ప్రముఖ ఆలయాల దర్శన, సేవా టికెట్లను సులభంగా పొందేందుకు ప్రభుత్వం కొత్త వాట్సప్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇకపై ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ క్యూల అవసరం లేకుండా 9552300009 నంబర్‌కు 'ఎఱ' పంపడం ద్వారా మీ మొబైల్ నుంచే నిమిషాల్లో టికెట్లు బుక్ చేసుకోవచ్చు. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని కొన్ని కోట్ల మంది ఆరాధిస్తుంటారు. తిరుమల వెళ్లి శ్రీవారిని దర్శించుకోవడానికి గంటల కొద్దీ క్యూ లైన్లలో నిల్చుంటారు. శ్రీవారి దర్శన టిక్కెట్లకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అయితే తాజాగా మార్పులతో తిరుమల దర్శనం టికెట్లు ఇక సులభంగా పొందే వెసులుబాటు కలిగింది. ఇప్పటి వరకు టీటీడీ ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానంలో టికెట్లు పొందే అవకాశం ఉండేది. ఇక నుంచి ఉన్న చోట నుంచే నిమిషాల్లో టికెట్లు పొందొచ్చు. తిరుమలతో పాటుగా పలు ప్రముఖ ఆలయాల దర్శన, సేవా టికెట్ల కోసం ప్రభుత్వం ఈ నూతన విధానం భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చింది.

**బుకింగ్ విధానం**

భక్తుల కోసం ఇంగ్లీష్, తెలుగు భాషల్లో మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ ద్వారా దేవాలయాలకు సంబంధించిన సేవలు అందుబాటులోకి తెచ్చారు అధికారులు. టిక్కెట్లు ఈజీగా పొందడానికి 95523 00009 అనే వాట్సాప్ నెంబర్?ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్?లోని అన్ని ప్రముఖ దేవాలయాలకు సంబంధించిన దర్శన, పలు సేవ టిక్కెట్లు పొందొచ్చు. ముందుగా మీ మొబైల్?లో 95523 00009 అనే నంబర్ సేవ్ చేసుకొని ఎఱ అని మెస్సేజ్ చేయాలి. అప్పుడు సేవలు ఎంచుకోండి అనే ఆప్షన్ వస్తుంది. దానిపై క్లిక్ చేసి కిందకు స్క్రోల్ చేస్తే దేవాలయ బుకింగ్ సేవలు అనే ఆప్షన్ కనిపిస్తుంది. తిరుమల, శ్రీశైలం, కాణిపాకం, అన్నవరం, విజయవాడ, శ్రీకాళ హస్తి ఇలా ఏపీలోని ప్రముఖ దేవాలయాల పేర్లు కనిపిస్తాయి. అప్పుడు మీరు ఏ దేవాలయం వెళ్లాలనుకుంటున్నారో ఆ టెంపుల్? ను సెలెక్ట్ చేసి నిర్ధారించి ఆప్షన్ ?పై క్లిక్ చేయాలి. దర్శనం సేవకు సంబంధించి భక్తుడి పూర్తి వివరాలు ఇవ్వటం ద్వారా దర్శనం సేవా టికెట్లు పొందవచ్చు.

# చదివింది ఏడో తరగతి.. సంపాదన మాత్రం ఏడాదికి రూ.10లక్షలు.. ఎలానో తెలిస్తే..



డబ్బు సంపాదించడానికి కేవలం చదువు మాత్రమే ముఖ్యం కాదు. తెలివితేటలు, నైపుణ్యం ఉంటే ఎంత డబ్బు అయినా సంపాదించవచ్చని ఈ సామాన్యుడు నిరూపించాడు. చాలా మంది సక్సెస్ పీపుల్స్ ఎలాంటి విద్యార్హతలు లేకుండానే వ్యాపార ప్రపంచలో విజయం సాధించారు. వారే ఇప్పుడు కోట్లు సంపాధిస్తున్నారు. మనం ఇప్పుడు చెప్పుకో బోయే వ్యక్తి కూడా అలాంటి కోవకు చెందిన వాడే. కేవలం ఏడో తరగతి చదివిన ఈ వ్యక్తి ప్రస్తుతం ఏడాది రూ.10లక్షలు సంపాధిస్తున్నాడు. అతని విజయానికి కారణం ఏంటో తెలుసుకుందాం పదండి. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మన చదువుకు తగ్గ ఉద్యోగం దొరకడం అనేకి పెద్ద కష్టంగా మారిపోయింది. దీంతో చాలా మంది చదివిన విద్యకు, వారు చేస్తున్న పనికి ఎటువంటి సంబంధం లేకుండా జీవిస్తున్నారు. అయినా ఆర్థిక ఇబ్బందులతో జీవతాన్ని నెట్టుకొస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ ఇక్కడో వ్యక్తి మాత్రం కేవలం ఏడో తరగతి చదివి.. ఏడాదికి లక్షల్లో సంపాధిస్తున్నాడు. అవును మీరు వింటున్నది నిజమే.. మండ్య జిల్లాలోని బసవనలు గ్రామానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తి ఏడో తరగతి మాత్రమే చదివాడు. అందుకే, ఎటువంటి సంకోచం లేకుండా అతను పశుపోషణను జీవనాదారంగా ఎంచుకున్నాడు. వాటి పెంపకం ద్వారా ఏడాది లక్షల్లో సంపాధిస్తున్నాడు. మల్లేష్ 7వ తరగతి చదువుకున్నప్పటికీ, ఇప్పుడు అతని వద్ద సుమారు 800 కి పైగా గొర్రెలు ఉన్నాయి. వాటి ద్వారా అతని సంవత్సరానికి రూ. 10 లక్షల ఆదాయం సంపాదిస్తున్నాడు. గొర్రెలకు అవసరమైన మేతను తీసుకురావడానికి అతను ప్రతిరోజూ 100 కిలోమీటర్లకు పైగా నడిచి వెళ్తాడు. అతని దగ్గర 5 ఎకరాల సొంత భూమి కూడా ఉంది. కేవలం అతని వర్షాకాలంలో మాత్రమే పరిమిత మొత్తంలో పొలం సాగు చేస్తాడు. అయితే, వ్యవసాయం కంటే గొర్రెల పెంపకం అతని ప్రధాన ఆదాయ వనరుగా చెబుతున్నాడు. ఈ గొర్రెలను అమ్మడం ద్వారా అతను ప్రతి సంవత్సరం సుమారు 10 లక్షల రూపాయల ఆదాయాన్ని సంపాదిస్తాడు. అతను ఒక గొర్రెను దాదాపు 7000 వేల రూపాయలకు అమ్ముతాడు. మల్లేష్ తన గొర్రెలను మైసూర్, మాండ్య, చామరాజనగర్, హైదరాబాద్ సహా వివిధ జిల్లాల్లో విక్రయిస్తాడు. పండుగలు, వివాహాల సమయంలో గొర్రెలకు అధిక డిమాండ్ ఉంటుంది, ఇది అతనికి భారీ లాభాలను ఆర్జించి లక్షల్లో ఆదాయాన్ని తెచ్చిపెడుతుంది. కృషి, ఓర్పు, ఆసక్తి ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధ్యమే అనే దానికి బసవనలు గ్రామానికి చెందిన మల్లేష్ ఒక సజీవ నిదర్శనం.

# భారీ పతనం.. వెండి ధర 75 శాతం తగ్గుతుందా? నిపుణుల సంచలన నివేదిక!




ఈ పరిణామాలన్నీ డాలర్‌పై ప్రభావం చూపాయి. డాలర్ ఇప్పుడు బలపడింది. పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను బంగారం, వెండి నుండి తిరిగి డాలర్‌కు మార్చడం ప్రారంభించారు. యుద్ధ ఆందోళనలు ముగిసిపోతే బంగారం, వెండి త్వరలో పెద్ద క్షీణతను చూస్తాయి. అలాగే.. వెండి మళ్ళీ తగ్గింది. జూవీజుశ వెండి ధరలు శుక్రవారం తగ్గాయి. వెండి వి63,900 వద్ద స్థిరపడింది. ప్రపంచ మార్కెట్లో వెండి తగ్గుదల ఫలితంగా ఇది జరిగింది. వీజశలో ఫ్యూచర్స్ మార్కెట్లో వెండి ధరలు ఇంట్రాడేలో రూ.2.29 లక్షలుగా ఉన్నాయి. ఈ కాలంలో ఇది అత్యల్ప స్థాయి. ధర తగ్గడంతో పెట్టుబడిదారులు పెద్ద మొత్తంలో కొనుగోళ్లు ప్రారంభించారు. డిమాండ్ పెరగడంతో ధరలు మళ్లీ పెరిగాయి. మార్కెట్లో వెండి ఫ్యూచర్స్ కిలోకు రూ. 2.48 లక్షలకు చేరుకున్నాయి. కానీ మార్కెట్ నిపుణులు ప్రమాదం గురించి హెచ్చరించారు. వెండి ధరలు వాటి గరిష్ట స్థాయి నుండి 75 శాతం తగ్గుతాయని వారు అంచనా వేశారు. అయితే ఈ అంచనా వెనుక ఒక పెద్ద కారణం ఉంది. వీజశ లేదా జూవీజుశలో వెండి తగ్గుదల వెనుక ఒక పెద్ద కారణం వెలుగులోకి వచ్చింది. అమెరికా- ఇరాన్ మధ్య యుద్ధం జరిగే అవకాశం వెంటనే కనుమరుగైంది. ఇంతలో ఇరాన్ -- అమెరికా రెండూ ఒకే టేబుల్ వద్ద అణు ప్రాజెక్టులు, అణుశక్తి, ఆయుధాల గురించి చర్చించడానికి సిద్ధంగా ఉన్నాయి.

**హోండా షైన్.. ఈ బైక్ మైలేజీ ఎంత ఇస్తుందో తెలిస్తే అవాక్కవుతారు!**

ఈ పరిణామాలన్నీ డాలర్‌పై ప్రభావం చూపాయి. డాలర్ ఇప్పుడు బలపడింది. పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను బంగారం, వెండి నుండి తిరిగి డాలర్‌కు మార్చడం ప్రారంభించారు. యుద్ధ ఆందోళనలు ముగిసిపోతే బంగారం, వెండి త్వరలో పెద్ద క్షీణతను చూస్తాయి. ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. బుకింగ్ పరిమితి పెంపు.. ఒక నెలలో ఎన్ని టికెట్స్ బుక్ చేసుకోవచ్చో తెలుసా? రష్యాపై వ్యూహాత్మక ఒత్తిడి తీసుకురావడంలో అమెరికా విజయం సాధించింది. భారతదేశం వంటి దేశానికి చౌకగా ఇంధనం పొందే అవకాశాన్ని కూడా అందించింది. అయితే ఇది తక్షణ ప్రభావం చూపకపోయినా, ఉక్రెయిన్ పట్ల రష్యా విధానం మరింత మృదువుగా మారుతుందని భావిస్తున్నారు. రష్యా -- ఉక్రెయిన్ మధ్య యుద్ధం ఆగిపోతే అది ప్రపంచంపై అతిపెద్ద సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. ద్రవ్యోల్బణం అదుపులో ఉంటుంది. ఉక్రెయిన్ నూనెగింజల పంటలు, గోధుమలకు ప్రసిద్ధి చెందింది. రాబోయే సంవత్సరాల్లో ఈ ఉత్పత్తి పెరిగితే ద్రవ్యోల్బణం తగ్గుతుంది. అంతరాయం కలిగిన సరఫరా గొలుసు బలపడుతుంది. డాలర్ పెరుగుతుంది. ఇది బంగారం, వెండి ధర తగ్గుదలకు దారితీస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# బెస్ట్ స్కీమ్ అంటే ఇదే.. ప్రతిరోజూ రూ.333 ఆదా చేస్తే చేతికి రూ.17 లక్షలు!




పోస్ట్ ఆఫీసులో రకరకాల పథకాలు ఉన్నాయి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ రావడి వచ్చే స్కీమ్స్ ఉన్నాయి. ఈ పథకం ప్రత్యేక ప్రయోజనం ఏమిటంటే ఖాతాదారుడు రుణం కూడా తీసుకోవచ్చు. ఖాతా ఒక సంవత్సరం పూర్తయిన తర్వాత డిపాజిట్ మొత్తంలో.. పోస్ట్ ఆఫీస్ చిన్న పొదుపు పథకాలను జీరో-రిస్క్ పెట్టుబడులు అని పిలుస్తారు. ఎందుకంటే వాటిలో చేసే ప్రతి పెట్టుబడికి భారత ప్రభుత్వం భద్రత హామీ ఇస్తుంది. భద్రతతో పాటు స్థిరమైన, నమ్మదగిన రాబడిని పొందడం కోసం పోస్ట్ ఆఫీస్ పథకాలు ప్రజలలో బాగా ప్రాచుర్యం పొందాయి. ఇండియన్ పోస్ట్ ఆఫీస్ నిర్వహించే ప్రభుత్వ పథకాలు అన్ని వయసుల వారికి అందుబాటులో ఉన్నాయి. మీరు చిన్న చిన్న రోజువారీ పొదుపుల ద్వారా దీర్ఘకాలికంగా పెద్ద మొత్తంలో డబ్బును కూడబెట్టుకోవాలనుకుంటే, సురక్షితమైన పెట్టుబడి కోసం చూస్తున్నట్లయితే పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ (=ఆ) మీకు అద్భుతమైన ఎంపిక కావచ్చు. పోస్ట్ ఆఫీస్ =ఆ పథకం అనేది ఒక పొదుపు పథకం. దీనిలో క్రమం తప్పకుండా నెలవారీ పెట్టుబడుల ద్వారా మంచి వడ్డీని పొందవచ్చు. 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ఏ వ్యక్తి అయినా ఈ పథకం కింద వారి సమీప పోస్టాఫీసులో ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం సురక్షితమైనది. ప్రస్తుతం ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్ ఆర్‌డీ పథకంపై వార్షిక వడ్డీ రేటును 6.7% అందిస్తోంది. మీరు కేవలం రూ.100 తో ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం మెచ్యూరిటీ వ్యవధి 5 ??సంవత్సరాలు. అవసరమైతే, దానిని మరో 5 సంవత్సరాలు పొడిగించే అవకాశం ఉంది. దీర్ఘకాలిక పెట్టుబడిని కొనసాగించడం ద్వారా మీరు మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. ఈ పథకం ప్రత్యేక ప్రయోజనం ఏమిటంటే ఖాతాదారుడు రుణం కూడా తీసుకోవచ్చు. ఖాతా ఒక సంవత్సరం పూర్తయిన తర్వాత డిపాజిట్ మొత్తంలో 50% వరకు రుణం తీసుకోవచ్చు. ఈ రుణంపై వడ్డీ రేటు కేవలం 2% మాత్రమే. ఇది ఇతర ఎంపికలతో పోలిస్తే చాలా తక్కువ. అదనంగా ఈ పథకం కింద ఖాతాను ముందస్తుగా మూసివేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. పెట్టుబడిదారుడు మూడు సంవత్సరాల తర్వాత ఖాతాను మూసివేయవచ్చు. ఖాతాదారుడు మరణించిన సందర్భంలో నామినీ పెట్టుబడి మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు లేదా అతను కోరుకుంటే ఖాతాను కొనసాగించవచ్చు.

**మీరు ఎత్తు ప్రాంతంపై కారు పార్క్ చేస్తున్నారా? ఈ తప్పులు అస్సలు చేయకండి!**

మీరు ప్రతిరోజూ రూ.333 మాత్రమే ఆదా చేస్తే మీరు నెలకు దాదాపు రూ.10,000 అవుతుంది. ఈ మొత్తాన్ని పోస్ట్ ఆఫీస్ =ఆ పథకంలో నెలవారీ పెట్టుబడిగా జమ చేయండి. మీరు ఈ పెట్టుబడిని మరో 5 సంవత్సరాలు పొడిగిస్తే 10 సంవత్సరాలలో మొత్తం పెట్టుబడి రూ.12,00,000 అవుతుంది. ఈ కాలంలో మీరు వడ్డీగా మాత్రమే సుమారు రూ.5,08,546 పొందుతారు. అంటే, మీరు వడ్డీ నుండి మాత్రమే రూ.5 లక్షలకు పైగా సంపాదించవచ్చు. మొత్తం నిధి రూ.17,08,546కి చేరుకుంటుంది.

# బంగారం, వెండి దూసుకెళ్తున్న టైమ్‌లో ఈ 5 మ్యూచువల్ ఫండ్స్ మీ తలరాతను మార్చేస్తాయి!




గతంలో ప్రాధాన్యత కోల్పోయిన కమోడిటీలు ఇప్పుడు అద్భుతమైన రాబడులనిస్తున్నాయి. బంగారం 151 శాతం, వెండి 200 శాతానికి పైగా పెరిగాయి. భూగోళ రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా కొరత, మౌలిక సదుపాయాల ఖర్చుల వలన వీటి డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో, కమోడిటీ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడిదారులు దృష్టి సారిస్తున్నారు. గత దశాబ్ద కాలంగా పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలలో కమోడిటీలకు పెద్దగా ప్రాముఖ్యత దక్కలేదు. ఈక్విటీల బలమైన సమ్మేళనం, రుణ స్థిరత్వంతో కమోడిటీలు పెద్దగా హైలెట్ కాలేదు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గత ఐదు సంవత్సరాలలో కమోడిటీ పెట్టుబడిదారులకు ఆశ్చర్యకరమైన రాబడిని అందించింది. బంగారం దాదాపు 151 శాతం, వెండి 200 శాతానికి పైగా రాబడిని ఇచ్చింది. 2025 తర్వాత వారి పనితీరు ఈక్విటీ, డెట్ వంటి వాటిని అధిగమించింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా కొరత, మౌలిక సదుపాయాల వ్యయం, శక్తి పరివర్తన వస్తువుల డిమాండ్‌ను మరింత బలోపేతం చేశాయి. ఈ వాతావరణంలో పెట్టుబడిదారులు ఇప్పుడు కమోడిటీ మ్యూచువల్ ఫండ్‌ల వైపు దృష్టి సారిస్తున్నారు. కమోడిటీలలో బలమైన హోల్డింగ్‌లతో ఐదు మ్యూచువల్ ఫండ్‌లు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం..

**SBI గోల్డ్ ఫండ్**

SBI గోల్డ్ ఫండ్ అనేది బంగారంపై దృష్టి సారించిన మ్యూచువల్ ఫండ్. ఈక్విటీమాస్టర్ ప్రకారం దాని మొత్తం పెట్టుబడులలో 98.73 శాతం వస్తువులలో ఉన్నాయి, అయితే 1.27 శాతం నగదు, నగదు సమానమైన వాటిలో ఉన్నాయి. 2025 డిసెంబర్ 31 నాటికి ఫండ్ ాఖవీ రూ.107.75 బిలియన్లు.

**టాటా రిసోర్సెస్ అండ్ ఎనర్జీ ఫండ్**

టాటా రిసోర్సెస్ అండ్ ఎనర్జీ ఫండ్ తన పెట్టుబడులలో 98.46 శాతం ఈక్విటీలలో ఉండగా 1.54 శాతం నగదు, ఇతర సాధనాలలో ఉంది. రంగాల వారీగా ఇది లోహాలు, మైనింగ్‌లో 23.19 శాతం పెట్టుబడులు, చమురు, గ్యాస్, ఇంధన స్టాక్‌లలో 19 శాతం పెట్టుబడులు పెట్టింది. మార్కెట్ క్యాప్ ఆధారంగా ఫండ్ 54.17 శాతం లార్జ్-క్యాప్, 18.70 శాతం మిడ్-క్యాప్, 27.13 శాతం స్మాల్-క్యాప్ స్టాక్‌లను కలిగి ఉంది.

**ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ కమోడిటీస్ ఫండ్**

ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ కమోడిటీస్ ఫండ్ 96.16 శాతం ఈక్విటీలలో, 0.15 శాతం డెట్‌లో, 3.70 శాతం నగదు, ఇతరులలో పెట్టుబడులు పెట్టింది. రంగాల వారీగా ఫండ్ పెట్టుబడి 40.62 శాతం లోహాలు, మైనింగ్‌లో, 28.25 శాతం రసాయనాలలో, 15.56 శాతం నిర్మాణ సామగ్రిలో ఉంది. మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో 36.32 శాతం లార్జ్-క్యాప్, 34.17 శాతం మిడ్-క్యాప్, 29.51 శాతం స్మాల్-క్యాప్ స్టాక్‌లు ఉన్నాయి.

**యాక్సిస్ సిల్వర్ ఖీశీఖీ**

యాక్సిస్ సిల్వర్ ఎఫ్ఓఎఫ్ అనేది దాదాపు పూర్తిగా వెండిపై ఆధారపడిన ఫండ్. దాని పెట్టుబడిలో 100.64 శాతం యాక్సిస్ సిల్వర్ ఇటిఎఫ్‌లో ఉంది, -0.64 శాతం రుణం, నగదు సర్దుబాట్లలో ప్రతిబింబిస్తుంది. ఈ ఫండ్ నేరుగా వెండి ధరల కదలికలపై ఆధారపడి ఉంటుంది. అధిక అస్థిరత కారణంగా దీనిని ప్రధాన పెట్టుబడిగా కాకుండా వ్యూహాత్మక పెట్టుబడిగా పరిగణిస్తారు.

**కోటక్ నిఫ్టీ కమోడిటీస్ ఇండెక్స్ ఫండ్**

రంగాలవారీగా కోటక్ నిఫ్టీ కమోడిటీస్ ఇండెక్స్ ఫండ్ విద్యుత్తులో 20.08 శాతం, పెట్రోలియం ఉత్పత్తులలో 18.73 శాతం, సిమెంట్‌లో 15.21 శాతం, ఫెర్రస్ లోహాలలో 14.28 శాతం, నాన్-ఫెర్రస్ లోహాలలో 6.15 శాతం పెట్టుబడులు పెట్టింది. మార్కెట్ క్యాప్ ఆధారంగా ఫండ్ లార్జ్-క్యాప్ స్టాక్‌లకు 80.80 శాతం, మిడ్-క్యాప్ స్టాక్‌లకు 19.20 శాతం ఎక్స్‌పోజర్ కలిగి ఉంది.

# ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. బుకింగ్ పరిమితి పెంపు.. ఒక నెలలో ఎన్ని టికెట్స్ బుక్ చేసుకోవచ్చో తెలుసా?




మీరు ఇంకా మీ IRCTC ID ని ఆధార్ తో లింక్ చేయకపోతే చింతించకండి. ఈ ప్రక్రియ చాలా సులభం. వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వండి. 'మై అకౌంట్' ఎంపికకు వెళ్లి 'లింక్ యువర్ ఆధార్' పై క్లిక్ చేయండి. మీ.. సామాన్యుల నుంచి ఉన్నత వర్గాల వరకు చాలా మంది రైలు ప్రయాణాన్ని ఎంచుకుంటారు. అయితే పండగల సమయంలో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీనికి కారణం కర్ఫర్మ్ రైలు టికెట్స్ అవసరం. పండుగ సీజన్‌లో టికెట్ పొందడం యుద్ధంలో గెలవడం లాంటిదే. కానీ ఇప్పుడు భారతీయ రైల్వేలు, ప్రయాణికులకు ఈ సమస్యను గుర్తించి మీ ప్రయాణాన్ని సులభతరం చేసే నియమాలలో కొన్ని ముఖ్యమైన మార్పులను చేశాయి.

**నెలలోలో 24 టికెట్స్:**

రైల్వేలు సాధారణ ప్రయాణికులకు ముఖ్యంగా వారి కుటుంబాలతో ప్రయాణించే వారికి గణనీయమైన ఉపశమనం కలిగించాయి. ×=ఋఆ జారీ చేసిన కొత్త మార్గదర్శకాల ప్రకారం, మీరు ఇప్పుడు నెలకు మునుపటి కంటే ఎక్కువ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. మీ యూజర్ ఐడి మీ ఆధార్ కార్డుకు లింక్ చేయకపోయినా మీరు ఇప్పటికీ నెలకు 12 టిక్కెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. ఈ పరిమితి గతంలో ఆరుకే పరిమితం ఉండేది. కానీ గత సంవత్సరం పెంచింది. అయితే మీరు మీ ఐఆర్‌సీటీసీ ఐడిని ఆధార్‌తో లింక్ చేసి టికెట్ బుక్ చేసుకునేటప్పుడు ప్రయాణికుల ఆధార్ నంబర్‌ను ధృవీకరిస్తే, ఈ ప్రయోజనం రెట్టింపు అవుతుంది. అటువంటి వినియోగదారులు నెలకు 24 టిక్కెట్ల వరకు బుక్ చేసుకోవచ్చు. గతంలో పరిమితి 12గా ఉండేది.

**ఉదయం 8 గంటల నుంచి 10 గంటల మధ్య టికెట్ కావాలంటే..**

రైల్వేలు సౌలభ్యంతో పాటు భద్రత, పారదర్శకతకు కూడా ప్రాధాన్యతనిస్తున్నాయి. ఇటీవల అమలు చేసిన నియమం ప్రకారం, ఉదయం 8 గంటల నుండి 10 గంటల మధ్య టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి ఆధార్ ధృవీకరణ తప్పనిసరి. ఈ నియమం అక్టోబర్ 28, 2025 నుండి అమల్లోకి వస్తుంది. ఉదయం ఈ రెండు గంటల సమయం చాలా కీలకం. ఎందుకంటే ఈ సమయంలో ఏసీ, నాన్ ఏసీ తరగతులకు బుకింగ్‌లు ప్రారంభమవుతాయి. అధిక డిమాండ్ ఉన్న రైళ్ల టిక్కెట్లు తరచుగా నిమిషాల్లోనే అమ్ముడవుతాయి. ఈ సమయంలో మొబైల్ నంబర్ లేదా ఇమెయిల్ చిరునామాతో లాగిన్ అవ్వడం ద్వారా టిక్కెట్లను బుక్ చేసుకోవడం ఇకపై సాధ్యం కాదని రైల్వేలు స్పష్టం చేశాయి. మీ ఆధార్‌తో లింక్ చేయకపోతే ప్రధాన రైలు సర్వీసులు ఇప్పటికే నిండిపోయిన ఉదయం 10 గంటల తర్వాత మాత్రమే మీరు టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు.

# ఊబకాయంతో బీపీ టూ క్యాన్సర్ ! - రోగాల ముప్పేట దాడి! - ఇలా తగ్గించుకోండి

**"ఫిట్ హోగా భారత్" వేదికగా నిపుణుల కీలక సూచనలు - సహజ పద్ధతిలోనే తగ్గించుకోవచ్చట!**



ఊబకాయం దిశగా జనాలు పరుగులు తీస్తున్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రతి ముగ్గురిలో ఇద్దరు ఊబకాయం బారిన పడతారని సర్వేలు చెప్తున్నాయి. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా ఎంతో మంది ఊబకాయంతో అవస్థలు పడుతున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 1975 నుంచి గమనిస్తే ఊబకాయం బాధితుల సంఖ్య మూడింతలైంది! బాల్యం, కౌమారదశలోనే దాదాపు ఐదు రెట్లు పెరగడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది! ఈ సమస్యకు చాలా కారణాలు ఉన్నాయని, దీన్నుంచి సహజ పద్ధతుల్లోనే బయట పడొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈటీవీ భారత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఫిట్ హోగా భారత్" వేదికగా విలువైన సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

ఊబకాయం అంటే:

ఊబకాయం అంటే ఆరోగ్యాన్ని దెబ్బతీసే స్థాయిలో శరీరంలో కొవ్వు పోగుపడటమని నిపుణులు పేర్కొంటున్నారు. ఇది ఒక జబ్బు. దీని ద్వారా బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉంటుందట. ఊబకాయం బారిన పడిన వారు ఓ సారి కోలుకున్నా సరే, తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే మళ్లీ తిరగబెడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గించుకునే ప్రయత్నాలు చేయడంతోపాటు, మితిమీరిన బరువు ఉంటే చికిత్స తీసుకోవటం తప్పనిసరని చెబుతున్నారు. తల నుంచి పాదాల వరకూ అన్నింటి మీదా ఊబకాయం ప్రభావం చూపుతుందని, రకరకాల ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

చురుకుదనం తగ్గటం :

ఊబకాయం వల్ల గుండె, ఊపిరితిత్తులపై అదనపు భారం పడి పనితీరు మందగిస్తుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతోపాటు నిద్రపోతున్నప్పుడు తీవ్ర అసౌకర్యానికి గురవుతారు. గట్టిగా గురక పెడుతూ శ్వాస తీసుకుంటుంటారు. రక్తంలో ఆక్సిజన్ శాతం తగ్గిపోయి మెదడుకు తగినంత అందక చురుకుదనం, హుషారు తగ్గుతుంది. సమయస్ఫూర్తి, విషయ గ్రహణ శక్తి సామర్థ్యాలు తగ్గిపోతాయి. ఊబకాయం బారిన పడిన వారికి పార్శ్వనొప్పి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

బీపీ :

శరీర పరిమాణం, కణజాలం పెరగడం వల్ల రక్తపోటుకు దారితీస్తుందని, ఫలితంగా అధిక రక్తపోటు, గుండెజబ్బులు, పక్షవాతం ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

మధుమేహం :

కణాలు ఇన్సులిన్‌కు స్పందించే సామర్థ్యం తగ్గిపోతుంది. కణాల్లోకి గ్లూకోజు అంతగా చేరుకోకపోవడంతో రక్తంలో గ్లూకోజు మోతాదులు పెరిగి మధుమేహానికి దారితీస్తుంది.

జీర్ణ సమస్యలు :

బరువు పెరుగుతున్న కొద్దీ జీర్ణాశయం మీద ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఫలితంగా లోపలి ఆమ్లం పైకి గొంతులోకి ఎగదన్నుకు వచ్చి ఛాతీలో మంట, మరి కొందరిలో మలబద్ధకం సమస్య ఉంటుంది.

కుంగుబాటు :

ఊబకాయులు నలుగురితో తిరగడానికి ఇబ్బంది పడుతుంటారు. తమ శరీర ఆకృతిని నామోషీగా భావించటం కుంగుబాటుకు దారితీస్తుంది. ఈ సమస్య వారిని మరింత ప్రమాదంలోకి నెట్టివేస్తుంది.

మోకాళ్ల నొప్పులు :

శరీర బరువు కారణంగా మోకాళ్లు, కీళ్లపై ఒత్తిడి పడుతుంది. కీళ్ల అరుగుదల పెరిగి, మోకాళ్ల నొప్పులకు దారితీస్తుంది. ఓ వైపు నడవడానికే పడే ఇబ్బందులకు తోడు ఈ నొప్పులు మరింత ఇబ్బంది పెడుతుంటాయి. యూరిక్ ఆమ్లం పెరగటం వల్ల గౌట్ వంటి సమస్యలూ తలెత్తే అవకాశాలున్నాయి.

ఊబకాయుల్లో చెడ్డ కొలెస్ట్రాల్ (ఎల్డీఎల్), ట్రైగ్లిజరైడ్లు (ఎల్డీఎల్) ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో మంచి కొలెస్ట్రాల్ (హెచ్డీఎల్) తక్కువగా ఉండడం వల్ల గుండె, కాలేయం పనితీరుపై ప్రభావం చూపిస్తాయి. గుండె ధమనుల్లో పూడికలు ఏర్పడటం, కాలేయానికి కొవ్వు పట్టడం (ఫ్యాటీ లివర్) వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి.

సంతానలేమి :

ఒబేసిటీ సమస్య కారణంగా మహిళల్లో హార్మోన్ల వ్యవస్థ దెబ్బతింటుంది. అండాశయాల్లో నీటి తిత్తులు (పీసీఓఎస్) సమస్య మూలంగా నెలసరి గాడి తప్పే అవకాశాలుంటాయి. ఫలితంగా సంతాన లేమి సమస్య కనిపిస్తుంది. గర్భం ధరించడంలో ఆలస్యంతో పాటు కాన్పు సమయంలోనూ పలు సమస్యలు వేధిస్తుంటాయి.

క్యాన్సర్లు :

ఊబకాయుల్లో రొమ్ము, పెద్దపేగు, ఎండోమెట్రియం క్యాన్సర్లకు అవకాశాలు ఉన్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. మహిళల్లో అండాశయ, గర్భాశయ క్యాన్సర్ల ముప్పు ఉంటుంది.

పేగు బ్యాక్టీరియా అస్తవ్యస్తం :

ఊబకాయంతో పేగుల్లో చెడు బ్యాక్టీరియా వృద్ధి చెంది జీర్ణకోశ సమస్యలకు దారితీస్తుంది. రోగనిరోధక శక్తిని హరించి వేసే ప్రమాదం కూడా ఉంది. కాలి సిరల్లో ఉబ్బు, కళ్ల చుట్టూ కొవ్వు ముద్దలు కనిపిస్తాయి. మెడ చర్మం నల్లగా మారిపోవడంతోపాటు బీపీ, షుగర్ కూడా ఎటాక్ అవుతుందని, వీటివల్ల కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఊబకాయం కారణాలు :

ఆహార అలవాట్లు, హార్మోన్ల మార్పులు, శారీరక శ్రమ తగ్గటం, మానసిక ఒత్తిడి, నిద్రలేమి, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, పర్యావరణ అంశాలు ఊబకాయంతో ముడిపడి ఉన్నాయి. జన్యు, వంశపారంపర్యంగా వచ్చే స్వభావం ఉండటం. పిండి పదార్థాలు, తీపి, కొవ్వు, జంక్‌ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం ఊబకాయం రావడానికి కారణాలుగా చెబుతున్నారు. ఊబకాయులు అంటే ఎవరు ఎలా కొలుస్తారు శరీర ఎత్తు, బరువు నిష్పత్తి ఆధారంగా ఊబకాయం నిర్ధారిస్తారు. ఎత్తును మీటర్లలోకి మార్చుకోవాలి. ఆ తర్వాత ఎత్తును ఎత్తుతోనే గుణించి, ఫలితాన్ని బరువుతో భాగిస్తే తెలుస్తుంది. ఉదాహరణకు 5 అడుగుల ఎత్తున్న వ్యక్తి 60 కిలోల బరువు ఉన్నట్లయితే ఆ వ్యక్తి 25.54 అవుతుంది. దీన్ని ఈ ఫార్ములాలో సెట్ చేయడానికి ముందుగా సెంటీమీటర్లలో ఉన్న ఎత్తును మీటర్లుగా మార్చాలి. 5 అడుగుల వ్యక్తి ఎత్తు మీటర్లలోకి మారిస్తే 1.53 మీటర్లు అవుతుంది. ఇప్పుడు 1.53 ను 1.53 మీటర్లతో గుణిస్తే 2.35 మీటర్లు అవుతుంది. దీనిని వ్యక్తి బరువు (60)ను 2.35తో భాగిస్తే 25.53 అవుతుంది. అంటే 1.53మీటర్ల ఎత్తున్న వ్యక్తి 60కిలోల బరువు ఉంటే అతడి బీఎంఐ 25.53. సాధారణంగా 25 అనేది ఎత్తుకు తగిన బరువుగా పరిగణిస్తారు 18.5 నుంచి 24.9 - మామూలు 25 నుంచి 29.9 - అధిక బరువు 30 అంతకు మించి - ఊబకాయం ఊబకాయంలోనూ దశలున్నాయి. 30 నుంచి 34.9 - మొదటి దశ 35 నుంచి 39.9 - రెండో దశ 40 అంతకు మించి - వ్యాధిగ్రస్థ దశ చికిత్స, నివారణ : వనశైలిలో మార్పులు : సమతులాహారం తీసుకోవడంతోపాటు క్రమం తప్పకుండా శారీరక శ్రమ ఉండాలి. పెద్దలు వారానికి కనీసం 150 నిమిషాల ఏరోబిక్ కార్యకలాపాల్లో పాల్గొనాలి. మెడిసిన్ : బరువు తగ్గించడానికి మందులు అందుబాటులో ఉన్నాయి. వైద్యుల సూచన మేరకు వాడుకోవాల్సి ఉంటుంది. శస్త్రచికిత్స : ఊబకాయులకు కొన్ని సందర్భాల్లో బేరియాట్రిక్ సర్జరీ సిఫార్సు చేస్తుంటారు. "జీవనశైలి మార్పులతో బరువు తగ్గించుకోవచ్చని, కొన్ని రకాల మాత్రలు, ఇంజెక్షన్లు ఆకలిని తగ్గించటం ద్వారా బరువు తగ్గటానికి సాయపడతాయని గ్యాస్ట్రోఎంటెరాలజిస్ట్, థెరప్యూటిక్ ఎండోస్కోపిస్ట్ డాక్టర్ రాకేశ్ కలపాల వెల్లడించారు. బరువు తగ్గటానికి బేరియాట్రిక్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ఎండోస్కోపిక్ పద్ధతుల్లో జీర్ణాశయంలో బెలూన్‌ను అమర్చటం, జీర్ణాశయంలో కొంత భాగాన్ని కుట్టి సైజు తగ్గించటం వంటి చికిత్సలు మేలు చేస్తాయని తెలిపారు. అధిక బరువును సహజ బద్ధతుల్లో తగ్గించుకునేందుకు ఈటీవీ భారత్ నిర్వహిస్తున్న "ఫిట్ ఇండియా ఛాలెంజ్" 30 రోజుల ఛాలెంజ్‌లో పాల్గొనండి. మరింత ఆరోగ్య సమాచారం, జీవనశైలి చిట్కాల కోసం ఈటీవీ భారత్ పై క్లిక్ చేయండి. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఏఐ వెల్‌నెస్ కోచ్‌లతో మారనున్న మీ లైఫ్ స్టైల్

**ఒకప్పుడు కేవలం ఫోన్ కాల్స్, మెసేజ్‌లకే పరిమితమైన స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇప్పుడు మన ప్రాణాలను కాపాడే 'లైఫ్ గార్డ్స్'గా మారుతున్నాయి.**



నేటి సమాజం పెరుగుతున్న టెక్నాలజీతో ఎంత వేగంగా మారుతుందో చెప్పడానికి మన చేతుల్లో ఉండే స్మార్ట్ పరికరాలో ప్రధాన ఉదాహరణ. ఒకప్పుడు కేవలం ఫోన్ కాల్స్, మెసేజ్‌లకే పరిమితమైన స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇప్పుడు మన ప్రాణాలను కాపాడే 'లైఫ్ గార్డ్స్'గా మారుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచంలో ఆరోగ్యంగా ఉండటానికి.. మనం ఏం తినాలి? ఎంతసేపు పడుకోవాలి చివరికి మనం ఎప్పుడు నీళ్లు తాగాలో కూడా ఇప్పుడు ఒక 'చిప్', 'ఏఐ అల్గారిథం' నిర్ణయిస్తుంది. 2026లో లైఫ్ స్టైల్ విభాగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న "ఏఐ వెల్‌నెస్ కోచింగ్" గురించి ఇక్కడ తెలుసుకుందాం.

ఇంతకీ ఏమిటి ఈ ఏఐ వెల్‌నెస్ ట్రెండ్

పాత కాలంలో మనకు ఆరోగ్యం బాలేకపోతే డాక్టరు దగ్గరికో, ఫిట్‌నెస్ కోసం యోగా గురువు, జిమ్ ట్రైనర్ దగ్గరికో వెళ్లేవాళ్లం. కానీ ఇప్పుడు ఆ అవసరం లేకుండానే మన చేతికి ఉన్న స్మార్ట్ రింగ్, స్మార్ట్ వాచ్ మన శరీరంలోని ప్రతి కదలికలను గమనిస్తోంది. ఇవి కేవలం అడుగులను లెక్కించడమే కాకుండా, రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను గుండె వేగంలోని హెచ్చుతగ్గులను నిద్ర నాణ్యతను సెకన్ల వ్యవధిలో విశ్లేషిస్తున్నాయి. ఈ డేటాను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి, మన శరీర తత్వానికి తగ్గట్టుగా పర్సనలైజ్డ్ సూచనలను అందిస్తున్నాయి.

పర్సనలైజ్డ్ డైట్- న్యూట్రిషన్

అభివృద్ధి తో పోటీ పడుతున్న ఈ సమయంలో మనం తీసుకునే ఆహారం, మనపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఈ క్రమంలో ప్రతి ఒక్కరి శరీర మెటబాలిజం ఒకేలా ఉండదు. అందుకే అందరికీ ఒకే రకమైన డైట్ ప్లాన్ పని చేయదు. ఏఐ కోచ్‌లు మీ శరీరంలోని షుగర్ లెవల్స్, క్యాలరీ బర్నింగ్ రేటును బట్టి, మీకు ఆ రోజు ఏ ఆహారం అవసరమో సూచిస్తాయి. ఉదాహరణకు, మీరు వ్యాయామం చేసిన తర్వాత ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోమని, రక్తంలో షుగర్ పెరిగితే కార్బోహైడ్రేట్లు తగ్గించమని ఇవి మనకు సలహాలు అందిస్తాయి.

మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత

పోటీ ప్రపంచంలో పని ఒత్తిడి, ఆర్థిక, కుటుంబ కారణాల వల్ల ఎంతో మంది మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇది నేటి తరం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య గా మిగిలిపోయింది. మీరు ఎప్పుడు ఆందోళనకు గురవుతున్నారో మీ నాడి వేగాన్ని బట్టి ఏఐ గుర్తిస్తుంది. వెంటనే మీ ఫోన్‌లో ఒక చిన్న మెడిటేషన్ సెషన్, ప్రశాంతంగా ఊపిరి పీల్చుకునే ఎక్సర్‌సైజ్ చేయమని రిమైండర్లు పంపుతుంది. తద్వారా తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురి కాకముందే మిమ్మల్ని అలర్ట్ ఇది చేస్తుంది.

స్మార్ట్ కోచింగ్..

ఒక మనిషి ఎంత సంపాదించినా, ఎంత మంచి ఆహారం తీసుకున్నప్పటికి నిద్రలేమి వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు ఎన్నో ఉన్నాయి. అయితే ఈ ఏఐ గ్యాడ్జెట్లు మీ నిద్రలోని వివిధ దశలను గమనిస్తాయి. మీరు సరిగ్గా నిద్ర పోవడానికి మీ గదిలో ఉండాల్సిన ఉష్ణోగ్రతను సూచించడం. నిద్రకు ముందు ప్రశాంతమైన మ్యూజిక్ ప్లే చేయడం వంటివి చేస్తాయి. ఇది మీ తర్వాతి రోజు పనితీరును మెరుగుపరుస్తుంది. ఏఐ వెల్‌నెస్ కోచ్ ఎందుకు.. ఈ కొత్త టెక్నాలజీ ప్రతి ఒక్కరికి అందుబాటులోకి రావడంతో 'ప్రివెంటివ్ హెల్త్ కేర్' అంటే జబ్బు రాకముందే దానిని నివారించే పద్ధతి అందరికీ అందుబాటులోకి వచ్చింది. ముఖ్యంగా బిజీ లైఫ్ స్టైల్ గడిపే టెక్ ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు తమ ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించుకోవడానికి ఇది ఒక వరప్రసాదం. గూగుల్, యాపిల్, శామ్సంగ్ వంటి దిగ్గజ సంస్థలు తమ లేటెస్ట్ గ్యాడ్జెట్లలో ఏఐ హెల్త్ ఫీచర్లను మరింత శక్తివంతంగా మారుస్తున్నాయి. అలాగే మరికొన్ని రోజుల్లో మిగిలిన స్మార్ట్ ఫోన్ కంపెనీలు, గ్యాడ్జెట్లు కూడా ఇలాంటి ఫీచర్లను అందుబాటులోకి తీసుకు వస్తున్నాయి. దీంతో సామాన్య ప్రజలకు సైతం ఈ ఏఐ వెల్‌నెస్ కోచ్ అందుబాటులోకి వస్తుంది. అత్యంత వేగంగా పెరుగుతున్న టెక్నాలజీ మన జీవితాలను వేగవంతం చేయడమే కాకుండా, మరింత ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేలా చేయడం నిజంగా శుభపరిణామం. కేవలం వినోదం కోసమే కాకుండా, ఆరోగ్యం కోసం టెక్నాలజీని వాడుకోవడం ఇప్పుడు అత్యవసరం. మీరు ఇంకా ఈ ఏఐ వెల్‌నెస్ ప్రపంచంలోకి అడుగు పెట్టలేదా అయితే ఇప్పుడే మీ స్మార్ట్ గ్యాడ్జెట్‌ను అప్‌డేట్ చేసుకోండి. ఆరోగ్యకరమైన భవిష్యత్తు వైపు అడుగు వేయండి!

# ఉదయం చేసే చిన్న తప్పులే కిడ్నీలను దెబ్బతీస్తాయట! - అవేంటో మీకు తెలుసా

- కిడ్నీలు దెబ్బతీసే అలవాట్లు ఇవే - ముందుగా గుర్తించి జాగ్రత్త పడాలని సూచన!



శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవాల్లో కిడ్నీలు ఒకటి. ఎందుకంటే, ఇవి వ్యర్థాలను వడకట్టడం, రక్తపోటును నియంత్రించడం వంటి ముఖ్యమైన పనులు చేస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 850 మిలియన్ల మంది ఏదో ఒక రకమైన కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారని పలు అధ్యయనాల్లో తేలింది. ఈ క్రమంలో మార్నింగ్ మనం చేసే చిన్న చిన్న అలవాట్లు కిడ్నీలపై తీవ్ర ప్రభావం చూపుతాయంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం

ఉదయాన్నే నీళ్లు తాగకపోవడం :

రాత్రంతా నిద్రపోయిన తర్వాత శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. మనం ఉదయాన్నే లేవగానే నీళ్లు తాగకపోయినా, కిడ్నీలు వ్యర్థాలు వడపోస్తూనే ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటప్పుడు మనం నీళ్లకు బదులుగా నేరుగా కాఫీ లేదా టీ తాగడం వల్ల కిడ్నీలపై మరింత ఒత్తిడి పెరుగుతుందంటున్నారు. అందుకే, ఉదయం లేవగానే ఒక గ్లాసు నీళ్లు తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ బయటకు వెళ్లిపోవడమే కాకుండా, వడపోత ప్రక్రియ సజావుగా సాగుతుందని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో ఉదయం ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగడం వల్ల జీవక్రియ రేటు పెరగడంతోపాటు మూత్రపిండాలు మరింత మెరుగ్గా పనిచేయడానికి కూడా సహాయపడుతుందని జర్నల్ ప్రచురించింది.

మూత్రాన్ని ఆపుకోవడం:

చాలామంది నిద్రలేచాక బద్ధకంతో లేదా పనుల వల్ల మూత్రాన్ని ఆపుకుంటారు. అయితే, ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకోవడం మంచిది కాదంటున్నారు నిపుణులు. ఎందుకంటే, మనం నిద్రపోతున్నప్పుడు మూత్రాశయం సాగుతుందని చెబుతున్నారు. కాబట్టి, నిద్రలేచిన తర్వాత కూడా దానిని బయటకు పంపకుండా ఆలస్యం చేయడం వల్ల మూత్రాశయం, మూత్రపిండాలు రెండింటిపైనా ఒత్తిడి పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. మూత్రాన్ని ఎక్కువసేపు ఆపడం వల్ల రక్తపోటు పెరిగే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. ఇది కిడ్నీ ఇన్ఫెక్షన్లకు కూడా దారితీయవచ్చని తెలిపింది.

పరగడుపున పెయిన్ కిల్లర్స్ వేసుకోవడం :

సాధారణంగా తలనొప్పి లేదా కండరాల నొప్పుల నివారణ కోసం నాన్-స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ వాడటం చాలామందికి అలవాటు. అయితే, ఆహారం తీసుకోకుండా వీటిని వాడటం వల్ల కేవలం కడుపుకే కాకుండా కిడ్నీలకు కూడా నష్టం కలుగుతుందంటున్నారు నిపుణులు. పరగడుపున ఈ మందులు వేసుకున్నప్పుడు, అవి త్వరగా రక్తంలోకి చేరి కిడ్నీలు దెబ్బతినేలా చేస్తాయని హెచ్చరిస్తున్నారు. అందుకే, ఏదైనా తిన్న తర్వాతే మందులు వేసుకోవడం మంచిదట. తరచూ వాడే ఓవర్; ది కౌంటర్ నొప్పి నివారణ మందులు అనాల్జెసిక్స్ వంటివి మూత్రపిండాలను దెబ్బతీస్తాయని అధ్యయనం పేర్కొంది.

వ్యాయామం తర్వాత సరిగ్గా నీళ్లు తాగకపోవడం:

ఉదయం పూట వ్యాయామం చేయడం ఆరోగ్యానికి మంచిదే. కానీ, చెమట రూపంలో కోల్పోయిన ద్రవాలను తిరిగి భర్తీ చేయడాన్ని చాలామంది మర్చిపోతుంటారు. ఇది డీహైడ్రేషన్ కు దారితీస్తుందంటున్నారు నిపుణులు. దీనివల్ల కిడ్నీలపై ఒత్తిడి పెరుగుతుందని చెబుతున్నారు. రీహైడ్రేషన్ అంటే కేవలం నీళ్లు తాగడం మాత్రమే కాదని, ఎలక్ట్రోలైట్స్ ఉన్న పానీయాలు తీసుకోవడం అవసరమని అధ్యయనం పేర్కొంది. లేదంటే కిడ్నీలకు రక్తప్రసరణ తగ్గి ఒత్తిడి పెరుగుతుందట.

అల్పాహారం మానేయడం:

బ్రేక్‌ఫాస్ట్ మానేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గి, ఆ తర్వాత ఉప్పు ఎక్కువగా ఉండే జంక్ ఫుడ్ తినాలనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఎక్కువ సోడియం తీసుకోవడం వల్ల రక్తపోటు పెరిగి కిడ్నీలు దెబ్బతింటాయని అధ్యయనం పేర్కొంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ప్రమాదంలో జెన్ జీ... భారీగా తగ్గుతున్న

**జెన్ జీ గురించి జరిపిన ఓ పరిశోధన ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది.**



ఇటీవల కాలంలో జెన్ జీ గురించి జరిపిన ఓ పరిశోధన ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా జెన్ జీ తరం యువతలో ఆలోచనా శక్తి, ఏకాగ్రత, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం తగ్గుతోందా అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. కొన్ని అంతర్జాతీయ అధ్యయనాలు, సర్వేలు చెబుతున్న విషయం ఏంటంటే.. ముందు తరాలతో పోలిస్తే జెన్ జీ తరంలో సగటు ఐక్యూ స్థాయి క్రమంగా తగ్గుతున్నట్లు చెబుతున్నారు. ఇది ఒక్క దేశానికి పరిమితం కాదని.. అమెరికా, యూరప్, ఆసియా దేశాల్లో కూడా ఇదే ధోరణి కనిపిస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఈ సర్వే తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనలో పడేస్తోంది. ఈ పరిస్థితికి ప్రధాన కారణాల్లో అతిగా ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వాడటం అని నిపుణులు చెబుతున్నారు. చిన్న వయసు నుంచే మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, గేమ్స్‌లో మునిగిపోవడం వల్ల పిల్లల్లో చదవడం, లోతుగా ఆలోచించడం, సమస్యలను పరిష్కరించే ఆలోచన శక్తి తగ్గిపోతోందని అంటున్నారు. మిలీనియల్ జెనరేషన్ అంటే 90'స్ కిడ్స్ పుస్తకాలు బాగా చదివుతూ, ప్రశ్నలు అడుగుతూ, సొంతంగా ఆలోచిస్తూ సమస్యలను పరిష్కరించేవారని... ఇప్పుడు చాలామంది యువత విపరీతమైన సోషల్ మీడియా అడిక్షన్, ప్రతిదాన్ని ఆలోచించకుండానే నెట్లో చూసి తెలుసుకోవడానికి అలవాటయ్యారు. కిరాణా షాపుకు వెళ్తే కొనే సరుకుల లెక్కను కూడా మొబైల్ ద్వారా లెక్కిస్తున్నారని.. అసలు వీరికి వడ్డీ లెక్కలు అయితే అదొక మిస్టీరియస్ లెక్కలాగా చూస్తున్నారని ఉదహరిస్తున్నారు. దీని వల్ల ఏకాగ్రత తగ్గడం, జ్ఞాపకశక్తి బలహీనపడటం, ఓపిక తగ్గడం వంటి సమస్యలు పెరుగుతున్నాయని మానసిక నిపుణులు చెబుతున్నారు.పరిశోధకులు చెబుతున్న మరొక ముఖ్యమైన కారణం చదువు విధానంలో వచ్చిన మార్పులు. మార్కులు, ర్యాంకులపై మాత్రమే దృష్టి పెట్టడం వల్ల నిజమైన అవగాహన, తార్కిక ఆలోచన తగ్గిపోతోందని హెచ్చరిస్తున్నారు. చాలా మంది విద్యార్థులు పాఠాలు అర్థం చేసుకోవడం కన్నా కేవలం జ్ఞాపకం పెట్టుకొని పరీక్షలు రాస్తున్నారు. దీనివల్ల తాత్కాలికంగా మార్కులు రావచ్చు కానీ దీర్ఘకాలంలో ఆలోచనా శక్తి అభివృద్ధి కావడం లేదు. అలాగే శారీరక వ్యాయామం లేకపోవడం, సరైన నిద్ర లేకపోవడం, ఫాస్ట్ ఫుడ్ ఎక్కువగా తినడం కూడా మెదడు పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. అయితే దీనిపై దిగులు పడాల్సిన అవసరం లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. పేరెంట్స్, టీచర్స్ నుంచి సరైన మార్గదర్శనం, మంచి అలవాట్లు ఉంటే జెన్ జీ తమ మేధస్సును పెంపొందించుకోగలదని చెబుతున్నారు. రోజూ కొంత సమయం పుస్తక పఠనానికి కేటాయించడం, మొబైల్ వినియోగాన్ని తగ్గించడం, గ్రౌండ్లో ఆటలు ఆడడం, కంటి నిండా నిద్ర పోవడం వల్ల మెదడు చురుకుగా ఉంటుందని సూచిస్తున్నారు. తల్లిదండ్రులు పిల్లలతో మాట్లాడుతూ, వారి ఆలోచనలను వినాలి. పాఠశాలలు కూడా కేవలం మార్కులకే కాకుండా ఆలోచించే శక్తిని పెంచే విద్యపై దృష్టి పెట్టాలి. విషయంలో జెన్ జీ ప్రమాదంలో ఉందన్న మాట భయపెట్టే విషయమే అయినా.. తగిన జాగ్రత్తలు తీసుకుంటే జెన్ జీ కేవలం టెక్నాలజీ కిడ్స్ మాత్రమే కాదు, బలమైన ఆలోచన శక్తి కలిగిన తరం గానూ నిలవగలదని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# విటమిన్ 'ఇ' రిచ్ ఫుడ్! - ఎందులో ఎక్కువగా లభిస్తుందో తెలుసా

**విటమిన్ డి లోపంతో ఎన్నో ఆరోగ్య సమస్యలు**

**ఆహారంలో ఇవి తప్పనిసరిగా ఉండాలంటున్న నిపుణులు!**

సంపూర్ణ ఆరోగ్యానికి, ఇమ్యూనిటీని మెరుగుపరచుకోవడానికి మనం తీసుకునే ఆహారం చాలా ప్రధానం. ముఖ్యంగా, రోగనిరోధక శక్తిని పెంచడంలో విటమిన్ డి పాత్ర కీలకమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో విటమిన్ డి లోపం లేకుండా ఉండాలంటే ఏయే ఆహార పదార్థాల్ని మెనూలో చేర్చుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాంఎముకల్ని దృఢంగా ఉంచడంలో విటమిన్ 'డి' కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, ఈ విటమిన్ లోపిస్తే అలసట, ఆందోళన, ఒత్తిడితోపాటు కండరాల నొప్పులు, కండరాల బలహీనత, కీళ్ల నొప్పులు, జుట్టు రాలడం, దీర్ఘకాలిక జీర్ణ సంబంధిత సమస్యలు వంటివి తలెత్తే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. అందుకే విటమిన్ డి అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

పుట్టగొడుగులు :

ఇందులో విటమిన్ 'డి' స్థాయులు అధికంగా ఉంటాయంటున్నారు. దీంతో పాటు బి1, బి2, బి5, కాపర్ వంటి పోషకాలు కూడా వీటిలో అధికంగా ఉంటాయని చెబుతున్నారు. అయితే, పుట్టగొడుగుల్లోనూ బటన్ మష్రూమ్స్, స్ట్రా మష్రూమ్స్.. ఇలా వివిధ రకాలుంటాయని, ఆయా రకాలను బట్టి విటమిన్ 'డి' స్థాయులు మారుతూ ఉంటాయని తెలియజేస్తున్నారు.

గుడ్డు :

ఇందులో ప్రొటీన్లతో పాటు విటమిన్ డి కూడా సమృద్ధిగా లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుడ్డులో కొవ్వులు కూడా ఎక్కువగా ఉండటం వల్ల రోజుకు ఒకటి కంటే ఎక్కువ తీసుకోవద్దని సూచిస్తున్నారు. కావాలంటే ఇందులో రుచి కోసం కొన్ని కాయగూర ముక్కల్ని కలుపుకొని ఆమ్లెట్ లేదా కర్రీలాగా చేసుకోవాలని సలహా ఇస్తున్నారు.

చేపలు :

వీటిలో విటమిన్ డి పుష్కలంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. సాల్మన్, ట్యూనా, మాకేరెల్ వంటి కొవ్వు చేపలు విటమిన్ ఇకి చాలా మంచి వనరులు అని ఎవనశ్రీఅఅవజూశ్రీబం అధ్యయనం పేర్కొంది. అలాగే, చేపల్లో ఉండే ప్రొటీన్లు, క్యాల్షియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు సంపూర్ణ ఆరోగ్యానికి సహకరిస్తాయని చెబుతుంది.

పాలు, పెరుగు :

ఆవుపాలలో విటమిన్ డి అధికంగా ఉంటుంది. ఈ క్రమంలో ఒక గ్లాసు వెన్నతో కూడిన ఆవుపాలు తాగడం వల్ల రోజులో కావాల్సిన మొత్తంలో 20 శాతం దాకా విటమిన్ డి శరీరానికి అందుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. అంతేకాకుండా, పాలలో ఉండే క్యాల్షియం కూడా ఎముకల ఆరోగ్యానికి మంచిదంటున్నారు నిపుణులు. అలాగే పెరుగులో కూడా ప్రొటీన్లతో పాటు విటమిన్ డి ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు.

పావుగంట ఎండలో :

సూర్యరశ్మి నుంచి మన శరీరానికి అధిక మొత్తంలో విటమిన్ 'డి' అందుతుందని తెలిసిన విషయమే. ఇది శరీరం క్యాల్షియాన్ని గ్రహించడంలో సహకరిస్తుందంటున్నారు నిపుణులు. తద్వారా ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయని చెబుతున్నారు. అలాగే 'డి' విటమిన్ నాడులు, కండరాల ఆరోగ్యానికి అవసరమని పేర్కొంటున్నారు. అంతేకాదు, రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలోనూ దీనికిదే సాటి అని అంటున్నారు. ఈ క్రమంలో విటమిన్ డి శరీరం ఆహారం నుంచి క్యాల్షియం, భాస్వరం గ్రహించడానికి, ఎముకల అభివృద్ధికి సహాయపడుతుందని జఱజ అధ్యయనంలో పేర్కొంది. వారానికి 2 నుంచి 3 సార్లు 5 నుంచి 15 నిమిషాలు సూర్యరశ్మి అందేలా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసినట్లు వెల్లడించింది. అలాగే, సూర్యుడి నుంచి సరైన విటమిన్ ఇ సప్లిమెంట్ పొందడానికి, సూర్యరశ్మికి ఉత్తమ సమయం మధ్యాహ్నం అని అధ్యయనం పేర్కొంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య,

ఆకాంక్ష
సోమవారం- 09 - ఫిబ్రవరి - 2026

# ప్రభాస్ 'ఫౌజీ' షూటింగ్ అప్డేట్- ఇక మిగిలింది యుద్ధమే!- ఈ ఏడాదే రిలీజ్?కు ప్లాన్!

పాన్ఇండియా స్టార్ ప్రభాస్ ఫౌజీ క్రేజీ అప్డేట్- సోషల్ మీడియాలో చక్కర్లు - కీలకమైన పార్ట్ పూర్తి!




రెబల్ స్టార్ ప్రభాస్ నుంచి రానున్న తదుపరి సినిమా 'ఫౌజీ'. హను రాఘవపూడి దర్శకత్వంలో దేశభక్తి నేపథ్యంలో ఈ సినిమా భారీ బడ్జెట్ తో తెరకెక్కుతోంది. అయితే సినిమా అనౌన్స్? చేసినప్పటి నుంచి టైటిల్, ఫస్ట్ పోస్టర్ మినహా ఎలాంటి అప్డేట్లు రావడం లేదు. తాజాగా ఈ సినిమాపై ఇండస్ట్రీ వర్గాల్లో ఓ అప్డేట్ చక్కర్లు కొడుతోంది. అదేంటంటే? ఫౌజీ సినిమా షూటింగ్ దాదాపు ఆఖరి దశకు చేరుకున్నట్లు తెలిసింది. కీలకమైన టాకీ పార్ట్ కూడా పూర్తయ్యిందట. ఇక కొన్ని యాక్షన్ ఎపిసోడ్లు చిత్రీకరించాల్సి ఉందని తెలుస్తోంది. ఇది యుద్ధానికి సంబంధించిందట! ఈ యాక్షన్ సీన్స్‌ను భారీ స్థాయిలో తెరకెక్కించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఇందు కోసం దాదాపు 100 రోజుల షెడ్యూల్? ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇందులో ప్రభాస్ ఎన్ని రోజులు షూటింగ్?లో పాల్గొంటారనేది క్లారిటీ లేదు. అయితే ఈ మిగిలిన షూటింగ్?కు సంబంధించిన పనులను నిర్విరామంగా కొనసాగిస్తూ వీలైనంత త్వరగా కంప్లీట్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు.

### రిలీజ్ అప్పుడే?

అలాగే ఈ యాక్షన్ చిత్రీకరణ పూర్తైన తర్వాత విడుదల తేదీపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అయితే ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రాన్ని ఇదే ఏడాది దసరాకు తీసుకొచ్చేలా సన్నాహాలు చేస్తున్నారని టాక్. ప్రభాస్ భారీ లైనప్? ప్రకారం ఈ ఏడాది రిలీజ్ చేస్తేనే కరెక్ట్ అని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఆయన ఇప్పటికే సందీప్‌రెడ్డి వంగాతో స్పిరిట్ ప్రారంభించారు. ఆ సినిమా వచ్చే ఏడాది రిలీజ్ చేయనున్నట్లు చెప్పేశారు. ఆ తర్వాత కల్కి 2, సలార్ 2 ఉన్నాయి. అందుకే 2026లోనే ఫౌజీని థియేటర్లలోకి తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. అయితే దీనిపై అధికారికంగా సమాచారం రావాల్సి ఉంది. ఇందులో ప్రభాస్‌ను కొత్త పాత్రలో చూడనున్నాం. ఆయన మునుపెన్నడూ కనిపించని క్యారెక్టర్ చేస్తున్నారు. గతేడాది ఆయన పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులోనే ప్రభాస్ క్యారెక్టర్ ఎలా ఉండనుందో క్లూ ఇచ్చారు. 'పద్మవ్యూహాన్ని ఛేదించిన అర్జునుడు, పాండవుల పక్షాన ఉన్న కర్ణుడు, గురువు లేని ఏకలవ్యుడు, పుట్టుకతోనే అతను ఒక యోధుడు' అని మేకర్స్ సంస్కృతంలో పేర్కొన్నారు. ఈ అప్డేట్?తో సినిమాపై భారీ స్థాయిలో హైప్ క్రియేట్ అయ్యింది.

### సినిమా రాసేందుకే ఏడాది!

గతంలో డైరెక్టర్ హను రాఘవపూడి ఓ ఇంటర్వ్యూలో ఫౌజీ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకున్నారు. ఈ సినిమా స్టోరీ రాయడానికే ఆయను ఏడాది పట్టిందని అన్నారు. అయితే ఇంతవరకు చూడని స్టోరీని ఇందులో చూపించనున్నట్లు చెప్పారు. ప్రభాస్ అభిమానుల అంచనాలు తాను అందుకుంటానని చెప్పారు. థియేటర్లలో సినిమా చూసినప్పుడు ఆడియెన్స్ తప్పకుండా సర్?ప్రైజ్ ఫీల్ అవుతారని హను అన్నారు. కాగా, ఈ సినిమా పాన్ఇండియా లెవల్‌తోపాటు తెలుగు సహా హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ భాషల్లో రిలీజ్ కానుంది. ఇమాన్వి హీరోయిన్?గా నటిస్తుండగా, బాలీవుడ్ సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద, భానుచందర్ తదితరులు ఆయా పాత్రలు పోషిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్, టీ సిరీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మరోవైపు ప్రభాస్ స్పిరిట్ షూటింగ్‌లోనూ పాల్గొంటున్నారు. ఇటీవల ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇక శరవేగంగా చిత్రీకరణ పూర్తి చేసి వచ్చే



# 'మైక్ ఇస్తే అందర్నీ తిట్టేసే విశ్వక్ ఇప్పుడు మారిపోయాడు!' హీరోపై నిర్మాత కామెంట్స్

విశ్వక్ సేన్ 'ఫంకీ' సినిమా ట్రైలర్ రిలీజ్ - ఈవెంట్?లో నిర్మాత నాగవంశీ కామెంట్స్- సినిమా తప్పకుండా నవ్విస్తుందని గ్యారెంటీ ఇచ్చిన ప్రొడ్యూసర్

'సంవత్సరం కిందటితో పోలిస్తే ఇప్పుడు విశ్వక్?సేన్ మారిపోయినట్లు కనిపించడం లేదా' అని అన్నారు టాలీవుడ్ నిర్మాత సూర్యదేవర నాగవంశీ. విశ్వక్?సేన్ లీడ్? రోల్?లో అనుదీప్ కేవీ తెరకెక్కించిన 'ఫంకీ' సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్? హైదరాబాద్?లో శనివారం సాయంత్రం గ్రాండ్?గా జరిగింది. ఈ ఈవెంట్?కు నిర్మాత నాగవంశీ హాజరయ్యారు. ఈ నేపథ్యంలో విశ్వక్? గురించి ఆయన కీలక కామెంట్స్ చేశారు.

### విశ్వక్ మారిపోయాడు!

యంగ్ హీరో విశ్వక్?సేన్ గతంలో సినిమా ఫంక్షన్లలో కాస్త అగ్రెసివ్?గా మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. ఆయన సినిమా ఈవెంట్లలో లేదా ప్రెస్?మీట్?లలో విశ్వక్ స్పీచ్?లో ఫైర్ ఉండేది. అయితే ఈ సినిమా ప్రమోషన్లలో మాత్రం అలాంటిది ఎక్కడా కనిపించలేదు. చాలా కూల్?గా తన సినిమాను ప్రమోట్ చేసుకుంటున్నారు. తాజాగా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్?లోనూ కూల్?గా కనిపించారు. ఈ విషయాన్నే నిర్మాత నాగవంశీ చెప్పారు. ఈ సినిమాలో విశ్వక్ ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తారని, అస్సలు నిరాశపర్చరని అన్నారు.'సంవత్సరం క్రితం విశ్వక్?కు ఇప్పటి విశ్వక్?ను చూస్తే మారిపోయినట్టు అనిపించడం లేదా. మైక్ ఇస్తే ఇష్టమొచ్చినట్టు తిట్టేసి, ఇష్టమొచ్చినట్టు అగ్రెసివ్?గా బిహేవ్ చేసే విశ్వక్?ను కాకుండా తనలో అనుదీప్? (ఈ సినిమా డైరెక్టర్?)ను చూసినట్టు లేదు. సినిమాలో కూడా ఎవరినీ తిట్టడు. చక్కగా రెండు గంటలు మిమ్మల్ని నవ్విస్తాడు. కచ్చితంగా థియేటర్?కు వచ్చి ఎంజాయ్ చేయండి' అని విశ్వక్? గురించి మాట్లాడారు. అలాగే ఈసినిమా గురించి మాట్లాడుతూ, 'మంచి స్టోరీ, ఎమోషనల్ సీన్స్ ఊహించుకొని రాకండి. కేవలం పంచ్?లు, కామెడీ కోసమే థియేటర్?కు రండి. మూవీ తప్పకుండా మిమ్మల్ని ఎంటర్టైన్ చేస్తుంది. ఈ విషయంలో అనుదీప్ నిరాశపర్చడు. పోయినసారి మిస్?ఫైర్ అయ్యిందని అనుదీప్ ఫీల్ అవుతుంటాడు. కానీ, గతంలో జాతిరత్నాలులో నవీన్ పొలిశెట్టిలో అనుదీప్?ను ఎలా చూశారో, ఇప్పుడు విశ్వక్? కూడా అనుదీప్?లాగానే ప్రవర్తిస్తాడు. అనుదీప్ ఇంటర్వ్యూలో ఎంత కామెడీ ఉంటుందో సినిమాలో విశ్వక్? కూడా అదే స్టైల్?లో కామెడీ చేస్తాడు. థియేటర్లలో నవ్వించి ఇంటికి పంపిస్తాం ఇది' అని అన్నారు.

### అనుదీప్ తో వాదించాను

ఈ సినిమాలో ప్రేక్షకులకు కావాల్సినంత కామెడీ ఉంటుందని హీరో విశ్వక్?సేన్ చెప్పారు. థియేటర్లలో సినిమా చూస్తున్న 2 గంటలు అసలు జేబులోంచి ఫోన్?లు తీయరని కాన్ఫిడెంట్?గా అన్నారు. 'సినిమా ఫుల్ కామెడీగా ఉంటుంది. ఇంకా చాలా జోకులు ఎడిటింగ్?లో పోయాయి. వాటికోసం అనుదీప్?తో నేను పోరాడా. ఫ్రెండ్స్, ఫ్యామిలతతో థియేటర్లకు రండి. కడుపుబ్బా నవ్విస్తాం' అని విశ్వక్ అన్నారు. 'జాతి రత్నాలు' ఫేమ్ దర్శకుడు అనుదీప్ ఈ సినిమాను తెరకెక్కించారు. ఫల్ లెంగ్త్ కామెడీ జానర్గా ఈ సినిమా రూపొందింది. ఇందులో కయాదు లోహల్ హీరోయిన్?గా నటించింది. నరేశ్, వీటీవీ గణేశ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. భీమ్స్ సిసిరొలియో సంగీతం అందించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈనెల 13న థియేటర్లలో సినిమా విడుదల కానుంది.





# హీరోగా అనిల్? రావిపూడి, నిర్మాతగా అలీ సినిమా కన్ఫార్మ్ అయ్యిందా

అనిల్ రావిపూడి - అలీ కాంబోలో సినిమా!- దర్శకుడిని హీరోగా చేయాలని అడిగిన అలీ- వెంటనే అడ్వాన్స్ కూడా ఇచ్చేశారుగా!

టాలీవుడ్?లో ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్న పేరు అనిల్? రావిపూడి. ఆయన తీసిన సినిమాలు 100 శాతం స్టైక్ రేట్?తో భారీ విజయాలు సాధించడమే ఇంతటి క్రేజ్?కు కారణం. అలాంటి డైరెక్టర్?తో సినిమా తీసేందుకు చాలా మంది నిర్మాతలు క్యూ కడతారు. కానీ అందరికీ ఆ అవకాశం దక్కదు. అయితే అనిల్? రావిపూడితో సినిమా చేసే ఛాన్స్ సీనియర్ నటుడు, కమెడియన్ అలీకి దక్కింది! అయితే ఈ సినిమాలో అనిల్ రావిపూడి హీరోకాగా, అలీ ప్రొడ్యూసర్?గా డీల్ కుదిరింది! అందుకోసం అనిల్ రావిపూడి?కి, అలీ అడ్వాన్స్? కూడా ఇచ్చారు. మరి ఇదంతా ఎక్కడ జరిగింది? ఆ సినిమా ఏంటో ఇప్పుడు చూద్దాం! సీనియర్ నటుడు శివాజీ - లయ కాంబోకు టాలీవుడ్?లో విజయవంతమైన జోడీగా పేరుంది. ఈ సీనియర్లిద్దరు ఇప్పుడు మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైయ్యారు. ఈ ఇద్దరు లీడ్? రోల్స్?లో 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' అనే మూవీ రానుంది. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రం ట్రైలర్? రిలీజ్? ఈవెంట్ శనివారం హైదరాబాద్?లో జరిగింది. ఈ ఈవెంట్?కు అనిల్? రావిపూడి, అలీ హాజరయ్యారు. ఈ క్రమంలోనే అనిల్- అలీ మధ్య సరదా సన్నివేశం జరిగింది.

### డాలర్లు అడ్వాన్స్ గా!

ఈ ఈవెంట్?లో అనిల్?తో ఓ సినిమా నిర్మిస్తానని అలీ సరదాగా అన్నారు. దీనికి రిప్లైగా డైరెక్టర్ అనిల్? రావిపూడి, అలీని అడ్వాన్స్ ఇవ్వాల్సిందిగా కోరారు. వెంటనే అలీ ?పర్స్?లో నుంచి అమెరికన్ డాలర్లను తీసి అడ్వాన్స్?గా ఇచ్చారు. ఇదంతా అక్కడున్నవారికి నవ్వులు పూయించేలా చేసింది. అనిల్?తోపాటు జబర్దస్త్ ఫేమ్ ధన్?రాజ్, హీరోయిన్ లయకు సైతం అలీ అడ్వాన్స్? ఇచ్చారు. దీంతో స్టేజ్?పై ఉన్నవాళ్లతోపాటు ఈవెంట్?కు వచ్చిన వారంతా నవ్వుకున్నారు. అయితే, అలీ ఇచ్చిన డబ్బులను తాను హీరోగా తీసుకోలేదని, డైరెక్టర్?గానే తనతో సినిమా చేస్తానంటూ అనిల్ ఈ సంభాషణను ముగించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో ఫుల్ వైరల్?గా అవుతోంది.

అనిల్ లో హీరో లక్షణాలున్నాయి : హీరో శివాజీ

అంతకుముందు, అనిల్? రావిపూడిని ప్రశంసిస్తూ హీరో శివాజీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తాను ఆడిటోరియం లోపలికి వస్తున్నప్పుడు అనిల్ ఫొటోను చూసి, అతడిలో హీరో లక్షణాలు ఉన్నాయని, ఎప్పటికైనా అతడు హీరో అవుతాడని భావించినట్లు చెప్పారు. తమిళంలో చాలామంది డైరెక్టర్లు, హీరోలుగా చేస్తున్నారని, అనిల్? ఎందుకు హీరో అవ్వకూడదని శివాజీ అన్నారు.

నేను డైరెక్టర్ గానే కొనసాగుతా!

మరోవైపు, శివాజీ మాటలకు అనిల్? రావిపూడి సమాధానమిచ్చారు. తనకు హీరో అవ్వాలన్న ఆలోచన లేదని చెప్పారు. తన సినిమాల్లో నటించే హీరోలను ప్రేమిస్తూ, వారిని సూపర్? స్టార్?లుగా చూపించడమే తనకు ఇష్టమని, తాను అలాగే కొనసాగుతానని అన్నారు.

'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' రిలీజ్? డేట్? ఎప్పుడు

ఇదిలా ఉండగా, హీరో శివాజీ - లయ ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. డైరెక్ట్ ఓటీటీ వేదికగా ఈ క్రైమ్ కామెడీ ప్రేక్షకులను అలరించనుంది. ప్రముఖ ఓటీటీ ఈటీవీ విన్?లో ఫిబ్రవరి 12 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విడుదలకు సంబంధించిన వివరాలను ఈటీవీ విన్ ఎక్స్?లో వెల్లడించింది. కాగా, ఇప్పటికే ఎన్నో చిత్రాల్లో అలరించిన శివాజీ, లయ మరోసారి ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు రెడీ అయ్యారు. ఇందులో రోహన్, అలీ, ధన్?రాజ్, రఘుబాబు, పృథ్వీ కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీలో హీరో శివాజీ, పంచాయతీ సెక్రటరీ శ్రీరామ్

# మొదటి నుంచే మృణాల్ కు ఆ సమస్య ఉందట!



లైట్స్, కెమెరాలు, చప్పట్లు, ఎంతో మంది అభిమానులు.. సినీ సెలబ్రిటీ అంటే ఎవరికైనా మొదట ఇదే గుర్తొస్తుంది కానీ వాళ్లు ఆ స్థాయికి రావడానికి పడే కష్టాలు, ఇబ్బందులు, ఎదుర్కొన్న సమస్యలు ఇవేవీ కనిపించవు. ఇండస్ట్రీకి రాకముందు, రీల్ లైఫ్ కాకుండా రియల్ లైఫ్ లో ఒక్కొక్కరు ఒక్కో సమస్యను ఎదుర్కొని ఉంటే, కొంతమందికి తమలో తమకే ఒక సమస్య ఉంటుంది.

బుల్లితెర నటి నుంచి సినీ నటిగా..

టెలివిజన్ ఇండస్ట్రీ నుంచి సినీ రంగంలోకి వచ్చిన భామ మృణాల్ ఠాకూర్ జర్నీ కూడా అలాంటిదే. ఆమె కెరీర్ జర్నీ చాలా ఇన్స్పిరేషన్ కూడా. అయితే మృణాల్ ఎన్ని సినిమాలు చేసినా ఆమెకు ఎక్కువ క్రేజ్ ను తెచ్చిపెట్టింది మాత్రం సీతారామం సినిమానే. ఆ సినిమాలో సీతగా కనిపించి, తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు మృణాల్.

సీతారామంతో నెక్ట్స్ లెవెల్ క్రేజ్

సీతారామం తర్వాత మృణాల్ పలు సినిమాలు చేసి, వాటితోనూ మంచి ఫలితాల్ని అందుకున్నారు. అయితే సక్సెస్‌ఫుల్ హీరోయిన్ గా రాణిస్తున్న మృణాల్ లో మొదటి నుంచి ఓ సమస్య ఉండేదట. అదే ఆత్మవిశ్వాసం. తనకు ముందు నుంచి కూడా ఆత్మవిశ్వాసం తక్కువని, ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాతే తనకు ఆత్మవిశ్వాసం పెరిగిందని ఆమె చెప్పారు.

ఫిబ్రవరి 20న దో దివానే సెహర్ మే రిలీజ్

ఈ విషయాన్ని స్వయంగా మృణాల్ ఠాకూరే ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. సిద్ధాంత్ చతుర్వేదితో కలిసి మృణాల్ చేసిన దో దివానే సెహర్ మే అనే సినిమా ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా ఆ చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న మృణాల్ ఈ విషయాన్ని బయటపెట్టారు. ఇండస్ట్రీకి వచ్చిన కొంత కాలం వరకు కూడా తనలో ఆత్మవిశ్వాసం చాలా తక్కువగా ఉండేదని చెప్పారు.

నమ్మకముండేది కాదట

ఏ పని మొదలుపెట్టి చేస్తున్నా తనకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కాస్త తక్కువగానే ఉండేదని, ఇండస్ట్రీకి వచ్చిన కొత్తల్లో కూడా తాను ఏ సినిమా ఒప్పుకున్నా, ఏ పాత్ర చేస్తున్నా దాంతో పాటూ తనను కొన్ని అనుమానాలు వెంటాడేవని, ఈ పాత్రకు నేను సరిపోతానా అనే ప్రశ్న తనకు మనసులో తరచూ మెదిలేదని, రీసెంట్ గా రిలీజైన సన్ ఆఫ్ సర్దార్2 మూవీ వరకు కూడా తాను అలానే ఫీలయ్యే దాన్నని ఆమె తెలిపారు. కానీ ఇప్పుడు తనలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ బాగా పెరిగిందని, కాకపోతే ఆ కాన్ఫిడెన్స్ రావడానికి తనకు చాలా టైమ్ పట్టిందని, అప్పుడప్పుడు నన్ను నేను నమ్మడానికి ఇంత టైమ్ తీసుకున్నానని అనిపిస్తుందని ఆమె చెప్పారు. అయితే ఇప్పుడు ఆత్మవిశ్వాసం పెంచుకున్న మృణాల్, దాని గురించి సరికొత్తగా చెప్తున్నారు. ఆత్మవిశ్వాసమంటే భయం లేకపోవడం కాదని, భయంతో కూడి ముందుకు సాగడం అని అంటున్నారు.

# సత్య రాజ్ అలియాస్ కట్టప్ప గురించి చెప్పాల్సిన పనిలేదు. -బాహుబలి-లో కట్టప్ప పాత్రతో పాన్ ఇండియాలో ఓ సంచలనం అయ్యారు.

సత్య రాజ్ అలియాస్ కట్టప్ప గురించి చెప్పాల్సిన పనిలేదు. -బాహుబలి-లో కట్టప్ప పాత్రతో పాన్ ఇండియాలో ఓ సంచలనం అయ్యారు. కానీ ఆ తర్వాత పాన్ ఇండియా అవకాశాలు అందుకోవడంలో మాత్రం విఫలమయ్యారు. రీజనల్ మార్కెట్ లో మాత్రం తిరుగులేని నటుడాయన. దాదాపు స్టార్ హీరోలందరి చిత్రాల్లో సత్యరాజ్ భాగమ వ్వాల్సిందే. తండ్రి..అన్నయ్య..తమ్ముడు సహా కథను మలుపు తిప్పే కీలక పాత్రల్లో సత్యరాజ్ కనిపిస్తుంటారు. నటుడిగా దశాబ్దాలుగా కొనసాగుతున్నారు. నటుల మధ్య కాంపిటీషన్ ఎలా ఉన్నా? సత్యరాజ్ కు మాత్రం ఎలాంటి పోటీ లేదు. చాశ్రీంశీ =ఘుఃు - లైఫ్ లో రెండు సార్లు ఆ అవకాశమొచ్చింది కొన్ని రకాల పాత్రలు పోషించాలంటే అది సత్యరాజ్ వల్ల మాత్రమే అవుతుందని మేకర్స్ బలంగా నమ్ముతారు. అందుకే ఏరికోరి మరీ సత్యరాజ్ ను సినిమాల్లో తీసుకుంటారు. పాత్రల పరంగానూ సత్యరాజ్ అంతే సెల్కటివ్ గా ఉంటారు. పెద్ద హీరో చిత్రంలో అవకాశం వచ్చిందని తొందర పడరు. నటుడిగా ఆ పాత్ర తనకెంత గుర్తింపు తె స్తుంది? అన్నది ఆలోచించే కమిట్ అవుతారు. ఆ రకమైన సెలక్షనే సత్యరాజ్ ను మిగతా నటుల నుంచి వేరు చేస్తోంది. ఇదంతా తెర ముందు సత్య రాజ్ జీవితం. తెర వెనుక మాత్రం ఆయన మనసులో చెప్పుకోలేని సమస్యలెన్నో ఉన్నాయి. చాశ్రీంశీ =ఘుఃు - నైజాం మార్కెట్.. మైత్రీ ప్లాన్ మామూలుగా లేదు! గత నాలుగేళ్లగా సత్యరాజ్ ఎంతో మానసిక క్షోభకు గురవుతున్నారు. సత్యరాజ్ సతీమణి మహేశ్వరికి మెదడులో రక్త స్రావం కావడంతో కొన్నాళ్లగా కోమాలో ఉన్నారు అన్న విషయంలో బయటకు వచ్చింది. ఈ విషయాన్ని స్వయంగా సత్యరాజ్ కుమార్తె డైటీషియన్ దివ్య సత్యరాజ్ బయట పెట్టారు. సరిగ్గా ఎనిమిదేళ్ల క్రితం సత్యారాజ్ భార్య 50 ఏళ్ల వయసులో ఓ నిర్ణయం తీసుకున్నారుట. భర్త, పిల్లలు జీవితంలో స్థిరపడిన తర్వాత ఆమె నిర్మాణంలోకి రావాలను కున్నారుట. బాగా చదువుకున్న మహిళ కావడంతో ఫ్యాషన్ తో రావాలనుకున్నారు. కానీ అప్పట్లో సాధ్యపడలేదు. దీపిక మెడలో వజ్రాల హారం ఖరీదు తెలుసా? తొలుత సత్యరాజ్ తో పెళ్లికి బంధువులు అడ్డు చెప్పారుట. అయినా సత్యరాజ్ కు మహేశ్వరి తోడుగా నిలిచారు. జీవితంలో అప్పటికే స్థిరత్వం లేకపోయినా నమ్మి వివాహం చేసుకున్నారు. అనంతరం స్థిరపడే వరకూ చేదోడు వాదోడుగా నిలబడ్డారు. ఆమె కు భర్త వైపు కుటుంబం ఎంత ఇష్టమంటే? తన కోసం కాకపోయినా అత్తింటి కోసమైనా సాధించాలనుకున్నారు. ఈ క్రమంలోనే కొన్నాళ్లకు ఏకంగా అత్తగారి పేరు మీదనే నాదంబల్ ఫిల్మ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. కానీ 2020-21 లో మహేశ్వరి మెదడులో రక్తస్రావం కారణంగా కోమాలోకి వెళ్లిపోయారు. అప్పటి నుంచి చికిత్స అందిస్తున్నారు. భార్యను సత్యరాజ్ ఎంతో ప్రేమగా చూసుకుంటారు. షూటింగ్ అయిన వెంటనే నేరుగా ఇంటికెళ్లి ఆమె పనుల్లో నిమగ్నమవుతారు.



తెర వెనుక కట్టప్ప ఫ్యామిలీ ఎమోషన్!

# కిడ్నాప్ కేసులో నోటీసులు.. మంచు విష్ణు రియాక్షన్!



మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రముఖ హీరో మంచు విష్ణుకి తిరుచానూరు పోలీసులు కిడ్నాప్ కేసులో నోటీసులు పంపించడం సంచలనంగా మారింది. అయితే దీనిపై మంచు విష్ణు స్పందిస్తూ 15 రోజుల్లోగా విచారణకు హాజరవుతానని స్పష్టం చేశారు. వివరాలలోకి వెళ్తే.. తిరుపతిలోని మంచు మోహన్ బాబు యూనివర్సిటీలో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని కొంతమంది విద్యార్థి సంఘాల నాయకులు కాలేజీ వద్ద నిరసనలకు దిగారు. దీంతో అక్కడ పెద్ద రచ్చ జరిగింది. ఇక మోహన్ బాబు యూనివర్సిటీ.. ఫీజులు పేరిట విద్యార్థులను భారీగా దోచుకుంటున్నారని, ఎస్ఎఫ్ఐ నేతలు కలెక్టరేట్ ముట్టడికి సిద్ధం అవ్వడంతో మోహన్ బాబు బౌన్సర్లు ఇద్దరు విద్యార్థి నేతలను బలవంతంగా కారులో ఎక్కించుకొని తీసుకెళ్లారని.. అందులో అక్బర్, వినోద్ లపై బౌన్సర్లు దాడులు చేశారని ఆరోపిస్తూ.. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా... విద్యార్థి నేతలను కిడ్నాప్ చేశారనే ఆరోపణలతో పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేసారు. ఈ క్రమంలోనే రంగంలోకి దిగిన పోలీసులు ఆ కార్ ను వెంబడించి ఘటనకు కారణమైన పలువురిపై కేసుల్ని నమోదు చేసినట్లు సమాచారం. ఇందులో మోహన్ బాబు, మంచు విష్ణు, పీఆర్ఓ సతీష్ తో సహా మొత్తం 13 మందిపై ఫిబ్రవరి 3వ తేదీన కిడ్నాప్ కేసు నమోదు అయింది. ఈ క్రమంలోనే తాజాగా పోలీసులు మంచు విష్ణుకి తిరుచానూరు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం తన మూవీ షూటింగ్ లకు షెడ్యూలు ఖరారు అయిపోయిందని.. ఫిబ్రవరి 15 తర్వాత విచారణకు వస్తానని లిఖితపూర్వకంగా మంచు విష్ణు చెప్పారట. ఇక మొత్తానికి అయితే కిడ్నాప్ కేసులో మంచు విష్ణుకి నోటీసులు రావడంతో ఆయన ఇలా స్పందించారు. ఇకపోతే ఈ కేసులో ఏ1 గా పిఆర్ఓ సతీష్, ఏ2గా మంచు విష్ణు, ఏ3గా మంచు మోహన్ బాబు పేర్లను పోలీసులు నమోదు చేశారు. ఇక మరోవైపు ఇప్పటికే మంచు మోహన్ బాబు తనపై నమోదైన ఎఫ్ఐఆర్ ను రద్దు చేయాలి అని ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ కూడా దాఖలు చేశారు మోహన్ బాబు. ముఖ్యంగా తమపై కావాలనే కొంతమంది కుట్ర పన్ని ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు అని కుటుంబ సభ్యులు చెప్పుకొచ్చారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం...



గద్వాల/ఫిబ్రవరి 08 **ఆకాంక్ష :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ ఆంజనేయ గౌడ్ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ బాసు హనుమంతు నాయుడుతో కలిసి 4వ, 5వ వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు చిన్న సంటెన్న, శారద సురేష్‌లకు మద్దతుగా ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా స్థానికులను కలిసి ఓట్ల ప్రాధాన్యతను వివరించిన డాక్టర్ ఆంజనేయ గౌడ్, గతంలో బీఆర్ఎస్ పాలనలో గద్వాల పట్టణం సాధించిన అభివృద్ధిని గుర్తు చేశారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సదుపాయాలు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజలకు మేలు చేశాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో గద్వాల పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం అవసరమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన పార్టీ బీఆర్ఎస్. పట్టణ అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లగలిగేది బీఆర్ఎస్ మాత్రమే. ప్రతి వార్డులో సమస్యలను గుర్తించి పరిష్కరించే బాధ్యత గల నాయకత్వం మన అభ్యర్థుల వద్ద ఉంది" అని అన్నారు. ప్రజల మద్దతుతోనే గద్వాల పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దవచ్చని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగ సభ్యులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు. ఎన్నికల్లో కార్ గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని స్థానిక నాయకులు ప్రజలను కోరారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం కంచర్లలో విషాదం...

### అప్పుల భారంతో దుబాయిలో యువకుడి ఆత్మహత్య...



సిరిసిల్ల/ఫిబ్రవరి 08 **ఆకాంక్ష :** అప్పుల భారాన్ని తట్టుకోలేక ఓ యువకుడు దుబాయిలో ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన వరికొప్పుల రాకేష్ (24) ఉపాధి నిమిత్తం ఏడాది క్రితం గల్ఫ్ దేశమైన దుబాయికి వెళ్లాడు. కుటుంబ అవసరాలు, ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు తీరకపోవడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన రాకేష్ శనివారం అర్ధరాత్రి తన నివాస గదిలోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. రాకేష్‌తో కలిసి నివసిస్తున్న తోటి మిత్రులు గమనించి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ వార్త కంచర్ల గ్రామానికి చేరడంతో గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. యువకుడి అకాల మరణంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదనలు హృదయ విదారకంగా మారాయి.మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజు, స్థానిక నాయకులు చొరవ చూపారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి సహాయానికి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. యువకుడి మృతదేహాన్ని త్వరితగతిన స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఉపాధి కోసం విదేశాలకు వెళ్లి అప్పుల భారంతో ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాకేష్ మరణం కంచర్ల గ్రామంలో తీరని విషాదంగా మిగిలిపోయింది.

## లారీ కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి...



కాటారం//ఫిబ్రవరి 08 **ఆకాంక్ష :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బస్సులో ప్రయాణిస్తున్న గుర్తు తెలియని వ్యక్తి అకస్మాత్తుగా బస్సు నుంచి కిందికి దిగేందుకు ప్రయత్నించగా, డ్రైవర్ వెంటనే వాహనాన్ని ఆపాడు. అయితే ఆ సమయంలో సమతుల్యత కోల్పోయిన ఆ వ్యక్తి బస్సు పక్కగా కింద పడిపోయి, అదే సమయంలో అటుగా వస్తున్న లారీ కిందకు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.సంఘటన స్థలంలోనే తీవ్ర రక్తస్రావంతో వ్యక్తి ప్రాణాలు కోల్పోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి వయస్సు సుమారు 40 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు అతని గుర్తింపు తెలియరాలేదు.ఈ ప్రమాదంతో కొద్దిసేపు అంబేద్కర్ కూడలి వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు కాటారం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

## 'మా ఇంట్లో ఓట్లు అమ్మబడవు...

### గేట్‌కే బోర్డు పెట్టి ప్రజాస్వామ్యానికి బలం ఇచ్చిన యువకుడు...




మంథని//ఫిబ్రవరి 08 **ఆకాంక్ష :** ఎన్నికలు వచ్చాయంటే ఎవరు ఎంత ఇస్తారో అని లెక్కలు వేసే పరిస్థితులు సాధారణంగా కనిపించే ఈ రోజుల్లో, మంథనికి చెందిన ఓ యువకుడు మాత్రం పూర్తిగా భిన్నమైన దారి ఎంచుకుని ప్రజాస్వామ్య విలువలకు బలమైన సందేశం ఇస్తున్నాడు. 'మా ఇంట్లో ఓట్లు అమ్మబడవు' అంటూ ఏకంగా ఇంటి గేట్‌కే బోర్డు ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు.మంథని పట్టణంలోని ఎరుకలగూడెం (హనుమాన్‌నగర్)కు చెందిన బజారు శ్రీకాంత్ అనే యువకుడు తన ఇంటి ముందు స్పష్టమైన సందేశంతో కూడిన బోర్డును ఏర్పాటు చేశాడు. "ఈ ఇంట్లో ఓట్లు అమ్మబడవు.. ప్రజాస్వామ్యాన్ని కాపాడే గొప్ప ఆయుధం నా ఓటు.. నా ఓటును మద్యం, డబ్బుకు అమ్ముకోను.. ఓటు విలువను పోగొట్టుకోను.. నా ఓటు నీకు, నీ అభివృద్ధి నాకు.. ఇట్లు: మీ ఓటరు" అని ఆ బోర్డుపై రాసి పెట్టాడు.ప్రస్తుత మున్సిపల్ ఎన్నికలకే కాకుండా గతంలో జరిగిన మున్సిపల్, అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇదే విధంగా తన ఇంటి ముందు బోర్డు ఏర్పాటు చేసి ఓటు విలువపై అవగాహన కల్పించినట్లు శ్రీకాంత్ తెలిపారు. ఎన్నికల వేళ కొంతమంది యువత మద్యం, డబ్బు కోసం అభ్యర్థుల వెంట తిరుగుతూ హడావుడి చేయడాన్ని చూస్తూ, సమాజంలో మార్పు రావాలంటే ముందుగా మనం మారాలని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెబుతున్నారు.శ్రీకాంత్ ఇంటి ముందు ఏర్పాటు చేసిన ఈ బోర్డు ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రచారానికి వచ్చే పలువురు అభ్యర్థులు కూడా ఆ బోర్డును గమనించి, శ్రీకాంత్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ ఆయన తీసుకున్న నిర్ణయాన్ని ప్రశంసిస్తున్నారు. ఓటు విలువను గుర్తు చేస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు నిలిచిన ఈ యువకుడి చర్య ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై డీసీపీ రామ్‌రెడ్డి పరిశీలన...



గోదావరిఖని//ఫిబ్రవరి 08 **ఆకాంక్ష :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డితో కలిసి అశోక్‌నగర్, రమేష్‌నగర్, చంద్రశేఖర్‌నగర్, 7ఎల్‌ఈపీ తదితర ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చేపడుతున్న భద్రతా చర్యలపై అధికారులతో డీసీపీ సమీక్ష నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది కేటాయింపు వంటి అంశాలపై వివరంగా చర్చించారు. ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని డీసీపీ బి.రామ్‌రెడ్డి స్పష్టం చేశారు.

## వ్యాపార ముసుగులో బెదిరింపులు చేస్తే సహించం...

### కాందాల, తాత మధు హెచ్చరిక...



ఖమ్మం/ఫిబ్రవరి 08 **ఆకాంక్ష :** ఖమ్మం నియోజకవర్గంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం వేడెక్కింది. వ్యాపార నిమిత్తం వచ్చి ఇక్కడ జీవనం సాగిస్తున్న కొందరు వ్యక్తులు ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను బెదిరిస్తామంటే ఇక్కడ కుదరదని పాలేరు మాజీ ఎమ్మెల్యే కాందాల ఉపేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తీవ్ర హెచ్చరికలు చేశారు. వ్యాపారస్తులు వ్యాపారస్తులుగా ఉంటేనే సమాజానికి మంచిదని, గీత దాటి వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 18వ డివిజన్ బారుగూడెం, శ్రీ సిటీ, ఏడవ వార్డు గుర్రాలపాడు తదితర కాలనీల్లో బీఆర్ఎస్, సీపీఎం కూటమి ఆధ్వర్యంలో రోడ్‌షో నిర్వహించారు. అనంతరం ఆయా కూడళ్లలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన సభల్లో కాందాల ఉపేందర్ రెడ్డి, తాత మధుసూదన్ మాట్లాడారు.పైసా పైసా కూడబెట్టి ప్లాట్లు కొనుగోలు చేసి, ఇళ్లను నిర్మించుకుని జీవనాధారం సాగిస్తున్న సాధారణ ప్రజలను ఓట్ల పేరుతో బెదిరించడం వ్యాపారులకు తగదని వారు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు తమ వెంచర్లు, అపార్ట్‌మెంట్లకు రావద్దని ఆదేశించే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. ఎదుటి పార్టీల కార్యకర్తలను ఇబ్బంది పెడితే తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఏ ఒక్క వ్యాపారికి భయపడాల్సిన అవసరం లేదని, చిన్న సమస్య వచ్చినా కాందాల ఒక్క ఫోన్ కాల్‌లో మీ ముందు ఉంటాడని హామీ ఇచ్చారు. చివరి వరకు పార్టీతో వెన్నంటి ఉండి, చివర్లో పార్టీని మోసం చేసిన వారికి ఈ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థులు రికార్డు స్థాయి మెజారిటీతో గెలుపొందబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. రానున్న మూడు రోజులు బీఆర్ఎస్, సీపీఎం కూటమి నాయకులతో పాటు పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిలుస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అధికార పార్టీ చివరి వరకు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఓటర్లు ఇప్పటికే తమ తీర్పును ఖరారు చేశారని చెప్పారు.ఏదులాపురం మున్సిపల్ ఓటర్ల ప్రభంజనాన్ని అడ్డుకోవడం ఇక ఎవరి తరం కాదని వ్యాఖ్యానించారు. మరో రెండు మూడు రోజుల్లోనే ఏదులాపురం గులాబీ పరం అవుతుందని, పూర్తిగా గులాబీపురంగా మారబోతోందని అన్నారు. సంపూర్ణ మెజారిటీతో కూటమి అభ్యర్థులు చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు పూర్తి పాలకవర్గాన్ని వశం చేసుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసేందుకు ప్రతి కుటుంబం ఎదురుచూస్తోందని, ఈ తీర్పు రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.పొన్నగంటి బాలమ్మ, బొల్లం నాగయ్యలను ఆశీర్వదించి కౌన్సిల్‌కు పంపితే తమ తమ వార్డుల అభివృద్ధి బాధ్యత పూర్తిగా తమదేనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, డీసీసీబీ ఖమ్మం జిల్లా మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, యాదవ, గౌడ సంఘాల జిల్లా ముఖ్య నాయకులు, ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నేతలు, పార్టీ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ నమోదు ఆలస్యంపై కలెక్టర్ ఆగ్రహం..

### 22 మండల విద్యాధికారులకు షోకాజ్ నోటీసులు...



నల్గొండ/ఫిబ్రవరి 08 **ఆకాంక్ష :** నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంలో జిల్లా విద్యాశాఖ తీవ్ర నిర్లక్ష్యం వహించిందని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జనవరి 30వ తేదీ నాటికి లక్ష్యాన్ని పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆదేశాలను పట్టించుకోక పోవడంతో 22 మంది మండల విద్యాధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.జిల్లా వ్యాప్తంగా ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి మొత్తం 3,122 మంది విద్యార్థుల దరఖాస్తులను జనవరి 30లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉండగా, కేవలం 2,320 దరఖాస్తులే పూర్తి కావడం కలెక్టర్ ఆగ్రహానికి కారణమైంది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమానికి ఉద్దేశించిన ఈ పథకాల్లో నిర్లక్ష్యం వహించడం తీవ్రమైన అంశమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈనెల 6న సంబంధిత మండల విద్యాధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఈ విషయం జిల్లా విద్యాశాఖ అంతర్గతంగా ఉంచేందుకు ప్రయత్నించినప్పటికీ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నోటీసులు అందుకున్న అధికారులు రెండు రోజుల్లో సంతృప్తికరమైన వివరణలు సమర్పించకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గత నెలలో నిర్వహించిన సమీక్షా సమావేశంలోనే జనవరి 30వ తేదీని తుది గడువుగా నిర్ణయించినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు జరగలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.22 మండలాల్లో స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్ పూర్తి స్థాయి శాతాలు కలెక్టర్‌ను మరింత ఆందోళనకు గురిచేశాయి. చింతపల్లి మండలంలో 55.5 శాతం మాత్రమే నమోదు పూర్తికాగా, చందంపేటలో 56.2 శాతం, తిప్పర్తిలో 58.5 శాతం, పెద్దవూరలో 61.3 శాతం, పీఏ పల్లిలో 61.5 శాతం మాత్రమే నమోదైంది. నార్కట్‌పల్లి, దేవరకొండ మండలాల్లో 65.7 శాతం చొప్పున నమోదు జరగగా, చిట్యాల మండలంలో 70.8 శాతం మాత్రమే పూర్తయింది.అలాగే గుండ్లపల్లి మండలంలో 71.2 శాతం, మర్రిగూడలో 72.2 శాతం, గట్టుప్పల్‌లో 73.5 శాతం, నిడ్మనూర్, అనుముల మండలాల్లో 75 శాతం చొప్పున నమోదు పూర్తైంది. చండూర్‌లో 77 శాతం, కొండమల్లేపల్లిలో 77.6 శాతం, నాంపల్లిలో 79.7 శాతం, కట్టంగూర్‌లో 82.8 శాతం, నకిరేకల్‌లో 82.9 శాతం నమోదైంది. గుర్రంపోడులో 85 శాతం, వేములపల్లిలో 86.6 శాతం, నల్గొండ మండలంలో 87.6 శాతం, మిర్యాలగూడలో 88.2 శాతం మాత్రమే నమోదు పూర్తికావడంతో ఆయా మండల విద్యాధికారులకు నోటీసులు అందజేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అలసత్వం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేస్తూ, విద్యార్థులకు సంబంధించి ప్రతి దరఖాస్తు సమయానికి పూర్తి అయ్యేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. నిర్లక్ష్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడంతో జిల్లా విద్యాశాఖలో కలకలం రేగింది.

## ప్రేమ విఫలం.... జిమ్ ట్రైనర్ కిరణ్ ఆత్మహత్య...



బెంగళూర్//ఫిబ్రవరి 08 **ఆకాంక్ష :** కర్ణాటక రాజధాని బెంగళూరులో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. ప్రియురాలు వేరొకరితో నిశ్చితార్థం చేసుకోవడాన్ని తట్టుకోలేక, జిమ్ ట్రైనర్‌గా పనిచేస్తున్న యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాద సంఘటన శనివారం సాయంత్రం బెంగళూరు నగరంలోని మహాలక్ష్మి లేఔట్ పరిధి, గెలెయారా బలగా లేఔట్‌లో వెలుగుచూసింది.పోలీసుల కథనం ప్రకారం మహాలక్ష్మి లేఔట్‌లో నివాసం ఉంటున్న కిరణ్ (26) జిమ్ ట్రైనర్‌గా పనిచేస్తూ, బాడీ బిల్డర్‌గా కూడా గుర్తింపు తెచ్చుకున్నాడు. మూడేళ్లుగా ఒక యువతితో ప్రేమలో ఉన్న కిరణ్, ఆమెతో వివాహం చేసుకోవాలనే ఉద్దేశంతో భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాడు. ఆమెకు ఉన్న అప్పులను కూడా తన స్థాయిలో తీర్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రేమ బంధం గట్టిగా కొనసాగుతుండటంతో, కిరణ్ తన తల్లి సహా కుటుంబ సభ్యులకు ప్రియురాలిని పరిచయం చేశాడు. త్వరలోనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాడని వారు పేర్కొన్నారు.రాబోయే వాలెంటైన్స్ డే సందర్భంగా ఆమె కోసం గిఫ్ట్ కూడా కొనుగోలు చేసిన కిరణ్‌కు, ఇటీవల ఊహించని షాక్ తగిలింది. ప్రియురాలు వేరొకరితో ఎంగేజ్‌మెంట్ చేసుకుందని, ఆ విషయాన్ని అతడికే చూపిస్తూ తన పెళ్లి ఆహ్వాన పత్రిక, చీరను కూడా చూపించిందని కుటుంబ సభ్యులు వాపోయారు. ఈ ఘటనతో కిరణ్ తీవ్ర మనస్థాపానికి గురై, మానసికంగా కుంగిపోయినట్లు తెలిసింది. కొద్ది రోజులుగా అతడు డిప్రెషన్‌లో ఉన్నాడని, తరచూ ఆందోళనతో కనిపించేవాడని వారు చెప్పారు. శనివారం సాయంత్రం ఇంటికి వచ్చిన కిరణ్ అసాధారణంగా ఆందోళనకు లోనైనట్లు తల్లి గమనించింది. ఇంట్లో పెన్, పేపర్ కావాలని అడగడంతో ఎందుకు అని ప్రశ్నించగా, ఆర్థిక అంశాల గురించి రాసుకోవాలని చెప్పాడని ఆమె వివరించింది. తల్లి ఇచ్చిన పెన్, పేపర్ తీసుకుని తన గదికి వెళ్లిన కిరణ్, కొంతసేపటికి బయటకు రాలేదు. పిలిచినా స్పందన లేక పోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు తలుపు బద్దలు కొట్టి చూడగా, అతడు గదిలో ఉరి వేసుకుని మృతి చెంది ఉన్నాడు. సంఘటన స్థలంలో కిరణ్ రాసిన లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ లేఖలో తన ఆత్మహత్యకు ప్రియురాలు, ఆమె తల్లి కారణమని పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ ఘటన బెంగళూరులో కలకలం రేపింది. ప్రేమ విఫలమవడం, మానసిక ఒత్తిడి యువతను ఎలా తీవ్ర నిర్ణయాల వైపు నెట్టేస్తుందో మరోసారి ఈ విషాదం గుర్తు చేసింది.

## పురపాలికల్లో ప్రచార పర్వం ఉద్ధృతి...

### ఇంటింటి ప్రచారాలు.. అంతర్గత సమావేశాలతో వేడెక్కిన ఎన్నికల రంగం...



గోదావరిఖని//ఫిబ్రవరి 08 **ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లా పరిధిలోని నగర, పురపాలికల్లో ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరింది. గెలుపే లక్ష్యంగా రాజకీయ పార్టీలు నువ్వా నేనా అన్నట్టుగా బరిలో దిగాయి. డివిజన్లు, వార్డుల వారీగా ర్యాలీలు, ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు విస్తృతంగా కృషి చేస్తున్నారు. ఎన్నికల హామీలను కరపత్రాల ద్వారా వివరిస్తూ, ప్రజల సమస్యలను నేరుగా వింటూ ప్రచారాన్ని ఉధృతం చేశారు.ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తమ వ్యూహాలకు పదును పెట్టాయి. అభ్యర్థుల విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. నగర, పురపాలికల్లో ప్రచార సరళిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అసంతృప్తులతో సంప్రదింపులు జరుపుతున్నారు. పార్టీ అంతర్గత సమీకరణలపై ప్రత్యేక దృష్టి సారించి, విభేదాలను తగ్గించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.ఉదయం నుంచి రాత్రి వరకు ప్రచారంలో మునిగిపోతున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓట్లను ఆకర్షించేందుకు అన్ని మార్గాలు అనుసరిస్తున్నారు. రాత్రివేళల్లో ముఖ్య నేతలతో అంతర్గత సమావేశాలు నిర్వహిస్తూ, రోజువారీ పరిణామాలను సమీక్షిస్తున్నారు. ప్రత్యర్థులు చేపడుతున్న ప్రచారాలపై గమనిక పెంచి, వ్యూహాత్మకంగా పైఎత్తులు వేస్తున్నారు. ఇతర పార్టీలకు వెళ్లే కార్యకర్తలను గమనిస్తూ, ప్రతిగా చేరికలను ప్రోత్సహిస్తూ రాజకీయ వేడి పెంచుతున్నారు.డివిజన్లు, వార్డుల్లో ముక్కుమ్మడిగా ఓట్లు రాబట్టాలనే లక్ష్యంతో అభ్యర్థులు సామాజిక వర్గాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. యువజన, మహిళా సంఘాలతో మంతనాలు సాగిస్తూ వారి అవసరాలను తెలుసుకుంటున్నారు. సమస్యల పరిష్కారానికి హామీలు ఇస్తూ, అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టత ఇస్తున్నారు. ఆర్థికపరమైన వనరుల సమీకరణపైనా పార్టీలు దృష్టి పెట్టాయి.మొత్తంగా పెద్దపల్లి జిల్లా నగర పురపాలికల్లో ఎన్నికల వాతావరణం రోజు రోజుకీ వేడెక్కుతోంది. ఈ నెల 11న జరిగే పోలింగ్‌లో ప్రజలు ఏ పార్టీకి మొగ్గు చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది. ఫలితాలు వెలువడే వరకు రాజకీయ ఉత్కంఠ కొనసాగనుంది.

## గత పాలకుడి నిర్లక్ష్యంతో అభివృద్ధి శూన్యం...

### ఒక్క అవకాశం ఇస్తే డివిజన్ రూపురేఖలు మారుస్తా....

### 55వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థి కర్క పద్మజ (సుజాత) శ్రీనివాస్....





గోదావరిఖని//ఫిబ్రవరి 08 **ఆకాంక్ష :** 55వ డివిజన్‌లో గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ప్రజల సమస్యలు పట్టించుకునే నాయకత్వం లేక డివిజన్ వెనుకబడిందని 55వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కర్క పద్మజ (సుజాత) శ్రీనివాస్ తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్ పరిధిలో విస్తృతంగా పర్యటించిన ఆమె మాట్లాడుతూ... ఒక్క అవకాశం ఇస్తే డివిజన్ అభివృద్ధిని చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.గతంలో గెలిచిన నాయకుడి వ్యవహార శైలి డివిజన్ ప్రజలందరికీ తెలుసని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలుకాలేదని విమర్శించారు. అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేసి, ఐదేళ్ల కాలంలో కనీస అవసరాలకూ నోచుకోకుండా చేశారని ఆరోపించారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులు తీవ్రంగా నిర్లక్ష్యం పాలయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, ముఖ్యంగా సింగరేణి కార్మికులకు కూడా అన్యాయం చేసిందని పద్మజ అన్నారు. కార్మికుల సంక్షేమం పేరుతో మాటలు చెప్పి, ఆచరణలో మాత్రం విఫలమైందని విమర్శించారు. కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ఓటు అడగడానికి వచ్చే నాయకులను ప్రజలు నిలదీయాలని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేకపోయారో ప్రశ్నించాలని ఆమె పిలుపునిచ్చారు. పెత్తందారి రాజకీయ వ్యవస్థకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చిందని, ప్రజల కోసం పని చేసే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు.తాను అధికార రాజకీయాలకు దూరంగా, కుటుంబంలో ఒకరిగా డివిజన్ అభివృద్ధి కోసం పనిచేస్తానని పద్మజ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికబద్ధంగా పనిచేస్తానని, బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.డివిజన్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చి అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందితే సేవకుడిలా పనిచేస్తానని మరోసారి హామీ ఇస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

### మంథని మున్సిపల్ 2వ వార్డ్ బిఅర్ స్

## నాయకులు కాంగ్రెస్ లో చేరిక...



మంథని//ఫిబ్రవరి 08 ఆకాంక్ష : మంథని పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 2వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోగుల రవి,ఎడ్ల సాగర్, బుక్క సాయి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ మంథన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల మద్దతు తో 13 వార్డులకు 13 కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని అన్నారు.మంథని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంథని పట్టణ ప్రజల్లో రోజు రోజుకు మద్దతు పెరుగుతుందని దీంతో ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీకి క్యూ కడుతున్నారు. ఉదయం నుండి శ్రీను బాబు అన్ని వార్డులలో విసృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెండో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నూకల కమల్ మరియు కాంగ్రెస్ ఇతర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### పాపన్నపేటలో ఏడుపాయల

## వనదుర్గమ్మకు భక్తుల సందడి...





మెదక్//ఫిబ్రవరి 08 ఆకాంక్ష : మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సన్‌పల్లి గ్రామ శివారులో వెలసిన ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. నది పాయల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, ఒడిబియాలు, డప్పు చప్పులతో బోనాలు సమర్పిస్తూ భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు.సంతాన గుండ అన్నంలో స్నానాలు ఆచరించిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కోరికలు నెరవేరాలని ప్రార్థించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో సర్వదర్శనానికి సుమారు మూడు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతమంతా భక్తులతో నిండిపోయి పండుగ వాతావరణం నెలకొంది.భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీస్ సిబ్బంది సహకారంతో ఎండోమెంట్ కార్యనిర్వాహణాధికారి ఈవో వీరేశం ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, త్రాగునీరు తదితర ఏర్పాట్లు నిర్వహించడంతో దర్శనాలు సజావుగా కొనసాగాయి.

## మంథని గంగపురి సమీపంలో అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా...



మంథనిరూరల్/ఫిబ్రవరి 08 ఆకాంక్ష : మంథని మున్సిపల్ గంగపూరి సమీపంలో మంథని నుంచి సిద్దపల్లి వైపు సిమెంట్ బ్రిక్స్ లోడ్ తో వెళు_న్న ట్రాక్టర్ అదుపుతప్పి పొలంలో పడిపోయింది.ఈ ప్రమాద సమయంలో అదే మార్గంలో వెళ్తున్న ఖాజజ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి పోలీస్ అధికారుల సమన్వయం చేసుకుని జీజదీ ను తెప్పించి, ట్రాక్టర్ కింద ఇరుక్కున్న లేబర్‌ను క్షేమంగా బయటకు తీయడంలో కీలక పాత్ర పోషించారు.అనంతరం గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా మంథని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ తో ఫోన్ లో మాట్లాడి, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.

### మాజీ ఎంపీపీ,మాజీ మార్కెట్ కమిటీ

## చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



మంథని//ఫిబ్రవరి 08 ఆకాంక్ష : మంథని పట్టణంలో ఆదివారం బిఆరెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ మదాడి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంత రెడ్డి లు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.మంత్రి శ్రీధర్ బాబు వారికీ కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు.వారితో పాటు రెడ్డి సంఘము మాజీ అధ్యక్షులు ఎంఎస్ రెడ్డి, రామడుగు మారుతీ, రాదంటి శంకర్ లు మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. మంథని పట్టణం తో పాటు మంథని నియోజకవర్గం అభివృద్ధి కోరకు వారు ముందుకు రావడం,పేద బడుగు బలహీన,మైనారిటీ వర్గాల అభివృద్ధి కొరకు వారి అనుభవంతో పాటు సలహాలు సూచనలు కుడా తీసుకుంటనని రానున్న రోజుల్లో రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్ళతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆరెంద మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, సురేష్ రెడ్డి, ఆకుల కిరణ్, భూమ్ రెడ్డి తదితర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### శ్రీశైలం వెళ్తున్న శివ భక్తులకు,

## అన్న ప్రసాదం, అల్పాహారం పంపిణీ...



నాగర్ కర్నూల్//ఫిబ్రవరి 08 ఆకాంక్ష : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓం నగర్ కాలనీ లో శ్రీలలితా సహస్ర నామ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో14వ వార్షికోత్సవం సందర్భంగా ఓంనగర్ కాలనీ బోర్డు దగ్గర శ్రీశైలం వెళ్తున్న శివదీక్ష స్వాములకు, కాలినడకన వెళుతున్న శివ భక్తులకు ఆదివారం నాడు మడితో కూడిన అల్పాహారం,అన్న ప్రసాదం పండ్లు పంపిణీ చేసినట్లు శ్రీ లలిత సహస్ర సేవా ట్రస్ట్ అధ్యక్షురాలు మిడిదొడ్డి వరలక్ష్మి తెలిపారు.ఈనెల12వ తేదీ వరకు శివ స్వాములకు పండ్ల పంపిణీ,ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు,అన్న ప్రసాదం,అల్ప హారం ట్రస్ట్ ద్వారా మహిళా భక్తులచే పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు.ఉదయం,రాత్రి అల్పాహారం 650 మంది భక్తులు,మధ్యాహ్నం స్వాములు,భక్తులు450 మంది అన్న ప్రసాదం స్వీకరించినట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు,మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఓదెలలో గర్వకారణంగా నిలిచిన గూడెం కుర్రాడు...

### అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్‌లో సిద్ధార్థకు బ్రోన్జ్ మెడల్...



ఓదెల//ఫిబ్రవరి 08 ఆకాంక్ష : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన ఒజ్జ మల్లేష్ కుమారుడు సిద్ధార్థ అంతర్జాతీయ క్రీడా వేదికపై సత్తా చాటాడు. ఈ నెల 4 నుంచి 8వ తేదీ వరకు ఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్ పోటీల్లో అండర్12 విభాగంలో వివిధ దేశాల క్రీడాకారులతో తలపడి బ్రోన్జ్ మెడల్‌ను కైవసం చేసుకుని జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి చేర్చాడు.తెలంగాణ రాష్ట్రం తరఫున ఒక్కడే ఈ పోటీల్లో పాల్గొని ఈ ఘనత సాధించడం విశేషం. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ సిద్ధార్థ సాధించిన విజయం రాష్ట్రానికి గర్వకారణంగా మారింది. అతడి ప్రదర్శనకు ముగ్ధులైన నిర్వాహకులు, క్రీడా భిమానులు ప్రశంసల వర్షం కురిపించారు. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో పలు బంగారు పతకాలు సాధించిన అనుభవం సిద్ధార్థకు ఉంది. అదే పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధన ఫలితంగా ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై కూడా విజయపతాకం ఎగరవేయగలిగాడు.సిద్ధార్థ సాధించిన ఈ ఘనత పట్ల స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తులు సంబరాలు జరుపుకుంటూ, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు ఆనందంతో ఉప్పొంగుతూ, తమ కుమారుడు దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చెత్తకుప్పలో పుట్టిన పసికందును పడేసిన కన్నతల్లి...



మెదక్// ఫిబ్రవరి 08 ఆకాంక్ష : మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలంలోని బద్రియ తాండాలో ఆదివారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన పసికందును కన్నతల్లి నిర్దాక్షిణ్యంగా చెత్తకుప్పలో పడేసిన దారుణం స్థానికులను షాక్‌కు గురి చేసింది. తాండా పరిధిలోని చెత్తకుప్ప వద్ద నుంచి శిశువు ఏడుపు శబ్దాలు వినిపించడంతో చుట్టుపక్కల వారు అప్రమత్తమయ్యారు.సమాచారం అందుకున్న అంగన్వాడి టీచర్ అనిత అక్కడికి చేరుకుని పరిస్థితిని గమనించి వెంటనే చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు సమాచారం అందించారు. వారి సహకారంతో పసికందును మెదక్ మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు. సమయానికి వైద్య చికిత్స అందడంతో శిశువు ప్రాణా పాయం నుంచి బయటపడ్డాడు.మెదక్ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వైద్యులు పసికందుకు అవసరమైన చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం శిశువు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ప్రమాదకర స్థితి లేదని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. శిశువును ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచి చికిత్స కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.ఈ ఘటనపై చైల్డ్ వెల్ఫేర్ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కన్నతల్లిని గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పసికందుపై జరిగిన ఈ అమానుష చర్యపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సమాజాన్ని కలచివేసిన ఈ ఘటనపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి నిజాలను వెలికి తీయనున్నట్లు తెలిపారు.

## ముగిసిన 15 రోజుల జీవన యోగ శిక్షణ...



నాగర్‌కర్నూల్//ఫిబ్రవరి 08 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో సప్త ఋషి యోగ ఆశ్రమం ఆధ్వర్యంలో గత 15 రోజులుగా నిర్వహించిన జీవన యోగ శిక్షణ శిబిరం ఆదివారం విజయవంతంగా ముగిసింది. తెల్లవారుజామున మరియు సాయంత్రం సమయాల్లో నిర్వహించిన ఈ శిక్షణ మానవ సంపూర్ణ ఆరోగ్యానికి జీవన యోగ ఎంతగానో తోడ్పడుతుందని యోగా గురువు బీరెల్లి చంద్రారెడ్డి గురూజీ తెలిపారు.శిక్షణ ముగింపు సందర్భంగా నిర్వహించిన సత్సంగానికి ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నిత్య జీవితంలో యోగా తప్పనిసరిగా భాగమవ్వాలని, సంపూర్ణ ఆరోగ్య సాధనకు ప్రతి ఒక్కరూ యోగ శిక్షణ పొందాలని ఆయన పిలుపునిచ్చారు. యోగా ద్వారా శారీరక, మానసిక ప్రశాంతతతో పాటు జీవన విధానంలో సానుకూల మార్పు వస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా శిక్షణ పొందిన యోగా విద్యార్థులచే ప్రత్యేకంగా ఆగ్నేహోత్ర ధ్యానం,సత్సంగం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. యోగ సాధనతో తమ జీవితాల్లో కలిగిన లాభాలు, ఆరోగ్య మార్పులపై పలువురు విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. శిబిరం పూర్తయిన తరువాత కూడా యోగాను నిత్యజీవితంలో కొనసాగించాలని గురువు బీరెల్లి చంద్రారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో దొడ్ల ఈశ్వర్ రెడ్డి, దొడ్ల ఇందుమతి దంపతులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అలాగే మాచిపెద్ది శివ కుమార్, సుధారాణి, అర్చన, విజేందర్ రెడ్డి, నందకిషోర్, కవిత, చంద్రకళ తదితరులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 200 మంది యోగా విద్యార్థులు పాల్గొన్నారు.ద

## 29 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలి....

### ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి...

### ఏఐటీయూసీ నాగర్ కర్నూల్ జిల్లా సమితి పిలుపు...



నాగర్ కర్నూల్//ఫిబ్రవరి 08 ఆకాంక్ష : కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని, వాటి స్థానంలో తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ నాగర్ కర్నూల్ జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జిల్లా వ్యాప్తంగా కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మీనాచారి భవన్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా భారత్‌ను మార్చే దిశగా విధానాలు అమలు చేస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. కార్మికులను నిర్వీర్యులను చేసి పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలు తీసుకొస్తోందని ఆరోపించారు.కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు, త్యాగాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి, వాటి స్థానంలో 20192020 సంవత్సరాల్లో కరోనా కాలాన్ని ఆసరాగా చేసుకుని నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని తెలిపారు. కార్మిక వర్గం నిరంతర పోరాటాల ఫలితంగా ఇన్నాళ్లు వాటి అమలును అడ్డుకోగలిగామని, కానీ ప్రస్తుతం మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్‌ల అమలుకు నోటిఫికేషన్ జారీ చేసి కార్పొరేట్ సంస్థలకు వ్యాపారం సులభతరం చేసే విధంగా ద్వారాలు తెరిచిందని అన్నారు. 2025 నవంబర్ 21న లేబర్ కోడ్‌ల అమలుకు నోటిఫికేషన్ జారీ చేసి, పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగిసే సమయంలో హడావుడిగా ఈ చర్యలు చేపట్టిందని విమర్శించారు.మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచి, కొత్త పథకాలను తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపుతోందని, విద్యుత్ సవరణ బిల్లు2025, విత్తల సవరణ చట్టం, ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతులు వంటి వినాశకరమైన చట్టాలు, బిల్లులు తీసుకువచ్చి సామాన్య జీవులపై దాడి చేస్తోందని శివశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని స్థానిక ఉపాధి అవకాశాలను దెబ్బతీసే విధంగా ఈ విధానాలు ఉన్నాయని తెలిపారు.ఈ పరిస్థితుల్లో కార్మిక వర్గం ఐక్యంగా పోరాటానికి సిద్ధమవాల్సిన అవసరం ఉందని, ఫిబ్రవరి 12న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు సహా అన్ని వర్గాలు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన కార్మిక నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపాగ శ్రీనివాసులు, అవుట గాలన్న, ఏఐటీయూసీ మాజీ జిల్లా అధ్యక్షులు తప్పెట కిరణ్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు పేర్మూల గోపాల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోరేటి నరేష్, మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

### రామగుండం కార్పొరేషన్‌లో

## కాంగ్రెస్ అభివృద్ధి పనులే గెలుపు పునాది...

### 60 డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం ఖాయం...

### ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ధీమా....



గోదావరిఖని//ఫిబ్రవరి 08 ఆకాంక్ష : రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలుపుకు బలమైన ఆధారమవుతాయని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు.కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 51వ, 60వ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలిసి తానిపర్తి గోపాలరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా రామగుండం ప్రాంతం ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి దూరమైందని ఆయన ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రెండు సంవత్సరాల వ్యవధిలో రామగుండం రూపురేఖలు మారాయని తెలిపారు. ప్రాంతంలో ప్రధాన రహదారుల వెడల్పు, సెంటర్ లైటింగ్ ఏర్పాటు, డ్రైనేజీల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి రామగుండాన్ని సుందరంగా తీర్చిదిద్దామని చెప్పారు. గతంలో ప్రభుత్వ పథకాల అమలులో దళారీ వ్యవస్థ నెలకొని అర్హులైన పేదలకు లబ్ధి చేకూరలేదని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అలాంటి అవకతవకలకు తావు లేకుండా ప్రభుత్వ పథకాలను నేరుగా అర్హులైన నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు.ఇప్పటికే రామగుండం అభివృద్ధి కోసం వెయ్యి కోట్ల రూపాయల నిధులతో పలు కీలక పనులను ప్రారంభించి పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో 60 డివిజన్లలో 60 మంది కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లను ప్రజలు గెలిపిస్తే మరో వెయ్యి కోట్ల రూపాయలతో రామగుండాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రామగుండంలో ఇకపై కూర్చేవెతలు ఉండవని, నిర్మాణాలే కనిపిస్తాయని స్పష్టంగా చెప్పారు.ఈ విలేకరుల సమావేశంలో 51వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గణముక్కుల మహాలక్ష్మి తిరుపతి, 60వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోతిపాటి స్వప్న ఆనంద్ బాబు పాల్గొన్నారు. అలాగే పలువురు వ్యాపారస్తులు, వైద్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి...

### మహదేవుని శ్రీనివాస్...



కొమురవెల్లి//ఫిబ్రవరి 08 ఆకాంక్ష : సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పట్టణ ఓటర్లు ఆశీర్వదించాలని కోరారు. మహిళలు, పేదలు, బడుగు–బలహీన వర్గాలు, యువత, విద్యార్థుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తించి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం వంటి పథకాలను వివరించారు. ఇంటింటి ప్రచారం అనంతరం జరిగిన సభలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవిష్యత్ భారతానికి నిర్దేశం..

### బడ్జెట్ అనేది ప్రభుత్వ ఖాతాల పట్టిక మాత్రమే కాదు.. అది దేశ ఆలోచనా ధోరణికి ప్రతిబింబం. ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఎటు నడవాలనుకుంటుందో, ఎలాంటి ప్రాధాన్యాలను నిర్ణయించుకుంటుందో తెలిపే అధికారిక ప్రకటన.

బడ్జెట్ అనేది ప్రభుత్వ ఖాతాల పట్టిక మాత్రమే కాదు.. అది దేశ ఆలోచనా ధోరణికి ప్రతిబింబం. ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఎటు నడవాలనుకుంటుందో, ఎలాంటి ప్రాధాన్యాలను నిర్ణయించుకుంటుందో తెలిపే అధికారిక ప్రకటన. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన తాజా కేంద్ర బడ్జెట్ కూడా అదే విధంగా సంఖ్యల పరిమితిలో నిలిచిపోకుండా, ఒక దృక్కోణాన్ని స్పష్టంగా ప్రతిపాదిస్తుంది. ఇది ఒక్క వర్గాన్ని ఉద్దేశించి రూపొందించిన పత్రం కాదు. ఈ బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను సమగ్రంగా ముందుకు నడిపించాలన్న ఉద్దేశంతో రూపొందిన ప్రణాళికగా కనిపిస్తుంది. ప్రజా జీవితానికి వెంటనే మార్పులు తీసుకురావడం కన్నా, రాబోయే సంవత్సరాలకు అవసరమైన పునాదులను బలోపేతం చేయడంపైనే దీని దృష్టి కేంద్రీకృతమై ఉంది. మొత్తం బడ్జెట్ పరిమాణాన్ని రూ.53.5 లక్షల కోట్లుగా నిర్ణయించడం వెనుక ఉన్న ఆలోచన గమనించదగినది. ఇది కేవలం ఖర్చుల విస్తరణ కాదు. ఆర్థిక వ్యవస్థపై ఉన్న విశ్వాసానికి సంకేతం. తయారీ రంగం, వ్యవసాయం, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాల విస్తరణ వంటి రంగాలకు ఇచ్చిన ప్రాధాన్యం దేశ వృద్ధి బహుముఖంగా సాగాలన్న భావనను ప్రతిబింబిస్తుంది.

#### రక్షణ రంగానికి పెద్ద పీట..

ఈ బడ్జెట్‌లో రక్షణ రంగానికి చేసిన కేటాయింపులు ప్రత్యేకంగా చర్చకు వస్తున్నాయి. ఇవి కేవలం భద్రతా అవసరాలకే పరిమితం కావు. ఆధునిక సాంకేతికత, స్వదేశీ తయారీ సామర్థ్యం, పరిశోధనాభివృద్ధి వంటి అంశాలపై పెట్టుబడిగా వీటిని చూడవచ్చు. కొత్త ఆయుధాలు, విమానాలు, నౌకలు మాత్రమే కాకుండా, దేశీయంగా తయారీ సామర్థ్యాన్ని పెంచే దిశగా తీసుకున్న నిర్ణయాలు దీర్ఘకాల ప్రయోజనాలను అందించే అవకాశముంది. ఇది భవిష్యత్తు సవాళ్లను ముందుగానే అంచనా వేసిన చర్యగా భావించవచ్చు. ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషించే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఈ బడ్జెట్ ఇచ్చిన ప్రాధాన్యం మరో ముఖ్యాంశం. ఎంఎస్ఎంఈలను వృద్ధి కేంద్రాలుగా మార్చాలన్న ఉద్దేశంతో ప్రత్యేక నిధుల ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి అవకాశాల పెంపు, స్థానిక ఉత్పత్తికి ఊతం, స్వయం ఆధారిత ఆర్థిక వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. ఈ రంగం బలోపేతం అయితే దాని ప్రభావం గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు విస్తరించే అవకాశముంది.

#### దీర్ఘకాల దృష్టికి సంకేతం..

వికసిత్ భారత్2047 లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ బడ్జెట్ రూపుదిద్దుకున్నట్టుగా అనిపిస్తుంది. తయారీ రంగానికి ప్రోత్సాహకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, నైపుణ్యాల పెంపు వంటి అంశాలు ఒకే దిశలో కదులుతున్న అడుగుల్లా కనిపిస్తాయి. ఇవి వెంటనే ఫలితాలు ఇవ్వకపోయినా, కాలక్రమంలో దేశ ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేసే అవకాశం కలిగిస్తాయి. దీర్ఘకాల లక్ష్యాలను ముందుంచుకుని రూపొందించిన విధానం ఈ బడ్జెట్‌కు ఒక ప్రత్యేక స్వరూపాన్ని ఇస్తుంది. అయితే సామాన్య జీవితాన్ని తాకే అంశాల్లో ఈ బడ్జెట్ ఒక మిశ్రమ భావనను కలిగిస్తుంది. రోజువారీ ఖర్చులు, జీవన వ్యయాలు, కుటుంబ అవసరాల మధ్య జీవించే ప్రజలకు ఇది తక్షణ ఉపశమనం కన్నా క్రమంగా వచ్చే మార్పులను సూచిస్తుంది. అందువల్ల ఇది ఆశలతో పాటు ఓపికను కూడా కోరుకునే ఆర్థిక పత్రంగా భావించవచ్చు. మొత్తంగా చూస్తే, ఈ బడ్జెట్ ఒక ఏడాది కోసం మాత్రమే రూపొందినది కాదు. ఇది రాబోయే కాలానికి దిశా నిర్దేశం చేసే ఆర్థిక పటం. ప్రతి కేటాయింపూ ఒక పెద్ద లక్ష్యానికి అనుసంధానమై ఉన్నట్టు అనిపిస్తుంది. కాలం గడిచేకొద్దీ ఈ నిర్ణయాల ప్రభావం స్పష్టమయ్యే అవకాశం ఉంది. ఈ బడ్జెట్ విలువను తక్షణ ఫలితాలతో కాదు, భవిష్యత్‌లో ఏర్పడే స్థిరత్వం, అవకాశాల విస్తరణతోనే అంచనా వేయాల్సి ఉంటుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com